సాక్షి 24|7

కృష్ణాజిల్లా

ఆదివారం 20-8-2017



■ సినీ హీరోయిన్ పూజా హెగ్డే శనివారం విజయవాడలో సందడి చేశారు. లాట్ మొబైల్ షోరూం ప్రారంభోత్సవానికి ఆమె వచ్చారు. 11లో



వినువీధిలో విహరిద్దాం

4,54,749
గన్నవరం ఎయిర్‌పోర్టు నుంచి నాలుగేళ్లలో పెరిగిన విమాన ప్రయాణికులు

8,929
గన్నవరం ఎయిర్‌పోర్టు నుంచి నాలుగేళ్లలో పెరిగిన విమాన సర్వీసులు

2,300
నాలుగేళ్లలో పెరిగిన రోజువారి సగటు ప్రయాణికుల సంఖ్య

■ ఒకప్పుడు ధనికులకే పరిమితమైన విమాన ప్రయాణం... ప్రస్తుతం సామాన్య, మధ్య తరగతి ప్రజలకు కూడా అందుబాటులోకి వచ్చింది. విమాన టికెట్ల ధరలు నేలకు దిగివచ్చాయి. ప్రజల ఆదాయం పెరగడంతో ఒక్కసారి అయినా విమానం ఎక్కాలని ఎక్కువ మంది తహతహలాడుతున్నారు. ఫలితంగా విమాన ప్రయాణికుల సంఖ్య పెరుగుతోంది. గన్నవరం విమానాశ్రయంలో కొత్తగా విమానం ఎక్కేవారి సంఖ్య నాలుగేళ్లలోనే 40 శాతానికి పెరగడమే ఇందుకు నిదర్శనం. సెంటర్‌స్ప్రెడ్‌లో..

సెప్టెంబర్ 1 నుంచి హెల్మెట్ తప్పనిసరి



3లో

నకిలీ పచ్చళ్ల గుట్టురట్టు



19లో

చైర్ వార్!

తిరువూరు చైర్‌పర్సన్ మార్పుపై టీడీపీలో కుమ్ములాటలు



పెట్రోల్ బాటిళ్లతో సమావేశానికి వచ్చిన టీడీపీ కార్యకర్తలు

తిరువూరు నగర పంచాయతీలో అధికార టీడీపీ నేతల మధ్య 'చైర్ వార్' తారస్థాయికి చేరింది. చైర్‌పర్సన్ మార్పు విషయంలో ఒప్పందం అమలు చేయాలని ఓ వర్గం డిమాండ్ చేస్తోంది. తాత్సారం చేస్తే ఆత్మహత్య చేసుకుంటామని ఆ వర్గ నాయకులు హెచ్చరిస్తున్నారు. ఈ మేరకు టీడీపీ తిరువూరు నియోజక వర్గ ఇన్‌చార్జి స్వామిదాసు ఇంట్లో శనివారం జరిగిన సమన్వయ కమిటీ సమావేశానికి కొందరు కార్యకర్తలు పెట్రోలు, కిరోసిన్ సీసాలతో రావడం కలకలం రేపింది. వారంలో సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని స్వామిదాసు చెప్పడంతో అంతా శాంతించారు. 2లో

చైర్ వార్!

- తిరువూరు నగర పంచాయతీ చైర్ పర్సన్ మార్పుపై రగడ
- టీడీపీ సమన్వయ కమిటీ భేటీలో గొడవకు దిగిన ఓ వర్గం
- ఒప్పందం అమలు చేయకపోతే ఆత్మాహుతికి సిద్ధమని హెచ్చరిక
- పెట్రోల్, కిరోసిన్ సీసాలతో సమావేశానికి వచ్చిన వైనం


టీడీపీ తిరువూరు నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశంలో మహిళల ఆందోళన

తిరువూరు :స్థానిక నగర పంచాయతీ చైర్‌పర్సన్ మార్పు విషయం అధికార పార్టీలో చిచ్చురేపింది. ఒప్పందం ప్రకారం పదవి ఇవ్వక పోతే ఆత్మహత్యలు చేసుకుంటామని ఓ వర్గం హెచ్చ రిస్తోంది. రేపు... మాపు.. అంటూ మరో వర్గం ఆరు నెల లుగా కాలం వెల్లదీస్తోంది. దీంతో టీడీపీ నియోజకవర్గ ఇన్ చార్జి స్వామిదాసు ఇంట్లో శనివారం జరిగిన పార్టీ సమన్వయ కమిటీ సమావేశంలో కార్యకర్తలు ఆందోళనకు దిగారు. తొలుత కుదిరిన ఒప్పందం మేరకు తిరువూరు నగర పంచాయతీ చైర్‌పర్సన్‌ను మార్పు చేయాలని పట్టుబట్టారు. ఈ సమావేశం ప్రారంభమైన కొద్దిసేపటికే ఒకటో వార్డు కౌన్సిలర్ మోదుగు రాజకుమారి అనుచరులు, కొందరు మహిళలు వచ్చి చైర్‌పర్సన్ మార్పు గురించి ఎందుకు నిర్ణయం తీసుకోవడం లేదని స్వామిదాసును నిలదీశారు. ఈ విషయంలో తనకేమీ అభ్యంతరం లేదని ఆయన చెప్పారు. అయితే, ఏఎంసీ చైర్మన్ తాళ్లూరి రామారావు తన నిర్ణయం తెలియజేయడానికి జాప్యం చేస్తున్నారని స్వామిదాసు చెప్పడంతో... జెడ్పీటీసీ మాజీ సభ్యులు గద్దె రమణ, టీడీపీ పట్టణ మాజీ అధ్యక్షుడు బొబ్బా కుమార్, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి మోదుగు వెంకటేశ్వరరావు ఆగ్ర హం వ్యక్తంచేశారు. సమన్వయ కమిటీలో నిర్ణయం తీసు కోకుండానే అధిష్టానం చెప్పాలని దాటవేయడమే కాక, ఇప్పుడు ఒకరిద్దరి నిర్ణయంపై ఆధారపడి చైర్‌పర్సన్ మార్పు అంశం పరిశీలిస్తామనడం తగదని వారు మండిపడ్డారు.

నేతల మధ్య వాగ్యుద్ధం

విజయవాడ ఎంపీ కేశినేని నాని ఇటీవల నగర పంచాయతీ చైర్‌పర్సన్ మార్పు అంశాన్ని టీడీపీ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్‌కు వివరించారని, త్వరలోనే నిర్ణయం ప్రక టిస్తామన్నారని స్వామిదాసు చెప్పారు. అయితే, తాను కూడా పార్టీ సమావేశాల్లో పలు సమస్యలపై మాట్లాడాలని నిర్ణ యించుకున్నానని, కేవలం నగర పంచాయతీ సమస్యనే భూత ద్దంలో చూపవద్దని ఏఎంసీ చైర్మన్ తాళ్లూరి రామారావు చెప్ప డంతో కొద్దిసేపు నేతల మధ్య తీవ్ర స్థాయిలో వాగ్యుద్ధం సాగింది.

ఒప్పందం అమలుచేయకపోతే ఆత్మాహుతే...

మున్సిపల్ ఎన్నికల సమయంలో సమన్వయ కమిటీ సభ్యుల సమక్షంలో జరిగిన ఒప్పందాన్ని అమలు చేయ డానికి ఆరు నెలలుగా ఎందుకు తాత్సారం చేస్తున్నారని అసమ్మతివర్గ నాయకులు అందరూ స్వామిదాసును నిలదీశారు. చైర్‌పర్సన్ మార్పు ఉందా... లేదా.. అనే విషయం తేల్చి చెప్పాలని, ఆ తర్వాత తాము భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకుంటామని హెచ్చ రించారు. చైర్‌పర్సన్ కృష్ణకుమారిని తొలగించకపోతే తాము ఆత్మాహుతికి పాల్పడతామని పలువురు కార్యక ర్తలు తమ వెంట తెచ్చుకున్న పెట్రోలు సీసాలు చూపించారు. దీంతో సమావేశంలో ఒక్కసారిగా కలక లం రేగింది. వారంరోజుల్లో సమన్వయ కమిటీ సమా వేశం ఏర్పాటుచేసి నిర్ణయం తీసుకుంటామని స్వామిదాసు, డీసీఎంఎస్ డైరెక్టర్ చెరుకూరి రాజేశ్వర రావు చెప్పడంతో అసమ్మతి వర్గీయులు శాంతించారు. మరోవైపు ఈ సమావేశానికి పలువురు మండల పరిషత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు గైర్హాజరు కావడం చర్చనీయాంశంగా మారింది.

యోగా విజేతలు వీరే...

విజయవాడ స్పోర్ట్స్ : జిల్లా స్థాయి యోగాసన పోటీలు పటమట చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో శనివారం నిర్వహించారు. జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వ ర్యాన జరిగిన ఈ పోటీల్లో పాల్గొన్న బాలబాలికలు పలు యోగాసనాలు వేసి అలరించారు. ఈ పోటీల నుంచి రాష్ట్ర స్థాయి టోర్నీల్లో పాల్గొనే జిల్లా జట్టును ఎంపిక చేయనున్నారు.

విజేతల వివరాలు

అండర్–8 నుంచి 11 సంవత్సరాలలోపు బాలుర కేటగిరీలో ఎం.అవినాష్, జి.సూర్యప్రకాష్, పి.శ్రీనివాస్, బాలికల విభాగంలో బి.జెన్నీఫర్, పి.రాణారెడ్డి, బి.దుర్గాదేవి, అండర్ –14 బాలుర విభాగంలో కె.హరీష్, ఏవీ రాఘవేంద్ర, టి.వెంక టసాయిపవన్, బాలికల విభాగంలో ఒ.శివశ్రావణి, డి.గీతిక, కె.వెంకటరత్నమ్మ వరుసగా మొదటి మూడు స్థానాలు పొందారు. అండర్–17 బాలుర విభాగంలో బి.కిరణ్, ఎన్.శ్రీనాథ్‌రెడ్డి, కె.మధు, బాలికల విభాగంలో ఎస్.సజన, బి.వర్ష, అండర్–21 విభాగం ఎన్.అవినాష్, కె.శ్రీశ్యామ్‌శరణ్, జి.పవన్‌తేజ తివారీ, మహిళల విభాగంలో పి.ఆషా, ఏసీ శ్రీజ, యు.గీతిక, అండర్–25 పురుషుల విభాగంలో వి.ప్రతాప్‌రెడ్డి, డి.అవినాష్, ఎం.మహేశ్వరరావు, మహిళల విభాగంలో ఇ.య మునా, పి.మనీషా, ఎం.సాయిభాను వరుసగా మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. అండర్–35 పురుషుల విభాగం లో డి.రవికిరణ్, డి.కాశీవిశ్వనాథ్, ఎం.కొండలరావు, మహిళల విభాగంలో టి.శిరీష, వి.స్వాతి, కె.మౌనిక, 35+ పురుషుల కేటగిరీలో జేడీవీ ప్రసాద్, జి.రాజేష్, వి.ఈశ్వరరావు, మహిళల విభాగంలో ఎ.సుజాత, జె.నిర్మలారాణి, ఆర్.వెంకటరమ్య వరుసగా మొదటి మూడు స్థానాలు పొందారు.

ముద్రగడకు దుట్టా సంఘీభావం


కిర్లంపూడిలో ముద్రగడతో దుట్టా రామచంద్రరావు, ఇతర నాయకులు

హనుమాన్‌జంక్షన్ రూరల్ : గృహ నిర్బంధంలో ఉన్న కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభాన్ని వైఎస్సార్ సీపీ గన్నవరం నియో జకవర్గ సమన్వయకర్త డాక్టర్ దుట్టా రామచంద్రరావు శనివారం కలిశారు. తూర్పు గోదావరి జిల్లా కిర్లంపూడిలోని ముద్రగడ నివాసానికి వెళ్లిన దుట్టా ఆయనకు సంఘీభావం తెలిపారు. కాపులను బీసీ జాబితాలో చేర్చే వరకు తన ఉద్యమం ఆగదని ముద్రగడ పద్మనాభం చెప్పినట్లు దుట్టా రామచంద్రరావు తెలిపారు. అధికారం, పోలీసు బలగాన్ని అడ్డుపెట్టుకుని కాపు ఉద్యమాన్ని అడ్డుకుంటున్నారని, చంద్ర బాబు ఎన్ని కుట్రలు పన్నినా ఉద్యమం ఆగదని పేర్కొన్నారు. ముద్రగడను కలిసిన వారిలో వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి నక్కా గాంధీ, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు యనమదల సాంబశివ రావు, ఎంపీటీసీ సభ్యుడు కొనకళ్ల వెంక టేశ్వరరావు తదితరులు ఉన్నారు.

కల్తీ కహానీ

అంతా కల్తీ మయం

- ప్రముఖ బ్రాండ్‌లను తలదన్నే రీతిలో ప్యాకింగ్
- కల్తీ సరుకులతో మాయ చేసి మస్కా
- రెండు జిల్లాల్లో రెచ్చిపోతున్న అక్రమార్కులు

సాక్షి, అమరావతి బ్యూరో: విజయవాడ చిట్టినగర్‌కు చెందిన రవి గవర్నర్‌పేటలోని అన్నపూర్ణ థియేటర్‌లో సినిమా చూసేందుకు వెళ్లి చిప్స్ ప్యాకెట్ కొనుగోలు చేశాడు. ఆ ప్యాకెట్‌పై తయారీ తేదీ లేదు.. ఎక్స్‌పైరీ తేదీ రెండు నెలలలోపు అని ప్రింట్ చేసి ఉంది. ఇదేమిటని అడిగితే తమకు తెలియదంటూ షాపు యజమాని సమాధానమిచ్చాడు. చిప్స్ ప్యాకెట్ తెరిస్తే దుర్వాసన వచ్చింది. అది పక్కా కల్తీ అని తెలియడంతో రవి పక్కన పడేశాడు.

- గుంటూరు ఆటోనగర్‌లో కేదార్ ప్రొడక్ట్ పేరుతో నిల్వ ఉన్న పచ్చళ్లను మళ్లీ ప్యాకింగ్ చేస్తున్నారన్న సమాచారంతో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఆకస్మికంగా దాడులు చేసి పట్టుకున్నారు. రూ.75 లక్షల విలువచేసే 200 డ్రమ్ముల పచ్చళ్లు కుళ్లి, బూజుపట్టి ఉన్నట్లు గుర్తించారు. ఇదీ రాజధాని ప్రాంతంలో రోజూ ఏదో ఒక ప్రాంతంలో జరిగే కల్తీ కహాని.. కృష్ణా, గుంటూరు జిల్లాల్లో నిత్యం ఆరోగ్యశాఖ, విజిలెన్స్ అధికారుల తనిఖీల్లో వెలుగుచూస్తున్న కల్తీ సంఘటనలు చూసి వినియోగదారులు భయంతో ప్రతీది అనుమానించాల్సిన పరిస్థితి నెలకొంది. కల్తీ ఆహారం తిని ఇటీవల ఎక్కువ మంది జీర్ణకోశ వ్యాధులు,కాలేయ సమస్యలతో బాధపడుతున్నట్లు వైద్యులు చెబుతున్నారు.

ఇవిగో సాక్ష్యాలు

- విజయవాడ గాంధీనగర్ ఐనాక్స్ థియేటర్ సమీపంలో ఇటీవల భాగ్యలక్ష్మి ఎంటర్‌ప్రైజస్ డ్రైఫ్రూట్స్ సరఫరా కేంద్రంపై విజిలెన్స్, ఆహార భద్రత పరిరక్షణ అధికారులు తనిఖీ చేయగా బూజుపట్టి, దుర్వాసన వస్తున్న డ్రైఫ్రూట్స్‌ను గుర్తించారు. వాటిని ప్రముఖ బ్రాండ్ పేరిట ప్యాకింగ్ చేసిన వైనాన్ని చూసిన అధికారులు సైతం నోరెళ్లబెట్టారు.
- మాచవరంలోని పీటీఆర్ ఫుడ్ ప్రొడక్ట్స పేరుతో అనుమతి లేకుండా నెయ్యి తయారు చేస్తుండగా అధికారులు దాడులు చేశారు. ప్రముఖ కంపెనీల పేరిట నెయ్యి, సన్‌ఫ్లవర్ నూనెను కల్తీ చేస్తున్నారని గుర్తించారు.
- కబేళా ప్రాంతంలో చిన్న పిల్లలు తినే పాప్ కార్న్ ప్యాకెట్లలో నాసిరకమైన లెమెన్ కట్ మిక్చర్ కలపడాన్ని అధికారులు గుర్తించారు. గొల్లపూడిలోని రాజ్ ప్రొడక్ట్ అనే సంస్థకు అనుమతి ఉన్నా నాణ్యత లేని బాదంపాలు, బాదం ఖీర్, క్రష్ పౌడర్ కల్తీ చేస్తుండంగా గుర్తించారు.
- విజయవాడ నగర శివార్లలో ఇటీవల ఆహార తనిఖీ అధికారుల దాడుల్లో నిషేధిత రసాయనాలతో తయారు చేస్తున్న అప్పడాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.
- నగరంలో పలు షాపింగ్ మాల్స్‌లో నిర్వహించిన తనిఖీల్లో మినప పప్పులో టాల్కం పౌడి, కందిపప్పులో నిషేధిత రంగును కలిపి ఉండటాన్ని గుర్తించారు.
- గుంటూరు జిల్లా మంగళగిరిలో గత నెలలో పచ్ఛళ్ల తయారీ కేంద్రంలో అధికారులు తనిఖీ చేయగా నాసిరకం వస్తువులు వాడుతున్నారని, పచ్ఛళ్లు బూజుపట్టడాన్ని గుర్తించారు.
- విజయవాడలో ఇటీవల మినర్వాగ్రాండ్ హోటల్‌లో నెల్లూరు జిల్లాకు చెందిన ఎమ్మెల్యే టిఫిన్ చేస్తుండగా పూరిలో పురుగు కన్పించింది.
- విజయవాడ భవానీపురం కేంద్రంగా తయారు చేస్తున్న నకిలీ ఇంజిన్ ఆయిల్, టూటీ ఆయిల్‌పై పోలీసులు దాడులు చేశారు. ఈ దందాలో రూ.6 లక్షలు విలువ చేసే 1500 లీటర్ల సరుకు స్వాధీనం చేసుకున్నారు.



విజయవాడ అన్నపూర్ణ థియేటర్‌లో నకిలీ చిప్స్ ప్యాకెట్లు

అరకొర దాడులే..

కృష్ణా , గుంటూరు జిల్లాలో అరకొరదాడులతోనే అధికారులు సరిపెడుతున్నారు. అడపాదడపా చేసే దాడుల్లోనే కళ్లు బైర్లు కమ్మే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి..రెండు జిల్లాల్లో 50 వేల వ్యాపారసంస్థలు ఉన్నాయి. విజ యవాడ నగరంలో సుమారు 15 వేలు సంస్థలున్నాయి. ఇన్ని సంస్థలున్నా దాడులు చేసే పరిస్థితులు తక్కువే. అధికారులు, సిబ్బంది కొరత చూపి నామమాత్రపు తనిఖీలతో సరి పెడుతున్నారు. జిల్లాకు సగటున 60 మంది అధికారులు ఉండాల్సి ఉంది. కానీ కృష్ణా జిల్లాలో ఓ సహాయ ఆహార నియంత్రణ అధికారి, ముగ్గురు ఆహార తనిఖీ అధికారులు మాత్రమే ఉన్నారు. గుంటూరులో కూడా ముగ్గురు అధికారులు మాత్రమే ఉన్నారు. వీరికి కూడా నెలవారీ మామూళ్లు ఉండడంతో అడపాదడపా కేసులు నమోదు చేస్తు చేతులు దులుపుకుంటున్నారు. గత ఏడాది 2016–17లో కృష్ణా జిల్లాలో 317 నమూనాలు మాత్రమే సేకరించారు. అందులో నాణ్యత లేనివి 28 ఉన్నాయి. 17 మందిపై క్రిమినల్ కేసులు , ఆరుగురిపై సివిల్ కేసులు నమోదు చేశారు. ఇంతవరకూ ఎవరికీ శిక్షలు పడలేదు. జరిమానా కింద రూ.43.10 లక్షలు మాత్రమే వసూలు చేశారు.

బెల్టు షాపులపై ఉక్కుపాదం

విజయవాడ : జిల్లాలో బెల్టుషాపులను ఉక్కుపాదంతో అణచివేస్తున్నట్లు కలెక్టర్ బి.లక్ష్మీకాంతం చెప్పారు. నగరంలో కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో శనివారం ఎక్సైజ్, లీగల్ మెట్రాలజీ, పౌర సరఫరాల శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 191 బెల్టు షాపులతో పాటు 16 లింకు షాపులను మూసివేసి 1897 మందిపై బైండవర్ కేసులు నమోదు చేసి నట్లు చెప్పారు. 10 వాహనాలు సీజ్ చేశామన్నారు. ప్రజల్లో బెల్ట్‌షాపులపై అవగాహన కల్పించాలని అందుకు అనుగుణంగా గ్రామాల్లో సభలు నిర్వహించి, మైకుల ద్వారా ప్రచారం చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో అనధికారకంగా ఇసుకను రవాణా చేయడంతో పాటు అధిక ధరలకు విక్రయిస్తున్న 15 లారీలను సీజ్ చేసి స్వాధీనం చేసుకున్నామన్నారు. అనధికారికంగా నిర్వహించిన 8 ఇసుక నిల్వ కేంద్రాలను మూసివేసినట్లు కలెక్టర్ చెప్పారు. నిషేధిత గుట్కా, పొగాకు ఉత్పత్తుల అమ్మకాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. కాలం చెల్లిన మందులు విక్రయిస్తున్న షాపుల లైసెన్స్‌లు రద్దు చేసినట్లు తెలిపారు. జిల్లాలో డ్రగ్స్ కంట్రోల్ అధికారులు 47 షాపులను తనిఖీ చేసి కాలం చెల్లిన మందులు అమ్ముతున్న 7 షాపుల లైసెన్స్‌లు రద్దు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి నాగేశ్వరరావు, విజిలెన్స్ డీఎస్పీ ఆర్.విజయ్‌పాల్, లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్ పి.స్వర్ణ, డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు ఇ.సాంబశివరావు, ఎన్.కల్యాణి, సీహెచ్. లక్ష్మీప్రసన్న పాల్గొన్నారు.

కబేళాకు తరలిస్తున్న గేదెల లారీ స్వాధీనం

- లారీలో 28 గేదెల తరలింపు
- కదిలేందుకు వీలులేక అల్లాడిన మూగ జీవాలు



లారీల్లో గేదెల దుస్థితి

పెనుగంచిప్రోలు (జగ్గయ్యపేట) : తూర్పు గోదావరి జిల్లా ద్రాక్షారామం నుంచి హైదరాబాద్ కబేళాకు గేదెలను తరలిస్తున్న లారీని పెనుగంచిప్రోలు పోలీసులు శనివారం రాత్రి పట్టుకున్నారు. వాహనాల తనిఖీల్లో భాగంగా ఎస్ఐ అవినాష్ పెనుగంచిప్రోలు మండలంలోని జాతీయ రహదారిపై ముండ్లపాడు క్రాస్ రోడ్స్ వద్ద గేదెలను తరలిస్తున్న లారీని గుర్తించారు. దానిని పోలీస్‌స్టేషన్ వద్దకు తరలించారు. లారీలో కదిలేందుకు సైతం ఖాళీ లేకుండా 28 గేదెలను కట్టేశారు. బాధతో మూగజీవాలు అల్లాడాయి. లారీని సీజ్ చేసిన పోలీసులు, గేదెలను తరలిస్తున్న లారీ డ్రైవర్ బొమ్మిడి శ్రీనివాసరావు, గుత్తి నాని, బాణావత్ శ్రీనును అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం గేదెలను శ్రీతిరుపతమ్మ అమ్మవారికి చెందిన ఆడిటోరియం స్థలంలో ఉంచుతామని, అనంతరం నిందితులను కోర్టులో హాజరు పరుస్తామని ఎస్ఐ తెలిపారు.

పోలీసుల అదుపులో జంటహత్య కేసు నిందితుడు

గన్నవరం : తెంపల్లిలో జరిగిన తల్లీ కొడుకుల హత్య కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న గొంగటి బసవేశ్వరరావును పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. మూడు రోజుల క్రితం జరిగిన ఈ జంట హత్యల అనంతరం ఘటన స్థలానికి సమీపంలో బైక్‌ను వదిలేసి బసవేశ్వరరావు పరారయ్యాడు. ఆతని కోసం గన్నవరం, కంకిపాడు, ఉంగుటూరు ఎస్ఐల నేతృత్వంలో మూడు బృందాలు గాలింపు చర్యలు చేపట్టారు. బసవేశ్వరరావు సెల్‌ఫోన్‌కు వెళ్లే టవర్ సిగ్నల్ ఆధారంగా అతను కంకిపాడు మండలం పునాదిపాడులో బందువుల ఇళ్లల్లో ఉన్నట్లు గుర్తించిన పోలీసులు ఆ దిశగా దర్యాప్తు చేపట్టారు. బంధువుల ఇళ్లల్లో జల్లెడ పట్టిన పోలీసులు శనివారం ఉదయం 9 గంటల సమయంలో పునాదిపాడులో అదుపులో తీసుకున్నట్లు సమాచారం. ఈ కేసుకు సంబంధించిన వివరాలను అతని నుంచి రాబట్టేందుకు పోలీసులు ప్రయత్నాలు సాగిస్తున్నారు. అతడిని ఆదివారం పోలీసులు అరెస్ట్ చేయనున్నట్లు సమాచారం.

ఒకటి నుంచి హెల్మెట్ తప్పనిసరి

- ఉద్యోగులు ధరించకపోతే శాఖపరమైన చర్యలు
- రోడ్డు భద్రతా సమావేశంలో కలెక్టర్ లక్ష్మీకాంతం

విజయవాడ : వచ్చే సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి జిల్లాలో ద్విచక్రవాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించే విధంగా చర్యలు తీసుకోవాలని రహదారి భద్రత సమావేశంలో నిర్ణయించారు. శనివారం నగరంలో కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ బి.లక్ష్మీకాంతం అధ్యక్షతన జరిగిన రహదారి భద్రతా సమావేశంలో హెల్మెట్ ధారణ తప్పనిసరిచేయలని నిర్ణయించారు. ఇటీవల జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకపోవడంవల్ల మరణిస్తున్నారని పలువురు అధికారులు అభిప్రాయం వ్యక్తం చేశారు. దాంతో వచ్చే నెల నుంచి హెల్మెట్ ధరించని వారిపై కేసులు నమోదు చేసి జరిమానా విధించాలని కలెక్టర్ ఆదేశించారు. కారు డ్రైవింగ్ చేసే వారు సీటు బెల్టు తప్పనిసరిగా పెట్టుకోవాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు హెల్మెట్ ధరించకపోతే సంబంధిత అధికారులు శాఖాపరంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రవాణా అధికారులు రోడ్డు ప్రమాదాల నివారణపై విస్తృతంగా అవగాహన సదస్సులు నిర్వహించాలని కలెక్టర్ కోరారు. సినిమా థియేటర్లతోపాటు కళాశాలలు జన సమూహం ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక ప్రచార కార్యక్రమం చేపట్టాలన్నారు. డీసీపీ గజరావు భూపాల్ మాట్లాడుతూ నగరంలో మంచినీటి సరఫరా కోసం చేపడుతున్న రోడ్డు తవ్వకాల పనులకు ముందస్తుగా పోలీసు శాఖకు సమాచారం ఇవ్వాలని కోరారు. జేసీ గంధం చంద్రుడు, డీటీసీ ఈ.మీరాప్రసాద్, డీఆర్వో వేణుగోపాల్‌రెడ్డి, ఆర్డీవోలు ఎం. చక్రపాణి, పి.సాయిబాబా, సీహెచ్. రంగయ్య, ఎస్.హరీష్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీకాంతం



మీ కోసం

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ పేరు	బుకింగ్ తేదీ	సరఫరా తేదీ
సారథి	19-08-17	24-08-17
శ్రీనివాస	19-08-17	24-08-17
కనకదుర్గ	19-08-17	24-08-17
శ్రీవాణి	19-08-17	24-08-17
శ్రీనివాసా (ముదినేపల్లి)	19-08-17	24-08-17
శివశివాణి	19-08-17	24-08-17

ఈ రోజు

మండవల్లి: మండలంలోని కానుకొల్లు పంచాయతీ కార్యాలయం వద్ద ఉదయం తొమ్మిది గంటల నుంచి విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చని బిల్ కలెక్టర్ ఆర్.రమేష్ తెలిపారు.

ముదినేపల్లి రూరల్ : ముదినేపల్లి వార్పురోడ్డులో ఉదయం 9గంటలనుంచి విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చని బిల్ కలెక్టర్ మన్సూర్ తెలిపారు.

కైకలూరు : మండలంలోని భుజబలపట్నం పంచాయతీ కార్యాలయం వద్ద ఉదయం నుంచి విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చని బిల్ కలెక్టర్ శ్రీనివాసరావు చెప్పారు.

వీఐపీ డైరీ


కైకలూరు : ఎమ్మెల్యే, రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ విజయవాడలో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొంటారు. నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండరు.

ఆధ్యాత్మికం

నేడు కొండలమ్మకు ప్రత్యేక పూజలు...

గుడ్లవల్లేరు: వేమవరం శ్రీ కొండలమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నామని ఆలయ ఈవో గోగినేని లీలాకుమార్ శనివారం తెలిపారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని ఆయన కోరారు.

వెండితెర తెలుగు/హిందీ



కైకలూరు :		
వెంకటరమణ	:	ఆనందో బ్రహ్మ
విజయలక్ష్మి	:	జయజానికి నాయక
మాగంటి	:	ఓ రాజు ఓ మంత్రి
ముదినేపల్లి:		
పూర్ణిమా థియేటర్	:	లై

కౌలు రైతు కష్టాలు

- రుణాలివ్వని బ్యాంకర్లు
- దళారులను ఆశ్రయిస్తున్న వైనం
- అప్పుల ఊబిలో కూరుకుపోతున్నామని గగ్గోలు
- సాగు చేసేదెలా అంటూ ఆందోళన



వరినాట్లలో పాల్గొన్న కౌలు రైతులు

మండవల్లి : ఆర్థిక సమస్యల ఊబిలో కౌలు రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. కౌలురైతులకు తక్కువ వడ్డీకి రుణం ఇవ్వాలనే ఉన్నతాధికారుల ఆదేశాలను బ్యాంకర్లు ఖాతరు చేస్తున్న దాఖలాలు లేవు. దీంతో కౌలు రైతుల సంక్షేమం గాలిలో దీపంలా మారింది. మండల పరిధిలో జెఎల్‌జీ గ్రూపులు 15, ఆర్ఎంజీ గ్రూపులు 21 ఉన్నాయి. 850 మంది కౌలు రైతులు ఉన్నారు. వీరిలో 483 మందికి రెవెన్యూ యంత్రాంగం రుణ అర్హత కార్డులు (ఎల్ఈసీ) అందించింది. అయితే వీరిలో 223మందికి మాత్రమే రుణాలు పొందారు. కేవలం రూ. 10 వేల నుంచి రూ. 20 వేల వరకు మాత్రమే బ్యాంకుల ద్వారా అందాయి.

అప్పుల ఊబిలో కౌలు రైతు

కౌలు రైతులు అప్పుల ఊబిలో కొట్టుమిట్టాడుతున్నారు. మండల పరిధిలో అత్యధికంగా భూమి సాగు చేసేది కౌలు రైతులే. 3వేల ఎకరాలకు పైగా కౌలు రైతులే సాగుచేస్తుంటారు. భూమి సాగు చేయడానికి ఖర్చుల కోసం ధాన్యం వ్యాపారాలు చేసే దళారుల వద్ద అధిక వడ్డీలకు అప్పులు చేస్తుంటారు. దిగుబడులు వచ్చేటప్పటికీ గిట్టుబాటు ధర లేకపోవడంతో అనేక మంది కౌలు దారులు అప్పులపాలైన ఘటనలు కోకొల్లలు. ఎకరానికి రూ. 25 వేల వరకు కౌలు రైతులకు ఖర్చు అవుతుంది. వీరు నూటికి రూ. 3 నుంచి 5 వడ్డీకి తీసుకుని దళారుల కబంధ హస్తాల్లో నలిగిపోతున్నారు. ఆరుగాలం రెక్కలు ముక్కలయ్యేలా సాగు చేసినా వీరికి మిగిలేది అప్పులే.

బ్యాంకర్లు అడ్డుకట్ట

సంక్షేమానికి బ్యాంకర్లు అడ్డుకట్ట వేస్తున్నారు. కౌలు రైతులకు సాయం అందించాలనే ప్రతిపాదన గత ప్రభుత్వ హయాంలోనే అమలులోకి వచ్చింది. దివంగత మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి 2006 సంవత్సరంలో ఏ విధమైన దస్తావేజులు, పాస్‌పుస్తకాలు లేకుండా కౌలు రైతులకు కేవలం పరపతిపై రుణాలు మంజూరు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. గత మూడేళ్లుగా పాలకులు రైతు సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని రైతులు వాపోతున్నారు.ఈ యేడాది 483మందికి 223మంది మాత్రమే రుణాలు పొందారు. క్షేత్రస్థాయిలో రెవెన్యూ, వ్యవసాయాధికారులు చెప్పినా బ్యాంకర్లు మొండివైఖరి వీడడం లేదు. దీంతో రైతులు గతంలో మాదిరిగానే దళారుల వద్ద అధిక వడ్డీలకు అప్పులు చేసి నలిగిపోతున్నారు.

పూర్వ విద్యార్థుల సాయం అభినందనీయం



వాటర్ ఫిల్టర్‌ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు, ఏఎంసీ చైర్మన్ సామర్ల

కైకలూరు : చదువు నేర్పిన పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు ముందుకు రావడం అభినందనీయమని మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు అన్నారు.స్థానిక ఓరియంటల్ హైస్కూల్‌కు పూర్వ విద్యార్థులు అడవి వెంకట కృష్ణమోహన్, పెనుమూడి నాగరాజు రూ.35వేల విలువ చేసే ఆర్వో వాటర్ ఫిల్టర్‌ను శనివారం అందించారు. ముఖ్య అతిథిగా హాజరయిన కమ్మిలి వాటర్ ఫిల్టర్, గ్రామ సర్పంచి నర్సిపల్లి అప్పారావు ఆర్థికసాయంతో నిర్మించిన సైకిల్‌స్టాండ్‌ను ప్రారంభించారు. ఏఎంసీ చైర్మన్ సామర్ల శివకృష్ణ దాతల సాయం అభినందనీయమన్నారు. ఎంఈవో డి.రామారావు , బీజేపీ నాయకులు లావేటి వీరశివాజీ, ఇన్‌చార్జి హెచ్ఎం సైతుల్లా, బార్ అసోషియేషన్ అధ్యక్షుడు గురజాడ ఉదయశంకర్, పైడిమర్రి మాల్యాద్రి, ఉప్పులూరు ప్రసాద్, అడవి శివప్రసాద్, ఉపాధ్యాయులు బొర్రా శ్యామ్‌సుందర్, బ్రహ్మానందం, వరలక్ష్మి, పార్వతీ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు సామగ్రి పంపిణీ



రాచపట్నం (కైకలూరు) : అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పనకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని రాచపట్నం ఎంపీటీసీ సభ్యురాలు అడుసుమిల్లి రమాదేవి అన్నారు. మండలంలోని రాచపట్నం అంగన్‌వాడీ సెంటర్‌కు కైకలూరుకు చెందిన నారాయణరెడ్డి రూ.10వేలు, చింతలచెరువు అంగన్‌వాడీ సెంటర్‌కు గుర్రం శ్యామ్, సోదరుడు శ్రీనివాస్ రూ.10 వేల ఆర్థికసాయంతో విద్యార్థులకు దుస్తులు, సామగ్రిని శనివారం అందించారు. రాచపట్నం సర్పంచి బోడపుల రామలక్ష్మి, ఐసీడీఎస్ సీడీపీవో హేమలత, గ్రామ పెద్ద సంజీవరావు, సూపర్‌వైజర్ జయంతి, అంగన్‌వాడీ కార్యకర్తలు ఎం.లక్ష్మి, బి.సత్యవతిపాల్గొన్నారు.

బడిబయట విద్యార్థిని గుర్తింపు



పెరికెగూడెం(మండవల్లి) : మండలంలోని పెరికెగూడెం గ్రామంలో బడిబయట విద్యార్థినిని గుర్తించినట్లు సీఆర్పీ టి.సుబ్రహ్మణ్యం తెలిపారు. ఆయన మాట్లాడుతూ బి. శ్రావణి అనే విద్యార్థినిని గుర్తించి స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో ఇన్‌చార్జి హెచ్ఎం కె.హరికిషోర్‌కు బాలికను అప్పగించామన్నారు. ఆమె 9వ తరగతి విద్యార్థినిగా నమోదయినట్లు తెలిపారు.

ఆసక్తి పెంచేలా బోధన చేయాలి



ముదినేపల్లి రూరల్ : విద్యార్థులకు పాఠ్యాంశాలపై ఆసక్తి కలిగేలా నైపుణ్యంతో బోధన చేయాలని ఎంఈవో బొడ్డు శ్రీనివాసరావు ఉపాధ్యాయులకు సూచించారు.మండలంలోని పేరూరు ప్రాథమికోన్నత పాఠశాలను శనివారం తనిఖీ చేశారు. ప్రాథమిక స్థాయిలో విద్యాబోధన క్లిష్టతరంగా ఉంటుందన్నారు. విద్యార్థుల మానసిక సామర్థ్యాలకు అనుగుణంగా బోధన చేస్తేనే ప్రయోజనం చేకూరుతుందన్నారు.మధ్యాహ్న భోజనంలో విధిగా వారంలో మూడు రోజులు కోడిగుడ్లు ఇవ్వాలన్నారు. విద్యార్థుల హాజరు శాతాన్ని మరింత పెంచేందుకు కృషి చేయాలని సూచించారు. రికార్డులు తనిఖీ చేసి పలు సూచనలు చేశారు.

కమిటీ ఏర్పాటుపై హర్షం

ముదినేపల్లి రూరల్ : ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలుకు సంబంధించి ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేయడంపై ఏపీటీఎఫ్ నేతలు శనివారం హర్షం వ్యక్తం చేశారు. సర్వీస్ రూల్స్ ఇప్పటివరకూ అమలు చేయలేదని ఆందోళన పడుతున్న ఉపాధ్యాయ వర్గాలు కమిటీ ఏర్పాటుతో ఊపిరి పీల్చుకున్నట్లు సంఘం రాష్ట్ర కౌన్సిలర్ బేతాళ రాజేంద్రప్రసాద్ తెలిపారు. కమిటీ నివేదిక అందిన వెంటనే సర్వీస్ రూల్స్ అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేశారు.సంఘం మండలశాఖ అధ్యక్షుడు ఎ.హరిబాబు, బి.జాన్సన్‌బాబు, ఆర్.శ్రీనివాసరావు, శ్రీహరి హర్షం తెలిపిన వారిలో ఉన్నారు.

సాగుకు నీరేది?

- నెలదాటినా అందని వైనం
- వరుణుని కరుణతోనే సాగు
- సార్వా రైతులకు దిక్కేది?
- సమావేశంలో వైఎస్సార్ సీపీ నేతల నిలదీత

ముదినేపల్లి రూరల్ : సార్వా వరిసాగుకు విత్తనాలు వెదజల్లి నెల రోజులు దాటింది. నేటి వరకూ కాల్వల నుంచి పూర్తిస్థాయిలో పైర్లకు సాగు నీరందలేదు.వరుణ దేవుడి కరుణతోనే సాగు నెట్టు కొస్తున్నాం. భూములన్నింటికీ నీరందేలా చర్యలు తీసుకోవడం లో సంబంధిత అధికారులు విఫలమయ్యారంటూ వైఎస్సార్ సీపీకి చెందిన చిగురుకోట ఎంపీటీసీ సభ్యుడు పోతుబోయిన సూర్యచంద్రరావు ధ్వజమెత్తారు. శనివారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ పోసినకుమారి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో సభ్యుడు సాగునీటి సమస్యపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కాల్వలకు వంతుల వారీ విధానంతో పాటు తక్కువ పరిమాణంలో నీటిని విడుదల చేస్తున్నందున రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారంటూ సమావేశంలో ఆవే దన వ్యక్తం చేశారు. స్పందించిన ఇరిగేషన్ ఏఈ సత్యనారాయ ణ మాట్లాడుతూ సాగుకు అవసరమయ్యే నీటిలో 40శాతం మాత్రమే కాల్వల ద్వారా అందించవచ్చన్నారు. అయినప్పటికీ కాల్వల నీటి మట్టాన్ని పెంచి శివారు భూములకు నీరందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.అన్న అమృత హస్తం పథకం సమర్థవంతంగా అమలు కావడానికి స్థానిక ప్రజా ప్రతినిధులు సహకరించాలని మండవల్లి సీడీపీవో రాజేశ్వరి కోరారు. అంగన్ వాడీ కేంద్రాలకు వచ్చేందుకు గర్భిణులు ఇబ్బందులు పడుతున్నారని సభ్యులు పేర్కొనగా 8,9 మాసాల గర్భిణులకు ఇంటికే పౌష్టికాహారాన్ని అందిస్తామని చెప్పారు.జె డ్పీటీసీ సభ్యురాలు భూపతి నాగకళ్యాణి, తహసీల్దార్ ఎం.సూ ర్యారావు మాట్లాడారు. కైకలూరు, కలిదిండి మార్కెట్ యార్డుల చైర్మన్లుగా నియమితులైన సామర్ల శివకృష్ణ, వల్లభనేని శ్రీనివాస్‌ను ఎంపీపీ, జెడ్పీటీసీ సభ్యురాలు , మాజీ ఎంపీపీ వీర మల్లు నరసింహారావు, పోసిన పాండురంగారావు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఎంపీడీవో కె.మణికుమార్ ఆధ్వ ర్యంలో జరిగిన సమావేశంలో వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యురాలు

చిన్న చెరువుగట్టుకు రివిట్‌మెంట్ నిర్మించాలి

కైకలూరు : స్థానిక దానిగూడెం రోడ్డులో చిన్నచె రువు గట్టుకు రివిట్‌మెంటు ఏర్పాటు చేయాలని మండల సమాచార హక్కు ప్రచార ఐక్య వేదిక ఉపాధ్యక్షుడు కె.వి.ఎస్.ఎన్.మూర్తి శనివారం పంచాయతీ అధికారులను కోరారు. చెరువు గట్టు బలహీనంగా ఉండడంతో అక్కడ విద్యుత్ స్తంభాలు రోడ్డుపైకి ఒరుగుతున్నాయన్నారు. దీని వల్ల పెద్ద ప్రమాదం సంభవించే అవకాశం ఉందన్నారు. ఇదే విషయాన్ని పంచాయతీ కార్య దర్శికి గతంలోనూ వివరించానన్నారు. సమ స్యను త్వరగా పరిష్కరించాలని కోరారు.

వైఎస్సార్‌సీపీ నేతల పరామర్శ

ముదినేపల్లి రూరల్ : మండలంలోని గురజకు చెందిన వైఎస్సార్ సీపీ సీనియర్ నేత దగాని కోటేశ్వరరావును పార్టీ నేతలు శనివారం పరామ ర్శించారు. కోటేశ్వరరావు తల్లి సీతామహాలక్ష్మి అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మరణించింది. పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నిమ్మగడ్డ భిక్షాలు కోటేశ్వరరావును పరామర్శించి కుటుంబ సభ్యు లకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నేతలు వర్రే నాగేంద్ర, పుట్టి సుబ్బారావు, గొంతువులి సుమంత్, శింగవరపు శ్రీనివాస్, మోట్రు రవి సానుభూతి తెలిపిన వారిలో ఉన్నారు.

దళితులను కించపరిస్తే ఊరుకోం

ముదినేపల్లి రూరల్ : కులమతాలకతీతంగా వ్యవహరించాల్సిన మంత్రులు ఎస్సీలను కించ పరిచే విధంగా వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని వైఎస్సార్ సీపీ నేతలు, దళిత నేతలు హెచ్చ రించారు. ఎస్సీలపై మంత్రి ఆదినారాయణ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మండ లంలోని వణుదుర్రులో అంబేడ్కర్ విగ్రహానికి శనివారం పాలాభిషేకం చేసి నిరసన తెలిపారు. పార్టీ మండల ప్రధాన కార్యదర్శి లేళ్ళ ఆంజనే యులు మాట్లాడుతూ ఎస్సీల ఓట్లతో గద్దెనెక్కు తున్న నేతలు వారినే కించపరుస్తూ వ్యాఖ్యలు చేయడం సహించబోమన్నారు. మాజీ సర్పంచి చిన్నం అర్జునరావు, పార్టీ గ్రామకన్వీనర్ చిట్టి బోయిన కృష్ణమూర్తి, నేతలు వీరంకి భగవాన్, తాడంకి ఏసుపాదం, నాగబాబు, కట్టా గణపతి, ఈదా ఐజాక్ రాజు పాల్గొన్నారు.

రుణాలు సద్వినియోగం చేసుకోవాలి

మండవల్లి : ప్రభుత్వం వివిధ కార్పొరేషన్ల ద్వారా అందజేస్తున్న రుణాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని మచిలీపట్నం బీసీ కార్పొరేషన్ ప్రతినిధి నాగేశ్వరరావు అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో రుణాలకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు శనివారం ఇంటర్వ్యూ లు నిర్వహించారు. ఎంపీపీ సాకా జసింత, వైస్ ఎంపీపీ యార్లగడ్డ సత్యనారాయణ మాట్లా డుతూ పారదర్శకంగా రుణాలు అందజేయనున్నారు. ఆంధ్రాబ్యాంక్ మేనేజర్ ప్రసాద్, కై కలూరు ఏడీఏ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపీడీవో వి.పూ ర్ణచంద్రరావు, ఈవోపీఆర్డీ ఎస్.ఎస్.నగేష్, సెల క్షన్ కమిటీ సభ్యులు ముళ్ళపూడి సత్తిబాబు, చింతాడ శ్రీనివాసరావు, ఉప్పుల నిర్మల, కోఆప్షన్ సభ్యుడు షేక్ఇస్మాయిల్ పాల్గొన్నారు.

బెల్టుషాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు



మండవల్లి : బెల్టుషాపుల నిర్వాహకులపై కఠిన చర్యలు తీసు కుంటామని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ పి.జయరామ్ అన్నారు. బెల్టు షాపుల్లేని ఆంధ్రప్రదేశ్‌ను నిర్మిద్దామన్నారు. శనివారం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో ప్రచారం నిర్వ హించారు.ఆయన మాట్లాడుతూ బెల్టుషాపులు పెడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏ విధమైన బెల్టుషాపులు నిర్వ హించినా తమ కార్యాలయానికి తెలియజేయాలని కోరారు. వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇండోర్ గేమ్స్ మెటీరియల్ అందజేత



మండవల్లి : మండలంలోని అన్ని ఎంపీపీ, యూపీ పాఠశాల లకు ఇండోర్ గేమ్స్ మెటీరియల్ కేరమ్‌బోర్డు, చెస్‌బోర్డు వంటి మెటీరియల్ శనివారం పంపిణీ చేశారు.స్థానిక ఎమ్మార్సీ భవ నంలో ఎంఈవో కె.రామారావు ఆయా స్కూల్స్ హెచ్ఎంలకు అందజేశారు. ఎంఈవో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రాథమిక స్థాయి, 6,7 తరగతుల చిన్నారులకు ఇండోర్ గేమ్స్‌పై ప్రావీణ్యం కలిగేవిధంగా ఆట వస్తువులు పంపిణీ చేసింద న్నారు. వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా హెచ్ ఎంలు చర్యలు తీసుకోవాలని సూచించారు. హెచ్ఎంలు సి.హె చ్.పిచ్చోడు, కె.భోగేశ్వరరావు పాల్గొన్నారు.

ఫొటోగ్రఫీకి సృజనాత్మకత జోడించాలి

సీఐ రవికుమార్

కైకలూరు : ఫొటోగ్రఫీకి సృజనాత్మకత జోడిస్తే అద్భుత అందాలను వెలికితీయవచ్చని కై కలూరు సీఐ రవికుమార్ అన్నారు. స్థానిక వెంకటేశ్వరస్వామి మండపంలో 178వ ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం శనివారం జరిగింది. ముందుగా ఫొటోగ్రఫీ సృష్టికర్త మ్యాండి డాగూరె చిత్రప టానికి నివాళులు అర్పించారు. ముఖ్య అతిథిగా వచ్చిన సీఐ మాట్లాడుతూ పోలీసు ట్రైనింగ్‌లో ఫొటోగ్రఫీ గురించి వివ రిస్తారన్నారు. , ఫొటోగ్రాఫర్ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నరహరిశెట్టి శ్యామ్‌బాబు, సువర్ణరాజు ఆధ్వర్యంలో సీనియర్ ఫొటోగ్రాఫర్ పి.ఎస్.బోసును ఘనంగా సత్క రించారు. అదే విధంగా ఇటీవల అనారోగ్యానికి గురైన జాషువాను సత్కోరించి, సంఘం తరపున రూ.11,000 అందించారు. సీనియర్ ఫొటోగ్రాఫర్ అడవి కృష్ణ, మంత్రి కామినేని క్యాంపు కార్యాలయ పీఏ ధనుంజయ, ఉపాధ్యా యుడు బొర్రా శ్యామ్‌సుందర్, ఫొటోగ్రాఫర్లు టి.ఎన్.ఆచారి, పులవర్తి సాగర్‌బాబు, నటరాజు, గంగరాజు, శామ్యూల్, మనోహర్, శ్రీను, సురేష్, థామస్, రాంబాబు పాల్గొన్నారు.

ఏపీజేఎఫ్ సాయం

సీనియర్ పాత్రికేయుడు జాషువాకు ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టు ఫోరం (ఏపీజేఎఫ్) ఆధ్వర్యంలో రూ.5000 ఆర్థికసాయాన్ని అందించారు. జిల్లా కార్యదర్శి కూర్మ ప్రసాద్‌బాబు, జాయింట్ సెక్రటరీ ఎం.నాంచారయ్య, సభ్యులు ఎండీ.ర షీద్, ఎన్.రమేష్, ఆర్.శేషగిరిరావు, కుమార్ పాల్గొన్నారు.

కలిదిండి మండలంలో...

కలిదిండి అంబికా ఫొటోస్టూడియోలో ప్రపంచ ఫొట్రోగ్రఫీ దినోత్సవం సంఘం గౌరవాధ్యక్షుడు కె.విక్టర్‌బాబు అధ్యక్ష తన శనివారం జరిగింది. మండల అధ్యక్షుడు పి.శ్రీను, జి.జోషఫ్, ఎస్.వి.శ్రీనివాసరావు, దుర్గారావు, నాగరాజు పాల్గొన్నారు.



కైకలూరులో సీనియర్ ఫొటోగ్రఫర్ బోసును సత్కరిస్తున్న సీఐ రవికుమార్, ఫొటోగ్రఫర్లు

చేపల చెరువు తనిఖీ చేసిన డీఎల్పీవో



పెనుమాకలంక(మండవల్లి): మండలంలోని పెనుమాక లంకలో మంచినీటి చెరువులోని చేపలు అక్రమ పట్టుబడి వ్యవహారంలో డీఎల్పీవో విక్టర్ శనివారం తనిఖీ చేశారు. ఈ గ్రామానికి చెందిన మంచినీటి చెరువులో సుమారు రూ. 6లక్షల 50వేల సొమ్ము అక్రమ పట్టుబడి జరిపి అక్రమార్కు లు సొమ్ము పట్టేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. 15 రోజుల క్రితం మంచినీటి చెరువులోని చేపలను ఎటువంటి వేలం నిర్వహించకుండా పంచాయతీకి చెందిన పెద్దలు వలలతో పట్టించి సొమ్ము చేసుకున్నారు. సుమారు పది టన్నుల ఫంగస్ చేపలను లారీలో తరలించగా మిగిలిన చేపలను సర్పంచి తన చెరువులో వేసుకున్నట్లు గ్రామస్తులు ఆరోపించారు. ఈవోపీఆర్డీ ఎస్.ఎస్.నగేష్ పాల్గొన్నారు.

దుకాణాల యజమానులకు అవగాహన



కైకలూరు : బర్క్లీ ఏపీ స్మార్ట్ విలేజ్ ఆధ్వర్యంలో ఎంపీడీ వో కార్యాలయంలో శనివారం సమావేశం జరిగింది. స్మార్ట్ విలేజ్ ప్రతినిధులు కిరాణా దుకాణాల యజమానులకు అవ గాహన కల్పించారు. స్టోర్‌కింగ్ జీఎం రాజేంద్రప్రసాద్ వివిధ డిజిటల్ లావాదేవీలు వినియోగించుకుని ఆర్థికంగా ఎలా మెరుగుపడాలో శిక్షణ ఇచ్చారు. కై కలూరు మండల డైరెక్టర్ పొలవరపు పునీత్, ముదినేపల్లి మండల డైరెక్టర్ రాగ లపల్లి ఫణీంద్రకుమార్, అఖిల్, మండవల్లి మండల డైరెక్టర్ సాధుసాయి, కిరాణా షాపు యజమానులు పాల్గొన్నారు.

భవిష్యం

మేషం: పరిస్థితులు అనుకూలించవు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. బాధ్యతలు ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. భూవివాదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో కొంత ఇబ్బందికరంగా ఉంటుంది. దూరప్రయాణాలు.

వృషభం: రాబడి ఆశాజనకమే. కొత్త వ్యక్తుల పరిచయం. శుభకార్యాలకు హాజరవుతారు. మీ అంచనాలు నిజమవుతాయి. బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తారు. వ్యాపారాలు ఉద్యోగాలలో చికాకులు తొలగుతాయి.



మిథునం: ఆకస్మిక ప్రయాణాలు. కొత్తగా అప్పులు చేస్తారు. కష్టపడ్డా ఫలితం కనిపించదు. అనారోగ్య సూచనలు. దేవాలయాలు సందర్శిస్తారు. వ్యాపార, ఉద్యోగాలలో గందరగోళం.

కర్కాటకం: ఉద్యోగాలు, వ్యాపారాలు లక్ష్యాలు సాధిస్తారు. గృహ, వాహనయోగాలు. కుటుంబంలో నూతనోత్సాహం. కళాకారులకు అనుకోని అవకాశాలు. దేవాలయాల సందర్శనం.

సింహం: ఆదాయం అంతగా కనిపించదు. భూవివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. కుటుంబ సమస్యలు. వ్యాపార, ఉద్యోగాల్లో ఇబ్బందులెదురవుతాయి. అనుకోని ప్రయాణాలు.

కన్య: అందరిలోనూ గౌరవం. కీలక నిర్ణయాలు తీసుకుంటారు. భూ వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. సోదరులతో విభేదాలు తొలగుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ప్రోత్సాహకరం.

తుల: చిన్ననాటి స్నేహితులను కలుసుంటారు. భూములు, వాహనాలు కొంటారు. ఆశయాలు నెరవేరతాయి. వ్యాపార, ఉద్యోగులకు అనుకూల సమయం. విందు వినోదాలు.

వృశ్చికం: కుటుంబబాధ్యతలతో ఉక్కిరిబిక్కిరి. ఆస్తి వివాదాలు. సోదరులు, సోదరీలతో కలహాలు. అప్పులు చేస్తారు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశాజనకం.

ధనుస్సు: కుటుంబసమస్యలు వేధిస్తాయి. కష్టానికి తగ్గ ఫలితం కనిపించదు. ఆస్తి వ్యవహారాలలో చికాకులు. మానసిక ఆందోళన. వ్యాపారాలు, ఉద్యోగాలలో గందరగోళ పరిస్థితి. దేవాలయ దర్శనాలు.

మకరం: రావలసిన సొమ్ము అందుతుంది. వివాదాల నుంచి బయటపడతారు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. భవిష్యత్‌పై కొత్త ఆశలు. వ్యాపార, ఉద్యోగాల్లో చిక్కులు తొలగుతాయి.

కుంభం: కొత్త కార్యక్రమాలకు శ్రీకారం. శుభవర్తమానాలు. అదనపు రాబడి. కాంట్రాక్టులు పొందుతారు. జీవిత భాగస్వామి ద్వారా ఆస్తిలాభం. వ్యాపార, ఉద్యోగాల్లో నూతనోత్సాహం.

మీనం: దూరప్రయాణాలు. రాబడి కంటే ఖర్చులు అధికం. కార్యక్రమాలు నత్తనడకన సాగుతాయి. కృషి ఫలించదు. వ్యాపారాలు ముందుకు సాగవు. ఉద్యోగాలలో మార్పులు.

– సింహంభట్ల సుబ్బారావు

తిరుమల సమాచారం



- **సుదర్శనం** : రూ.300 దర్శనం ఆగస్టు 28వ తేదీ నుంచి 18-12-2017 వరకు అందుబాటులో ఉన్నాయి.
- **రూముల బుకింగ్** : అక్టోబరు 9 నుంచి నవంబరు నెల వరకు అందుబాటులో ఉన్నాయి.
- **ఆర్జిత సేవలు** :అర్జిత సేవలు టికెట్లు సెప్టెంబరు నెలలో అందుబాటులో ఉన్నాయి. బుకింగ్ చేసుకునేవారు గుర్తింపు కార్డును తప్పనిసరిగా తీసుకురావాలి.
- **ఆర్జిత బ్రహ్మోత్సవం** : ప్రతి రోజు మధ్యాహ్నం 1.30గంటలకు-రూ.200 (ఒకరికి)
- **అష్టదళ పాద పద్మారాధన** : ప్రతి మంగళవారం ఉదయం 5.30గంటలకు-రూ.1,250 (ఒకరికి)
- **సుప్రభాతం** : ప్రతి రోజు ఉదయం 2.30గంటలకు- రూ.120 (ఒకరికి)
- **ఊంజల సేవ** : ప్రతి రోజు మధ్యాహ్నం ఒంటి గంటకు-రూ.200 (ఒకరికి)
- **వసంతోత్సవం** : ప్రతి రోజు మధ్యాహ్నం 2.30గంటలకు-రూ.300 (ఒకరికి)
- **నిజపాదదర్శనం** : ప్రతి శుక్రవారం ఉదయం 5.30గంటలకు-రూ.200 (ఒకరికి)
- **విశేషపూజ** : ప్రతి సోమవారం ఉదయం 6.30గంటలకు-రూ.600 (ఒకరికి)
- **కల్యాణం** : ప్రతి రోజు మధ్యాహ్నం 12గంటలకు-రూ.1,000 (జంటకు) తిరుమలలో వివాహం చేసుకునేవారు ముందుగా టీటీడీ ఈ-దర్శనం కౌంటర్ వద్ద నమోదు చేయించుకోవాలి. దర్శనం, గదులను 90రోజుల ముందు నుంచి జారీ చేస్తారు. ఆర్జితసేవల టికెట్లు 60 రోజుల ముందు నుంచి జారీ చేస్తారు.
- **కౌంటర్ పనిచేయు వేళలు** : ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 6 గంటల వరకు, ఫోన్ : 220172, ప్రతి మంగళవారం సెలవు.

– చిలకలపూడి (మచిలీపట్నం)

తిరుమలలో శనివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి, క్యూ వెలుపలకు వెళ్లింది.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం : గదుల వివరాలు:

ఉచిత గదులు	-ఖాళీ లేవు
రూ.50 గదులు	-ఖాళీ లేవు
రూ.100 గదులు	-ఖాళీ లేవు
రూ.500 గదులు	-ఖాళీ లేవు
సేవలు	
సహస్రదీపాలంకరణ సేవ	- ఖాళీ లేవు
వసంతోత్సవం	-ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవ్మ	-ఖాళీ లేవు

విమాన వేళలు

గన్నవరం విమానాశ్రయం నుంచి విమానాలు బయలుదేరు వేళలు

న్యూఢిల్లీకి		
ఎయిరిండియా	09.05	ప్రతిరోజు
ఎయిరిండియా	17.20	ప్రతిరోజు
ఎయిరిండియా	20.40	ప్రతిరోజు
హైదరాబాద్‌కు		
స్పైస్‌జెట్	09.35	ప్రతిరోజు
ఎయిరిండియా	12.10	బుధవారం మాత్రమే
స్పైస్‌జెట్	14.40	బుధవారం మినహా
ఎయిరిండియా	17.20	ప్రతిరోజు
స్పైస్‌జెట్	17.35	ప్రతిరోజు
ట్రూజెట్	21.55	ప్రతిరోజు
బెంగళూరుకు		
స్పైస్‌జెట్	07.45	ప్రతిరోజు
స్పైస్‌జెట్	14.00	మంగళ వారం మినహా
స్పైస్‌జెట్	20.10	ప్రతిరోజు
ఎయిరిండియా	15.50	గురు, శుక్ర, శని, ఆది
చెన్నైకు		
ట్రూజెట్	07.55	ప్రతిరోజు
స్పైస్‌జెట్	15.20	ప్రతిరోజు
స్పైస్‌జెట్	14.00	మంగళవారం మాత్రమే
విశాఖపట్నానికి		
ఎయిరిండియా	12.55	బుధవారం మినహా
ఎయిరిండియా	15.35	బుధవారం మాత్రమే
ఎయిరిండియా	19.25	గురు, శుక్ర, శని, ఆది
తిరుపతికి		
ఎయిరిండియా	09.55	బుధవారం మినహా అన్ని రోజులు

2019నాటికి 4 లక్షల పక్కా గృహాలు

పురపాలక శాఖ మంత్రి నారాయణ

జక్కంపూడికాలనీ (విజయవాడ రూరల్) : రాష్ట్రంలో 2019 నాటికి నాలుగులక్షల గృహాలను ప్రభుత్వం నిర్మించనుందని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ అన్నారు. ఆయన శనివారం నగర మేయర్ కోనేరు శ్రీధర్‌తో కలిసి జక్కంపూడి కాలనీలో పర్యటించారు. మంత్రి మాట్లాడుతూ వచ్చే 15 నెలల్లో రెండులక్షల 25వేల గృహాలను నిర్మించడానికి ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందని చెప్పారు. విజయవాడకు సమీపంలోని వేమవరంలో 250 ఎకరాల్లో 25 వేల గృహాలను ప్రభుత్వం నిర్మిస్తుందని తెలిపారు. వాటిలో ప్రస్తుతం 100 ఎకరాల్లో 12 వేల గృహాలకు సంబంధించిన నిర్మాణ పనులను వచ్చే నెలఖారు నుంచి ప్రారంభించనున్నట్టు వివరించారు. జక్కంపూడి కాలనీ జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీలో నిర్మించాల్సిన గృహాలకు కేంద్రప్రభుత్వం నిధులను మంజూరు నిలిపివేసిందని, వాటిని కూడా రాష్ట్ర ప్రభుత్వమే నిర్మిస్తుందన్నారు. కాలనీలో బ్లాకుల మధ్యలో పల్లంగా ఉండి దోమలకు కారణమవుతున్న ప్రాంతాలను మెరక చేయడానికి రూ.3 కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నట్టు చెప్పారు. కార్పొరేషన్ కమిషనర్ జె.నివాస్ , అధికారులు ఈఈ కోటేశ్వరరావు, వైద్యాధికారి రాజు పాల్గొన్నారు.



జక్కంపూడి కాలనీలో మంత్రి పి. నారాయణ, మేయర్ శ్రీధర్, కమిషనర్ నివాస్

దుర్గగుడి సమాచారం



- తెల్లవారుజామున 3 గంటలకు ఆలయం తెరుస్తారు. అంతరం అమ్మవారికి వస్త్రాలంకరణ సేవ చేస్తారు.
- 4 గంటలకు ఖడ్గమాల పూజ
- ఉదయం 6 గంటలకు యాగశాలలో నవగ్రహ హోమం
- ఉదయం 6, 10.45, 4.45 గంటలకు త్రికాలార్చన పూజలు
- 7 నుంచి 9 గంటల వరకు రుద్రహోమం
- 9 గంటలకు లక్ష కుంకుమార్చన, శ్రీచక్ర నవార్చన, శాంతి కల్యాణం, చండీహోమం
- 11 గంటలకు సౌభాగ్య ప్రదాయినీపూజ
- మధ్యాహ్నం 12 గంటలకు మహా నివేదన
- సాయంత్రం 4 గంటలకు స్వర్ణ పుష్పార్చన
- 6 గంటలకు పంచహారతులు
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేత

– ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమం)

వీఐపీ డైరీ

- రాష్ట్ర న్యాయ, యువజన సర్వీసులు, క్రీడా శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఆదివారం మచిలీపట్నంలో ఉంటారు.
- బందరు ఎంపీ కొనకళ్ల నారాయణరావు హైదరాబాద్‌లో ఉంటారు.
- జెడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనూరాధ విజయవాడలో ఉంటారు.
- కలెక్టర్ బి.లక్ష్మీకాంతం, జాయింట్ కలెక్టర్ గంధం చంద్రుడు, జాయింట్ కలెక్టర్-2 డి.మార్కండేయులు విజయవాడలో ఉంటారు.
- జెడ్పీ ఇన్‌చార్జి సీఈఓ ఎన్‌వీవీ సత్య నారాయణ మచిలీపట్నంలో ఉంటారు.

– చిలకలపూడి (మచిలీపట్నం)

చికెన్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ రైతు ధర	: 95, 103, 114
చికెన్ విత్ స్కిన్	: 184
చికెన్ విత్ స్కిన్‌లెస్	: 194

కోడి గుడ్ల ధరలు (నెక్)

రైతు ధర - 3.59

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్, నికోబార్ దీవులు, పశ్చిమ తీరప్రాంతాలు, మధ్య మహారాష్ట్ర, పశ్చిమ మధ్యప్రదేశ్, తూర్పు గుజరాత్, ఉత్తరాఖండ్, ఈశాన్య రాష్ట్రాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. వాయువ్య మైదానాలు, తూర్పు రాజస్థాన్, మధ్య, తూర్పు భారతదేశంలోని ఇతరప్రాంతాల్లో చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది.

గుంటూరు/విజయవాడ వాతావరణం

గరిష్టం కనిష్టం

28.2°/24.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	29.6	26.0
కోల్‌కతా	32.7	27.2
బెంగళూరు	28.6	20.3
ముంబై	27.8	25.6
చెన్నై	34.3	24.6

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
నెల్లూరు	34.6/28.0	కర్నూలు	29.1/23.2
చిత్తూరు	34.4/26.2	నల్లగొండ	28.6/23.4
తిరుపతి	34.4/26.2	గుంటూరు	28.2/24.0
అనంతపురం	33.8/24.7	కాకినాడ	27.5/24.7
శ్రీకాకుళం	32.5/25.5	ఖమ్మం	27.0/19.4
విజయనగరం	32.5/25.5	కరీంనగర్	26.2/23.3
కడప	31.2/24.5	వరంగల్	26.1/24.0
ఒంగోలు	29.8/24.9	నిజామాబాద్	26.0/23.5
ఏలూరు	29.8/24.6	మహబూబ్‌నగర్	26.0/22.5
రాజమండ్రి	29.8/24.6	ఆదిలాబాద్	26.0/21.3
తాడేపల్లిగూడెం	29.8/24.6	హైదరాబాద్	25.7/21.9
విశాఖపట్నం	29.3/26.0	రంగారెడ్డి	25.7/21.1
విజయవాడ	29.1/24.1	మెదక్	25.4/21.5

బుల్లితెర

W

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30	సత్యవాక్యం
ఉ.07.00	న్యూస్ 360
ఉ.07.30	కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00	రీజనల్ న్యూస్
ఉ.09.30	జ్యాక్ బాక్స్
ఉ.10.00	సాక్షి న్యూస్
ఉ.10.30	భవిత
ఉ.11.30	సదరన్ స్పైస్
మ.02.30	కెరీర్ ప్లస్
సా.04.30	కొత్త ప్రపంచం
సా.05.00	స్పీడ్ న్యూస్
సా.05.30	జనపథం
రా.07.30	స్టార్ స్టార్ సూపర్ స్టార్
రా.08.00	మనసులో మాట
రా.09.00	న్యూస్ 360
రా.10.30	సదరన్ స్పైస్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 మాధవయ్యగారి మనవడు
ఉ.09.30 సరోజ
మ.12.00 మేడమ్
సా.06.00 విజయేంద్ర వర్మ
రా.09.00 లంకేశ్వరి



మూవీస్ నౌ
ఉ.08.30 సిండ్రెల్లా
ఉ.10.35 టాయ్ స్టోరీ
మ.03.05 బిగ్ హీరో 6
సా.07.15 మోడరన్ టైమ్స్
రా.09.00 యాంట్-మ్యాన్



హెచ్‌బీవో
ఉ.06.00 ఆల్మోస్ట్ హీరోస్
ఉ.09.49 కుంగ్‌ఫు పాండా
మ.01.21 13 అవర్స్
సా.06.17 ద డార్క్ నైట్
రా.09.00 పాన్



స్టార్ మూవీస్
ఉ.06.15 బ్యాటిల్ ఎర్త్
ఉ.09.45 ద ఇంక్రెడిబుల్స్
మ.01.57 మేజ్ రన్నర్
సా.04.36 హోమ్ అలోన్ 3
సా.06.51 కుంగ్‌ఫు హ్యాసిల్



మా మూవీస్
ఉ.07.00 బిగ్‌బాస్ మారథాన్
మ.12.00 రాజుగారి గది
మ.03.00 ప్రేమిస్తే
సా.05.00 యమదొంగ
రా.10.30 తీన్‌మార్



జీ సినిమా
ఉ.07.59 ఫైటర్ నం.1
ఉ.10.21 ఏ ఫ్లయింగ్ జాట్
మ.01.37 హమ్ ఆప్‌కే హై కౌన్
సా.06.05 ఎంటర్‌టైన్‌మెంట్
రా.09.00 సింగ్ ఈజ్ బ్లింగ్

కొండల కన్నీటి ధార!

- అక్రమార్కుల దెబ్బకు పిండవుతున్న కొండలు
- యథేచ్ఛగా ప్రకృతి సంపద దోపిడీ
- రాత్రి వేళల్లో సాగుతున్న గ్రావెల్ తవ్వకాలు
- అధికారుల అండదండలతో రెచ్చిపోతున్న అక్రమార్కులు



అడ్డూఅదుపు లేని తవ్వకాలతో కరిగిపోయిన కొండ

నందిగామ : పట్టణానికి దూరంగా, ప్రశాంతంగా కనిపించే ఆ ప్రాంతం.. రాత్రి వేళ మాత్రం రణగొణ ధ్వనులతో నిండిపోతోంది.. ఈ ప్రాంతానికి ప్రకృతి అందాలు అద్దిన పల్లగిరి కొండను అక్రమార్కులు తొలిచేస్తున్నారు. అధికారులు కూడా తమవంతు సాయమందిస్తూ అక్రమ తవ్వకాలను ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలు వినిపిసున్నాయి. దీంతో అత్యంత విలువైన ప్రజా సంపద అక్రమార్కుల జేబుల్లోకి వెళ్తోంది. పట్టణ శివారుల్లోని పల్లగిరి, రాఘవాపురం కొండలు అక్రమ మైనింగ్ వ్యాపారులకు వరంగా మారాయి. ఒక సర్వే నంబరులో తవ్వకాలకు అనుమతించామని మైనింగ్ అధికారులు చెబుతుండగా, వేరే ప్రాంతంలో తవ్వకాలు జరుగుతుండటం గమనార్హం.

చీకటి పడితే చాలు..

అక్రమ మైనింగ్ వ్యాపారులు రాత్రి సమయాన్ని అనుకూలంగా మలచుకున్నారు. జన సంచారం పలుచబడినప్పటి నుంచి గ్రావెల్ మాఫియా కార్యకలాపాలు ప్రారంభమవుతాయి. ఇళ్ల నిర్మాణాలు, స్థలాలు చదును చేసుకునేందుకు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు గ్రావెల్ వాడకం సర్వసాధారణం. దీంతో సదరు అక్రమార్కులు వ్యాపారం మూడు జేసీబీలు, ఆరు ట్రాక్టర్లుగా వర్ధిల్లుతోంది. అడిగే నాధుడు లేడు.. అధికారుల నిఘా అంతకన్నా లేదు. అనుమతులు ఉన్నాయా? అని ప్రశ్నించే వారే కనిపించరు. అధిక మొత్తంలో గ్రావెల్ అవసరమైన వారికి ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్న మొత్తం సరిపోకపోతే కొందరు వ్యాపారులు ఒకడుగు ముందుకు వేసి టిప్పర్ల ద్వారా సైతం గ్రావెల్ తరలిస్తున్నారు.

తెలివిగా వ్యవహరిస్తున్న అధికారులు

ప్రజా సంపదను పరిరక్షించాల్సిన అధికారులు అక్రమార్కులతో చేయి కలిపి గ్రావెల్ అక్రమ రవాణాకు పూర్తిగా సహకరిస్తున్నారన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. వరుసగా రెండు రోజులు సెలవులు వచ్చే సందర్భాల్లో అక్రమ వ్యాపారులకు ఉప్పందించి, గ్రావెల్ రవాణాకు సహకరిస్తున్నట్లు సమాచారం. దీంతో అక్రమార్కులు కొండలను కొల్లగొడుతూ ప్రకృతి సంపదను డబ్బు రూపంలోకి మార్చేసుకుంటున్నారు. కనీసం ఉన్నతాధికారులైనా కలుగజేసుకొని ప్రకృతి సంపదను పరిరక్షించాలని పలువురు మేధావులు కోరుతున్నారు.

ఒకే వేబిల్లుపై అనేక ట్రిప్పులు

పగటి వేళ సైతం అనధికారికంగా గ్రావెల్ తవ్వకాలు సాగిస్తున్నారు. ఒకే వే బిల్లుపై రోజు మొత్తంలో దాదాపు 20 నుంచి 30 ట్రిప్పుల వరకు గ్రావెల్‌ను తరలిస్తున్నారు. నిజానికి ఒక వే బిల్లు ఒక్కసారికి మాత్రమే ఉపయోగపడుతుంది. అయితే ముందుగానే మైనింగ్ శాఖాధికారుల నుంచి 50 వరకు వేబిల్లులు తీసుకుంటారు. ఇక వీటితోనే వందల ట్రిప్పులు గ్రావెల్ తరలించడం పరిపాటిగా మారింది.

కరుగుతున్న కొండలు

నందిగామ పట్టణం నుంచి మధిర వెళ్లే రహదారిలో పట్టణ శివార్లలో రహదారికి ఇరువైపులా మున్నేటి తీరంలో ఉండే పల్లగిరి, రాఘవాపురం కొండలు ప్రకృతి అందాలకు నిలయంగా దర్శనమిస్తుంటాయి. పల్లగిరి కొండను ఈ ప్రాంత ప్రజల సమైక్యత శిఖరం అని కూడా పిలుచుకుంటారు. పలు హిందూ దేవాలయాలు, చర్చిలతో పాటు ఓ దర్గా కూడా ఈ కొండపై ఉంది. కొండపైగల శిలువగిరి పుణ్య క్షేత్రాన్ని ఆనుకొని తవ్వకాలు జరుపుతుండటంతో క్రైస్తవ సోదరులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రకృతి ప్రేమికులు నిత్యం పల్లగిరి కొండపై కొద్దిసేపు సేద తీరి ప్రకృతి రమణీయతను ఆస్వాదిస్తుంటారు. అక్రమ మైనింగ్ పుణ్యమాని ఈ కొండ ఇప్పటికే కొద్దిమేర రూపు కోల్పోయింది.

ఒకచోట అనుమతి.. మరోచోట తవ్వకాలు

గ్రావెల్ అక్రమ తవ్వకాలపై మైనింగ్ శాఖ డీఈ వై.సత్తిబాబును వివరణ కోరగా సర్వే నంబరు 21/6లో గ్రావెల్ తవ్వకాలకు ఓ వ్యాపారికి అనుమతులు మంజూరు చేసినట్లు చెప్పారు. అయితే, సదరు వ్యాపారి తనకు కేటాయించిన నంబరులో కాకుండా వేరే ప్రాంతంలో యథేచ్ఛగా తవ్వకాలు సాగిస్తుండటం గమనార్హం. ఈ విషయం తెలిసి కూడా అధికారులు కుంటి సాకులు చెబుతున్నారన్న వాదన బలంగా వినిపిస్తోంది.

మూల్యాంకనాన్ని సక్రమంగా నిర్వహించాలి

ఎస్‌ఎఫ్‌ఐ తూర్పు కృష్ణా జిల్లా కార్యదర్శి ఎం.మహేష్



వీసీకి వినతిపత్రం అందజేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

చిలకలపూడి (మచిలీపట్నం) : కృష్ణా విశ్వవిద్యాలయం పరిధిలో జరిగిన డిగ్రీ, పోస్ట్‌గ్రాడ్యుయేషన్ పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనాన్ని సక్రమంగా నిర్వహించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) తూర్పు కృష్ణా జిల్లా కార్యదర్శి ఎం.మహేష్ డిమాండ్ చేశారు. కృష్ణా యూనివర్సిటీ ప్రాంగణం వద్ద శనివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ మూల్యాంకనం సక్రమంగా నిర్వహించకపోవటంతో ఫలితాల్లో లోపం జరుగుతోందన్నారు. యూనివర్సిటీ పరిధిలో విద్యార్థుల సమస్యల పరిష్కారానికి డయల్ యువర్ వీసీ కార్యక్రమాన్ని ప్రారంభించాలని కోరారు. విశ్వవిద్యాలయ నూతన భవనాలను త్వరలో ప్రారంభించాలని, ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు ఒరిజినల్ సర్టిఫికెట్లను సకాలంలో ఇవ్వాలన్నారు. పరీక్ష ఫీజులను తగ్గించా లని, రీవాల్యుయేషన్ ఫీజులు చెల్లించకుండా పేద విద్యార్థులకు అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఎస్.నూర్‌మొహమ్మద్, ఎన్.సోమేశ్వరరావు, పి.ప్రవీణ్, నాగబాబు తదితరులు పాల్గొన్నారు. అనంతరం యూనివర్సిటీ వీసీ సుంకరి రామకృష్ణారావుకు వినతిపత్రం అందజేశారు.

ఎయిర్‌ఫోర్స్ ఉద్యోగాల ఎంపికకు సెలక్షన్ ట్రయల్స్



ఎయిర్‌ఫోర్స్ ఉద్యోగాల సెలక్షన్ ట్రయల్స్‌కు హాజరైన విద్యార్థులు

విజయవాడ స్పోర్ట్స్ : డిపార్ట్‌మెంట్ ఆఫ్ యూత్ సర్వీసెస్ (స్టెప్-క్రిషి) విజయవాడ ఆధ్వర్యంలో ఎయిర్‌ఫోర్స్ డిపార్ట్‌మెంట్ సెక్యూరిటీ వింగ్‌లో ఉద్యోగ ప్రవేశాలకు స్థానిక ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ప్రాథమిక ఎంపికలు నిర్వహించారు. కేబీఎన్ కళాశాల నుంచి 285 మంది పాల్గొనగా, 110 మందిని ఎంపిక చేసినట్లు యూత్ సర్వీసెస్ మేనేజర్ కె.రామచంద్రరావు తెలిపారు. వీరికి 20 రోజుల పాటు కేబీఎన్ కళాశాలలో రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగులతో థియరీ క్లాసులు నిర్వహిస్తామన్నారు. ఇంతకు ముందు ఎస్ఆర్ఆర్ కళాశాల నుంచి 25 మందిని, ఆంధ్ర లయోల కళాశాల నుంచి 50 మందిని ఎంపిక చేసినట్లు చెప్పారు. రెసిడెన్షియల్ సెలక్షన్స్‌ను కేతనకొండలోని సీబీఆర్ స్పోర్ట్స్ అకాడమీలో నిర్వహించగా, 380 మందికి 218 మంది ఎంపికయ్యారని, వారికి వారం రోజులుగా తరగతులు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. శనివారం నిర్వహించిన ఈ సెలక్షన్ ట్రయల్స్‌కు వర్షంతో సరైన ఏర్పాట్లు చేయలేదు. ఈవెంట్‌లో పరిగెత్తిన ఒక అభ్యర్థి కాలిలో గాజుపెంకు గుచ్చుకోవడంతో 108లో ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించారు. మంచినీటి సౌకర్యం కూడా ఏర్పాటు చేయకపోవడంతో అభ్యర్థులు అసౌకర్యానికి గురయ్యారు.

ప్రయాణికులకు సదుపాయాల కల్పనకు చర్యలు



రెస్టారెంట్‌ను ప్రారంభిస్తున్న మంత్రి కామినేని శ్రీనివాస్

విమానాశ్రయం (గన్నవరం) : అంతర్జాతీయ విమానాశ్రయ హోదా పొందిన గన్నవరం ఎయిర్‌పోర్టులో ప్రయాణికులకు అవసరమైన సదుపాయాలను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ తెలిపారు. విమానాశ్రయంలోని నూతన టెర్మినల్ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన చిగురుపాటిస్ రెస్టారెంట్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. ఎంపీ గోకరాజు గంగరాజుతో కలిసి పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ ఈ ఎయిర్‌పోర్టు నుంచి త్వరలో ఇంటర్నేషనల్ విమానాలు నడిపేందుకు ప్రభుత్వం సంప్రదింపులు జరుపుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి, గన్నవరం సర్పంచి నీలం ప్రవీణ్‌కుమార్, ఎయిర్‌పోర్టు ఏసీపీలు రాజీవ్‌కుమార్, శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యులు నెరుసు శ్రీనివాసరావు, బీజేపీ నాయకులు శేషుమాధవి తదితరులు పాల్గొన్నారు.

రాతి క్వారీల్లో మైన్స్ సేఫ్టీ కమిటీ తనిఖీలు

- క్వారీల్లో వెలుగులోకి వస్తున్న అక్రమాలు
- డైరెక్టర్ మైన్స్ సేఫ్టీ అధికారి విజయకుమార్



క్వారీలో విచారణ చేస్తున్న డైరెక్టర్ మైన్స్ సేఫ్టీ అధికారి విజయకుమార్ బృందం

పరిటాల (కంచికచర్ల) : కంచికచర్ల మండలం పరిటాల శివారు దొనబండ రాతి క్వారీల్లో జాతీయ గనుల శాఖ పరిరక్షణ కమిటీ బృందం రెండో రోజు శనివారం కూడా తనిఖీలు నిర్వహించింది. క్వారీల్లో అనేక అవకతవకలు వెలుగు చూశాయి. గ్రామానికి చెందిన మాగంటి వినయభూషణరావు, నెమలపురి అమ్మారావు (గాంధీ), మార్త శ్రీనివాసరావు, మాగంటి వెంకటరామారావు, చింతా రవీంద్రనాథ్‌తో పాటు పలువురు మాట్లాడుతూ బ్లాస్టింగ్‌ల వల్ల ఇళ్ల గోడలు బీటలు వారాయని, పచ్చని పంట పొలాలు దెబ్బతింటున్నాయని, పొలాల్లో పనిచేసే కూలీలపై రాళ్లు పడి గాయాలపాలవుతున్నారని తనిఖీ అధికారులకు తెలియజేశారు.

ముందుగా నోటీస్ బోర్డులో పెట్టకుండా, ఎవరికీ తెలియకుండా రాళ్లను బ్లాస్టింగ్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వే నంబర్ 801లో 1248 ఎకరాల్లో రాతి క్వారీలు ఉన్నాయని, వాటిలో ప్రభుత్వ అనుమతులు లేకుండా ఎన్నో నడుస్తున్నాయని, అధికార పార్టీకి చెందిన నాయకుల క్వారీలే ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. ఇష్టానుసారంగా బ్లాస్టింగ్‌లపై నందిగామ మైన్స్ శాఖ ఏడీకి తెలియజేసినా పట్టించుకోవటంలేదన్నారు. అనంతరం గనుల శాఖ సేఫ్టీ సంచాలకుడు విజయకుమార్ మాట్లాడుతూ క్వారీల్లో అవకతవకలు జరుగుతున్నాయని విచారణలో తేలిందని వెల్లడించారు. ఉన్నతాధికారులకు నివేదిక అందజేయటం జరుగుతుందన్నారు. తనిఖీలు చేసిన వారిలో మైన్స్ సేఫ్టీ డెప్యూటీ డైరెక్టర్‌లు ఎ.రాంబాబు, ముఖేష్‌కుమార్ సిన్హా, సీనియర్ సర్వేయర్ శ్రీనివాసశర్మ, నందిగామ మైనింగ్ సర్వేయర్ శ్రీధర్, అసిస్టెంట్ జియాలసిస్టు వెంకటేశ్వరరావు, ఆర్ఐ నాగుల్‌మీరా, సర్వేయర్ భాను పాల్గొన్నారు.

సమష్టి కృషితోనే ఆర్టీసీ ప్రగతిపథం

ఈడీ వెంకటేశ్వరరావు

ఉయ్యూరు (పెనమలూరు) : సమష్టి కృషితో ఆర్టీసీని ప్రగతిపథంలో నడిపి నష్టాల నుంచి గట్టెక్కించాలని ఈడీ కె.వెంకటేశ్వరరావు కోరారు. ఆర్టీసీ డిపోను శనివారం ఆయన సందర్శించారు. కార్మికులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఈడీ మాట్లాడుతూ ఉయ్యూరు డిపో రూ.1.76 కోట్ల నష్టాల్లో ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ వంద కోట్ల నష్టాల్లో ఉందన్నారు. ఆర్టీసీ సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత కార్మికులందరిపైనా ఉందని చెప్పారు. ప్రయాణికుల ఆదరణ పెంచుకుని ఉయ్యూరు డిపోను నష్టాల నుంచి బయటపడేసి లాభాల్లోకి తీసుకెళ్లేలా కష్టపడి పనిచేయాలని కోరారు. సమావేశంలో డెప్యూటీ సీఎంఈ జీవన్, డిపో మేనేజర్ రత్నకుమార్ పాల్గొన్నారు.

కృష్ణాజిల్లా | ఆదివారం | ఆగస్టు | 20 | 2017 సాక్షి

ఎన్‌డీఆర్‌ఎఫ్ భూముల పరిశీలన



ఎన్‌డీఆర్‌ఎఫ్ ప్రాంతాన్ని సందర్శించిన కమిషనర్ ప్రవీణ్ ప్రకాష్

కొండపావులూరు(గన్నవరం రూరల్): మండలంలోని కొండపావులూరు సర్వే నంబర్ 6లో ఎన్‌డీఆర్‌ఎఫ్ పదో బెటాలియన్ భవన నిర్మాణాల పరిస్థితిని పరిశీలించేందుకు ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్ ప్రవీణ్ ప్రకాష్ శనివారం విచ్చేశారు. ఈ భూముల్లో ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బందికి భవనాలు నిర్మించాల్సి ఉంది. దీని కోసం 50 ఎకరాలు ప్రభుత్వం కేటాయించింది. రూ.75 కోట్లతో సిబ్బందికి అవసరమైన సదుపాయాలతో నిర్మాణాలు చేసేందుకు ప్రతిపాదనలు రూపొందించింది. ఈ మేరకు భవన నిర్మాణాలకు సంబంధించి ఎన్‌డీఆర్‌ఎఫ్ అధికారులతో ప్రవీణ్‌ప్రకాష్ మాట్లాడారు. కమాండెంట్ జాహెద్ ఖాన్, సెకండ్ కమాండెంట్ లవకుమార్, నూజివీడు ఆర్డీవో చెరుకూరి రంగయ్య, ఇన్‌చార్జి తహసీల్దారు ముత్యాల శ్రీనివాస్, సర్వేయర్ విజయవర్మ, వీఆర్‌వోలు సునీల్, నవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘంటసాల బౌద్ధస్థూపంలో సహజత్వం

పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు ఎస్పీ గైక్వాండ్



పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు ఎస్పీ గైక్వాండ్‌కు బుద్ధుని చిత్రపటం అందిస్తున్న రామకృష్ణ

ఘంటసాల: మధ్యప్రదేశ్‌లోని సాంచిలో తర్వాత ఘంటసాలలో ఉన్న బౌద్ధస్థూపంలో సహజత్వం ఉట్టిపడుతుందని ముంబయ్‌కు చెందిన పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ ఎస్పీ గైక్వాండ్ అన్నారు. ఘంటసాలలోని బౌద్ధ స్థూపాన్ని, బౌద్ధ మ్యూజియాన్ని శుక్రవారం రాత్రి ఆయన సందర్శించారు. గైక్వాండ్ మాట్లాడుతూ మ్యూజియంలోని బుద్ధుని జాతక కథల శిల్పాలు అజంతా గుహల్లో మాదిరిగా ఉన్నాయన్నారు. పర్యాటకులకు అర్థమయ్యే రీతిలో ప్రధాన కూడళ్ల వద్ద స్థూపం, మ్యూజియం రూట్‌మ్యాప్ బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. 1945లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ముంబయిలో స్థాపించిన పీపుల్స్ ఫౌండేషన్ ద్వారా ప్రచారం కల్పిస్తున్నామని, రాష్ట్రంలో ఉన్న బౌద్ధ స్థూపాలను పరిశీలించడానికి ఏడుగురు బృందంగా వచ్చినట్లు గైక్వాండ్ వివరించారు. ముంబయ్ నుండి వచ్చిన డాక్టర్ ఎస్పీ గైక్వాండ్ బృందానికి జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ గొర్రెపాటి రామకృష్ణ స్వాగతం పలికి గౌతమబుద్ధుని చిత్రపటం అందించారు. కార్యక్రమంలో బంతిజే ఉపగుప్తా మహదీర, అశోక్ నౌసాగర్, లక్ష్మణ్‌గర్గే, డీడీ బలేరావు, యశ్వంత్ గర్గే పాల్గొన్నారు.

బుద్ధ జయంతికి పూర్తి చేస్తాం: కలెక్టర్



విజయవాడ: ఘంటశాలలో నిర్మించనున్న బౌద్ధ ప్రాజెక్టు నమూనాను విజయవాడలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ ఇతర అధికారులతో కలిసి విడుదల చేశారు. బుద్ధుని ప్రతిమను రెండు అంతస్తుల భవనంపై ప్రత్యేక ఫిల్లర్లతో నిర్మించనున్నామన్నారు. వచ్చే ఏడాది బుద్ధ జయంతి నాటికి పనులు పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ గంధం చంద్రుడు, పర్యాటక శాఖ కార్యనిర్వాహక సంచాలకులు మల్లికార్జునరావు, జేసీ –2 మార్కండేయులు, డీఆర్వో ఎం. వేణుగోపాలరెడ్డి, ఆర్డీవోలు హరీష్, సాయిబాబు, సి.హెచ్.రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

మల్లె గుండెల్లో గుబులు



తోటలను తొలగించేందుకు వచ్చిన పొక్లెయిన్లు

మంగళగిరి : నియోజకవర్గంలోని మంగళగిరి, తాడేపల్లి మండలాల్లో గల రాజధాని గ్రామాల్లో భూసమీకరణ ఎంత అవస్థలు పెట్టిందో ఇప్పుడు భూముల చదును అంతకంటే ఆందోళన కలిగిస్తూ ప్రాణాలు తీస్తోంది. మండలంలోని కురగల్లులో కౌలు భూములలోని మల్లె తోటలను అధికారులు తొలగిస్తే అప్పు ఎలా తీర్చాలోనని ఆందోళనతో రైతు ఆత్మహత్యకు పాల్పడ్డాడనే విషయం తెలిసిన చుట్టుపక్కల రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కూలీలు భయపడుతున్నారు. రాజధానికి తీసుకున్న భూములన్నింటిలో నిర్మాణాలు పూర్తయిన తర్వాతే పూలతోటలు తొలగిస్తామని అప్పట్లో మంత్రులు, అధికార పార్టీ నేతలు చెప్పారు. ఇప్పుడేమో వారానికోసారి తోటల దగ్గరకు పొక్లెయిన్లతో వచ్చి ఆందోళనకు గురి చేస్తున్నారని వాపోతున్నారు. వాస్తవానికి మండలంలోని పూల తోటలు అధికంగా పండే నిడమర్రు, కురగల్లు, బేతపూడి గ్రామాలు తొలి నుంచి భూసమీకరణను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. మూడు గ్రామాల్లో సుమారు 1600 ఎకరాలలో మల్లె తోటలు సాగవుతున్నాయి. నిడమర్రు గ్రామంలో ఇప్పటికి 800 ఎకరాలకుపైగా సమీకరణకు ఇవ్వకుండా రైతులు సాగు చేస్తున్నారు. ఇక బేతపూడి, కురగల్లు గ్రామాల్లోనూ రెండు వందల ఎకరాలకుపైగా సమీకరణకు ఇవ్వని పూల తోటలున్నాయి.

- ప్రాణాలు తీస్తున్న రాజధాని భూసమీకరణ
- పొక్లెయిన్లతో పచ్చని పంటల తొలగింపునకు యత్నం
- తీవ్రంగా వ్యతిరేకిస్తున్న రైతులు
- పదే పదే పంటపై దాడి
- ఆత్మహత్యలకు పాల్పడుతున్న అన్నదాతలు



పూలను కోస్తున్న కూలీలు

అన్నీ కల్లబొల్లి మాటలే..

అయితే మంత్రులు, అధికార పార్టీ నేతలు, అధికారుల మాటలు విని కొందరు రైతులు సమీకరణకు ఇచ్చారు. అందులో సుమారు మూడు వందలకు ఎకరాలకుపైగా కౌలు రైతులు సాగు చేస్తున్నారు. మల్లెతోటకు ఏడాదికి రూ. లక్ష వంతున కౌలు చెల్లిస్తున్నారు. ఆయా మల్లె తోటలపై రైతు, కౌలు రైతు, కూలీలు వెరసి నాలుగు వేల మంది ఆధారపడి జీవిస్తున్నారు. మల్లె తోట ఒకసారి మొక్క నాటితే పది నుంచి పదిహేనేళ్ల వరకు సాగవుతుంది. ఈ నేపథ్యంలో కౌలు రైతులు దీర్ఘకాలం సాగు కోసం కౌలుకు తీసుకుని ఎకరాకు రూ. 2 లక్షలకుపైగా పెట్టుబడి పెడతారు. ఇప్పుడు అర్ధంతరంగా పూలతోటలను తొలగిస్తే ఎలా జీవిస్తామని ప్రశ్నిస్తున్నారు. దీంతో పూల తోటల తొలగింపును అడ్డుకుంటున్నారు. అనేక గ్రామాల్లోని భూముల్లో పిచ్చిమొక్కలు మొలిచి ఉన్నాయని, ముందుగా వాటిని తొలగించాలని రైతులు సీఆర్‌డీఏ డిప్యూటీ కలెక్టర్లను కలిసి విన్నవించారు. అధికారులు ఇవేమీ పట్టించుకోకుండా పచ్చని తోటలను తొలగించేందుకు ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తే ఆత్మహత్యలే శరణ్యమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఏం పని చేసుకోవాలి



మాకు వ్యవసాయం తప్ప మరో పని రాదు. రాజధానికి భూములు తీసుకునే సమయంలో పింఛన్లు ఇస్తామని, పూలతోటలు జోలికి అప్పుడే రాబోమని హామీలిచ్చారు. ఇప్పుడు అర్ధంతరంగా తోటలను తొలగిస్తే ఎలా బతకాలి. మాకు ప్రత్యామ్నాయం చూపిన తర్వాతే తోటల్లోకి రావాలి. బలవంతగా తోటలను తొలగిస్తే ఆత్మహత్యలే శరణ్యం.

– కె. మల్లేశ్వరి, కూలీ

పంటలు చదును చేస్తే ఊరుకోం



రాజధాని పేరుతో తీసుకున్న భూములన్నీ ఖాళీగా ఉండడంతో పిచ్చి మొక్కలు పెరిగిపోయి అడవులను తలపిస్తున్నాయి. తీసుకున్న భూములన్నింటిలో ఎంత వరకు నిర్మించారు. తమ నోటికాడ ముద్దను లాగాల్సిన అగత్యమేమిటి. పూలతోటలలో వచ్చే కూలీతోనే ఎన్నో కుటుంబాలు బుతుకుతున్నాయి. పూలతోటలను ధ్వంసం చేసేందుకు అంగీకరించే ప్రసక్తే లేదు.

– కె. గోపమ్మ కూలీ

ఆంధ్రుల సమగ్ర చరిత్రకు గ్రామాలే పునాదులు

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): ఆంధ్రుల సమగ్ర రచనకు గ్రామాల చరిత్రే పునాదులని శాసనసభ డెప్యూటీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శనివారం జమ్మిచెట్టు సెంటర్ సమీపంలో ది కల్చరల్ సెంటర్ ఆఫ్ విజయవాడ అండ్ అమరావతిలో 'జలదంకి చెన్నకేశవ దేవాలయం చరిత్ర–శాసనాలు' పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో పుస్తక రచయిత, కల్చరల్ సెంటర్ సీఈవో డాక్టర్ ఈమని శివ నాగిరెడ్డితో పాటుగా మానసిక వైద్య నిపుణుడు ఇండ్ల రామసుబ్బారెడ్డి, శ్రీచెన్నకేశవ భక్త మండలి ట్రస్ట్ చైర్మన్ ఎం.రంగయ్య, ఉపాధ్యక్షుడు డి.బ్రహ్మారెడ్డి, ఆంధ్రా ఆర్ట్స్ అకాడమీ కార్యదర్శి నారాయణ, లయోల కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సాంబశివరావు, అధ్యాపకులు మువ్వా శ్రీనివాస రెడ్డి, వల్లభరావు పాల్గొన్నారు.

- శాసనసభ డెప్యూటీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్
- జలదంకి చెన్నకేశవ దేవాలయం చరిత్ర శాసనాలు పుస్తకావిష్కరణ



పుస్తకాన్ని ఆవిష్కరించిన శాసనసభ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, నాగిరెడ్డి తదితరులు

బుద్ధవిహార ప్రాజెక్టు నమూనా చిత్రపటం ఆవిష్కరణ

జిల్లాలోని ఘంటశాలలో రూ.1.50 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన బుద్ధ విహార ప్రాజెక్టు నమూనా చిత్రపటాన్ని శాసనసభ డెప్యూటీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్ శనివారం ది కల్చరల్ సెంటర్ ఆఫ్ విజయవాడ అండ్ అమరావతిలో ఆవిష్కరించారు. ఘంటసాల గ్రామానికి చెందిన ఎన్నారై రంగనాథబాబు స్థాపించిన గొర్రెపాటి ఉదయ భాస్కరమ్మ, వెంకట్రాయుడు ట్రస్ట్ తరపున ఈ ప్రాజెక్టుకు రెండున్నర ఎకరాల స్థలాన్ని ఉచితంగా ఇచ్చారని ప్రాజెక్టు రూపశిల్పి రేగుళ్ల మల్లికార్జునరావు తెలిపారు. 100 అడుగుల పొడవు, 30 అడుగుల వెడల్పు, 60 అడుగుల ఎత్తులో ఈ ప్రాజెక్టు నిర్మాణ పనులు వచ్చే వారం ప్రారంభమవుతాయని ఆయన వెల్లడించారు.

నగరంలో 'రేపటి తరం' చిత్ర నిర్మాణం



చిత్రానికి సంబంధించిన పెళ్లి సన్నివేశం

పూర్ణానందంపేట (విజయవాడ పశ్చిమం) : రంగస్థల నటీనటులతో ఎల్ఎం పిక్చర్స్ రూపొందిస్తున్న 'రేపటి తరం' చిత్ర నిర్మాణ కార్యక్రమం శనివారం పెజ్జోనిపేటలోని లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానంలో జరిగింది. ఈ చిత్రానికి సంబంధించి హీరో, హీరోయిన్ రాజశేఖర్‌రెడ్డి, సుమణశ్రీ శర్మపై వివాహ సన్నివేశాలను చిత్రీకరించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో సినిమాకు రచన, దర్శకత్వం వహిస్తున్న ఈఎస్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ లైంగిక దాడి జరిగిన తరువాత మహిళ పడే వేదనను తెలుపుతూ కథను రూపొందించటం జరిగిందన్నారు. గతంలో 'రేపల్లె.. మా పల్లె' చిత్రాన్ని నిర్మించామని, ఇది తమ బ్యానర్‌లో రెండో చిత్రమని వివరించారు. ఈ సినిమాలో రాష్ట్రంలోని 13 జిల్లాలకు చెందిన రంగస్థల నటీనటులు నటిస్తున్నట్లు చెప్పారు. ఈ ఏడాది మే 11న ప్రారంభమైన ఈ చిత్రం ఇప్పటి వరకు రెండు షెడ్యూళ్లు పూర్తిచేసుకుందన్నారు. చిత్రాన్ని వచ్చే ఏడాది మార్చి నెలలో విడుదల చేయాలని నిర్ణయించినట్లు వివరించారు. విజయవాడ నగరంలోని పలు ప్రాంతాల్లో ఈ చిత్ర నిర్మాణ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ చిత్రానికి అన్ని వర్గాల నుంచి ఆదరణ లభిస్తుందని భావిస్తున్నట్లు తెలిపారు.

ప్రతి గ్రామంలో చెత్త నుంచి సంపద సృష్టించాలి

జాయింట్ కమిషనర్ బాలసుబ్రహ్మణ్యం



కేంద్రాన్ని పరిశీలిస్తున్న జాయింట్ కమిషనర్ బాలసుబ్రహ్మణ్యం

మొవ్వ (కూచిపూడి) : ప్రతి గ్రామంలో చెత్త నుంచి సంపదను సృష్టించడమే కాకుండా వానపాముల అమ్మకాల ద్వారా అదనపు ఆదాయం పొందాలని పీఆర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ జాయింట్ కమిషనర్ జి.బాలసుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. శనివారం మొవ్వలోని ఘన వ్యర్థ పదార్థాల సేకరణ కేంద్రంలో నిర్వహించిన చల్లపల్లి మండలం ప్రజాప్రతినిధులు, కార్యదర్శుల అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొవ్వ ఘన వ్యర్థపదార్థాల నిర్వహణ కేంద్రాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన ఘన, వ్యర్థపదార్థాల నిర్వహణ కేంద్రం షెడ్ల నిర్మాణానికి రూ.4 నుంచి రూ.10 లక్షల వరకు ఎన్ఆర్ఈజీఎస్ నిధులు సమకూరుస్తామని తెలిపారు. రాష్ట్రంలో 13 వందల పంచాయతీల్లో ఇప్పటికే 400 యూనిట్లు ప్రారంభమయ్యాయని, మరో 2 వేల యూనిట్ల నిర్మాణంలో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఏపీడీ పి.హేమంతకుమారి, ఫీల్డ్ ట్రైనింగ్ కో–ఆర్డినేటర్ జి.కృష్ణకుమారి, ఎంపీడీవో వి.ఆనందరావు, ఏపీవో పి.రామ్మోహనరావు, రిసోర్స్‌పర్సన్ మార్కండేయులు, ఈవోపీఆర్‌డీ జి.రామ్మోహనరావు, ఈవో జె.రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నాలుగో రోజు సమ్మె విజయవంతం

వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమం) : ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో జరుగుతున్న గ్రామీణ తపాలా ఉద్యోగుల నిరవధిక సమ్మె నాలుగో రోజు విజయవంతమైందని యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు డి.రఘుబాబు ఒక ప్రకటనలో తెలిపారు. తపాలా ఉద్యోగులు కోసం నియమించిన కమలేష్‌చంద్ర కమిటీ సూచనలను అమలు చేయలని అనేక నిరసనలు చేపట్టినా ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. ఆ క్రమంలో తప్పనిసరి పరిస్థితుల్లో తమ సంఘం నిరవధిక సమ్మె చేపట్టాల్సి వచ్చిందని తెలిపారు. దేశవ్యాపితంగా 70 శాతం సమ్మె విజయవంతంగా జరుగుతోందని తెలిపారు. రానున్న కాలంలో సమ్మెను మరింత తీవ్రతరం చేయటానికి సన్నాహాలు చేస్తున్నామని పేర్కొన్నారు. కృష్ణా జిల్లాలోని పలు ప్రాంతాల్లో నిరసన కార్యక్రమాలను చేపట్టినట్లు వివరించారు.

మెట్రో ముచ్చట..

సర్వేలే ఇచ్చట!

- డీఎంఆర్‌సీ డీపీఆర్‌ను పక్కన పెట్టిన అధికారులు
- మెట్రో ప్రాజెక్టు పరిసరాల అభివృద్ధికి సర్వేలు
- మంత్రి పీఏ సిపార్సు!?
- లైట్ మెట్రో రైలు ప్రాజెక్టు సర్వే కోసం యత్నాలు

సాక్షి, విజయవాడ : విజయవాడలో మెట్రో రైలు ప్రాజెక్టు కేవలం సర్వేలకే పరిమితం అవుతోంది. మెట్రో ప్రాజెక్టు ఏర్పాటు కోసం ఢిల్లీ మెట్రో రైలు ప్రాజెక్టు (డీఎంఆర్‌సీ) అధికారులతో రూ.2 కోట్లు ఖర్చు చేసి సర్వే చేయించారు. దీన్ని ప్రస్తుతానికి అమరావతి మెట్రో ప్రాజెక్టు (ఏఎంఆర్‌సీ) అధికారులు అటకెక్కించారు. లైట్ మెట్రో రైలు ప్రాజెక్టు కోసం ఆస్ట్రేలియాకు చెందిన డాటన్స్ విజయవాడ నగరాన్ని పరిశీలించి ఒక సర్వే నివేదిక ఇచ్చారు.

మెట్రో ప్రాజెక్టు పరిసరాల అభివృద్ధిపై మూడు సర్వేలు

నగరానికి మెట్రో ప్రాజెక్టు వస్తుందో లేదో తెలియదు కానీ, మెట్రో ప్రాజెక్టు పరిసరాల అభివృద్ధి తదితర అంశాలపై ఏఎంఆర్‌సీ అధికారులు సుమారు రూ.2 కోట్లు ఖర్చు చేయించి మరో మూడు సర్వేలు చేయిస్తున్నారు. ఈ మూడు ప్రాజెక్టులు గుర్‌గావ్‌కు చెందిన అర్బన్ మాస్ ట్రాన్సిట్ కంపెనీ (యుఎంటీసీ)కి అప్పగించారు. ఇందులో ప్రధానంగా నాన్ మెటరైజ్డ్ ట్రాన్స్‌పోర్టు, ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్టుపై సర్వే చేయిస్తున్నారు. రూ.89.95 లక్షల వ్యయంతో ఈ సర్వే జరుగుతోంది. మెట్రో స్టేషన్ నుంచి ఐదు కి.మీ.లోపు ప్రయాణికులు స్టేషన్‌కు ఏ విధంగా వస్తారనే అంశంపై సర్వే చేస్తారు. దీని కోసం ఫీడర్ బస్సులు,



ఆటోలు ఏర్పాటు చేయడం తదితర అంశాలను చర్చిస్తారు. సైకిల్ ట్రాక్స్, వాకింగ్ ట్రాక్స్ ఎక్కడెక్కడ ఏర్పాటు చేయాలో ఈ సర్వే ద్వారా నిర్ణయిస్తారు. ఇక 'కాంప్రహెన్సీ మొబిలిటీ ప్లాన్'ను రూ.38 లక్షల వ్యయంతో తయారు చేయిస్తున్నారు. ఈ ప్లాన్ కింద మెట్రో స్టేషన్ల సమీపంలో జంక్షన్లను అభివృద్ధి చేయడం, నగరంలో ప్రస్తుతం ట్రాన్స్‌పోర్టు విధానం ఏ విధంగా ఉంది. దాన్ని మెట్రో ప్రాజెక్టుకు అనుబంధంగా ఏ విధంగా అభివృద్ధి చేయాలి.. మెట్రో ప్రాజెక్టును ఎక్కువ మంది ప్రజలకు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దేందుకు చేస్తున్నారు. ఇక 'ట్రాన్సిట్ ఓరియంటెడ్ డెవలప్‌మెంట్' సర్వే మరొకదాన్ని సుమారు రూ.కోటితో చేయిస్తున్నారు. ఈ సర్వేలో మెట్రో చుట్టుపక్కల ఐదు వందల మీటర్లలోపు వాణిజ్య సముదాయాలను ఏవిధంగా అభివృద్ధి చేయాలి, మెట్రో ఆస్తులను వ్యాపార అవసరాలకు అనుగుణంగా మార్చడం, మెట్రో పరిసర ప్రాంతాలను ఎక్కువ మంది ఉపయోగించుకునేందుకు వీలుగా తీర్చిదిద్దడం తదితర అంశాలను చర్చిస్తారు.

సర్వేపై మంత్రి అనుచరుడు సిఫార్సు?

మెట్రో ప్రాజెక్టు పరిసరాల అభివృద్ధి కోసం మూడు సర్వేలు చేయించడం వెనుక రాష్ట్ర ప్రభుత్వంలో కీలకమంత్రి పీఏ హస్తం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఆయన సూచనల మేరకే ఈ సర్వేలు గుర్‌గావ్ సంస్థకు అప్పగించారని తెలిసింది. అయితే ఏ విధమైన ఇబ్బందులు రాకుండా ఈ మూడు సర్వేలకు టెండర్లు పిలిచి తక్కువ కొటేషన్ వేసిన సంస్థకే టెండరు ఇచ్చినట్లుగా అధికారులు రికార్డుల్లో చూపిస్తున్నారు.

లైట్ మెట్రో రైలు కోసం మరో సర్వే

మెట్రో రైలు స్థానంలో అధికారులు లైట్ మెట్రో రైలును తెరపైకి తెస్తున్నారు. లైట్ మెట్రో రైలు ఏర్పాటు కోసం అంతర్జాతీయ సంస్థల సహకారం తీసుకోనున్నారు. అయితే రూ.2 కోట్లు ఖర్చు చేసి మెట్రో సర్వే చేయించినందున, లైట్ మెట్రో రైలు సర్వీస్‌ను విదేశీ ఆర్థిక సంస్థలు ఉచితంగా చేసి ఇస్తాయేమోనన్న ఆలోచనలో ఏఎంఆర్‌సీ అధికారులు ఉన్నారు. అది సాధ్యపడకపోతే ప్రభుత్వ వ్యయంతోనే ఈ సర్వేను చేయించాలని నిర్ణయించారు.

ప్రజలను ఇబ్బంది పెడితే ఊరుకోం

ట్రాన్స్‌కో అధికారులపై ఎమ్మెల్యే ప్రతాప్ అప్పారావు ఆగ్రహం



విద్యుత్ శాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే ప్రతాప్ అప్పారావు

నూజివీడు : 'వ్యవసాయ విద్యుత్ కనెక్షన్‌కు ఎస్టిమేట్ వేయడానికి రూ.10 వేలు లంచం తీసుకుంటున్నారు.. రైతులు అప్పు తెచ్చి లంచాలు ఇచ్చి, డీడీలు కట్టినా నెలల తరబడి పనులు చేయకుండా తిప్పుకుంటున్నారు.. ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే ఊరుకునేది లేదు' అంటూ నూజివీడు ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో శనివారం నూజివీడు, ఆగిరిపల్లి, ముసునూరు, నూజివీడు పట్టణానికి చెందిన ట్రాన్స్‌కో ఏడీలు, ఏఈలతో ఎమ్మెల్యే ప్రతాప్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ శాఖ పనితీరు అడ్డగోలుగా ఉందన్నారు. ప్రజలు గానీ, ఎమ్మెల్యే కానీ ఫోన్ చేస్తే ఎత్తే బాధ్యత లేదా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. నియోజకవర్గంలో రాత్రిపూట 20 గ్రామాల్లో విద్యుత్ సరఫరా ఉండటం లేదని, సమస్యపై జెడ్పీ సమావేశంలో నిలదీసినా ఇంత వరకు దానిని పరిష్కరించకపోవడం దారుణమన్నారు.

నష్టపరిహారం 9 నెలలైనా ఇవ్వరా..

పట్టణ పరిధిలోని ఎమ్మార్ అప్పారావు కాలనీలో విద్యుత్ తీగలు తగిలి ముగ్గురు ముస్లింలు చనిపోయి 9 నెలలు గడిచినా వారికి నష్ట పరిహారం ఇవ్వకపోవడమేమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని సీఎండీ దృష్టికి తీసుకెళ్తానన్నారు. పేద రైతులకు పనులు చేయకుండా ఏడాది నుంచి తిప్పుకుంటున్నారని, ఇలా నా నియోజకవర్గ ప్రజలను ఇబ్బంది పెడితే సహించేది లేదని హెచ్చరించారు. మెటీరియల్ లేదని విద్యుత్ అధికారులు పేర్కొనగా, దేశంలో ఎక్కడా మెటీరియల్ తయారు చేయడం లేదా? అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. ఇప్పటికైనా పనితీరును సరిదిద్దుకోవాలని సూచించారు. సమావేశంలో పట్టణ ఏడీ సత్యన్నారాయణ, రూరల్ ఏడీలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

పద్య వైభవం చాటిన 'పాండవ విజయం'



విజయవాడ కల్చరల్ : సమతా సేవా సమతి 6 వార్షికోత్సవం సందర్భంగా దుర్గాపురంలోని ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలలో శనివారం ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. తిరుపతి వెంకటకవులు రచించిన పాండవ విజయంలోని సన్నివేశాన్ని కళాకారులు ప్రదర్శించిన తీరు పద్య వైభవాన్ని చాటింది. శ్రీకృష్ణుడిగా ఉప్పలపాటి సైదులు, ధర్మరాజుగా బోడేపూడి కుటుంబరావు, అర్జునుడిగా బోయిన వెంకటేశ్వరరావు నటించారు. రెండో నాటికగా చింతా లక్ష్మణ్ బృందం శ్రీరామాంజనేయ యుద్ధ ఘట్టాన్ని ప్రదర్శించారు. శ్రీరాముడిగా టి.బాబురాజు, ఆంజనేయుడిగా వెంకటరమణ నటించారు. బాల నర్తకి అంగడిమణి దాక్షాయణి షెట్టి దేశభక్తి గీతానికి నేత్రపర్వంగా నృత్యాన్ని అభినయించింది. కార్యక్రమాలను శాసన సభ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ ప్రారంభించారు. సమాతా సేవా సమితి సేవలను అభినందించారు. బీసీ సంఘం నాయకుడు బుద్ధా నాగేశ్వరరావు మాట్లాడుతూ కళలు, కళాకారులను గౌరవించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంస్థ గౌరవాధ్యక్షుడు అట్లూరి వెంకటేశ్వరరావు, అధ్యక్షుడు ఘంటసాల వెంకటకృష్ణ, కోశాధికారి అంగడిమణి కృష్ణమూర్తితో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు కళాకారులను సత్కరించారు. కార్యక్రమాలను కార్యదర్శి సీహెచ్ వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు.

కాసులపేరుతో చేస్తున్న బ్లౌజ్ ఇదే..





బ్లౌజ్ డిజైనింగ్

■ అతివల బ్లౌజ్ డిజైనింగ్‌లో సరికొత్తదనం ■ కాసులపేరుతోనూ అలంకరణ

తెనాలి : అతివల అభిరుచికి ఆకాశమే హద్దు అనిపిస్తోంది. డ్రెస్‌ల డిజైనింగ్‌లోనే కాదు.. బ్లౌజ్, చీరలు, క్రాప్ టాప్స్, లంగా ఓణీ సెట్స్‌లో ఆధునికతతో అందం ఉట్టిపడేందుకు మొగ్గు చూపుతున్నారు. మగ్గం వర్క్, కంప్యూటర్ వర్క్, మిషన్ వర్క్‌తో ఆడవాళ్ల మనసుదోచేలా డిజైన్లు తయారుచేయించుకుంటున్నారు. ఇంతకుముందు బ్లౌజుల్లో స్టోన్‌వర్క్ అధికంగా ఉండేది. ప్రస్తుతం జర్దోజి, త్రెడ్ వర్క్, మిర్రర్ వర్క్ చేయిస్తున్నారు. హైనెక్, బోట్‌నెక్‌తో సహా బ్లౌజుల్లో చాలా మోడల్స్‌ను రూపొందిస్తున్నారు. జింకలు, పులులు, ఏనుగులు వంటి జంతువుల బొమ్మలు, చిలుక, సీతాకోకచిలుకలు, దేవతల బొమ్మలు, కొండపల్లి బొమ్మలతోనూ బ్లౌజ్‌లను సింగారించుకుంటున్నారు. ఈ పోకడల్లో భాగంగా తెనాలిలో తొలిసారిగా కాసులపేరుతో బ్లౌజ్‌ను ముస్తాబు చేశారు. ఇందుకు వన్‌గ్రామ్ గోల్డ్‌ను వినియోగించినట్టు స్థానిక శ్రీనాగం మగ్గం వర్క్స్ బొటిక్స్ యజమాని నాగవాణి చెప్పారు.

రోజుకో ట్రెండ్

భార్యాభర్తలు ఒకే తరహా డిజైన్ దుస్తులను తయారుచేయించుకుని వేడుకల్లో పాల్గొనడం తాజా ట్రెండ్. ఒక్కోసారి పిల్లలతో సహా కుటుంబం మొత్తం ఒకే డిజైన్ దుస్తులతో తయారై వెళ్తూ అందరి దృష్టినీ తమవైపు తిప్పుకొంటున్నారు. అంతే కాదండోయ్ స్కూల్ ఫంక్షన్‌లలోనూ తమ పిల్లలకు ప్రత్యేక డిజైన్లతో దుస్తులు రూపొందించి, బడికి పంపుతున్నారు. నచ్చిన డిజైన్‌తో దుస్తుల తయారీ కోసం డబ్బు గురించి ఆలోచించట్లేదు. బొటిక్స్ యజమానులు కూడా ఎప్పటికప్పుడు కొత్త డిజైన్లను ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేస్తూ, ఇతర నగరాలు, విదేశాల నుంచి ఆర్డర్లు రాబడుతున్నారంటే అతిశయోక్తి కాదు.

ఎప్పటికప్పుడు కొత్తగా..



ఒకసారి వేసిన డిజైన్ మళ్లీ వేయడానికి మహిళలు ఇష్టపడటం లేదు. బ్లౌజ్ డిజైన్ దుస్తులు తమ అందాన్ని రెట్టింపు చేసేలా ఉండాలి. ఈ అభిరుచి ఏదైనా ఒక వర్గానికే పరిమితమై లేదు సుమా! కాస్త స్తోమత కలిగిన మహిళలు, తమ అందాన్ని మెరుగుపరుచుకోవడానికే చూస్తున్నారు. వారి ఇష్టాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు కొత్త డిజైన్లను రూపొందిస్తున్నాం.

– నాగవాణి, శ్రీనాగం మగ్గం వర్క్స్, తెనాలి



వినువీధిలో విహారిద్దాం





ఆశలకు రెక్కలొస్తే.. కలలు నిజమైతే.. ఊహా ప్రపంచం ఒళ్లో వచ్చి వాలితే.. అబ్బో ఆ ఆనందమే వేరు. ఇప్పుడు మధ్య తరగతి ప్రజలు ఆ అనుభూతినే ఆస్వాదిస్తున్నారు. గన్నవరం విమానాశ్రయం నుంచి విమాన సర్వీసులు పెరగడం, అతి తక్కువ ధరకే ఆఫర్ టికెట్లు లభిస్తుండటంతో ఇప్పుడు మధ్య తరగతి ప్రజలకు విమానయానం చేరువైంది. చౌకధరకే దేశమంతా తిరిగొస్తున్నారు.

విమానాశ్రయం (గన్నవరం) : ఒకప్పుడు ధనిక వర్గాలకే పరిమితమైన విమాన ప్రయాణం ప్రస్తుతం సామాన్య, మధ్య తరగతి ప్రజలకు కూడా అందుబాటులోకి వచ్చింది. ఎయిర్‌లైన్స్ సంస్థల మధ్య నెలకొన్న పోటీ కారణంగా విమాన టికెట్ల ధరలు కిందకు దిగి వస్తున్నాయి. దీనికితోడు పెరిగిన ఆదాయ వనరులు, గమ్యస్థానాలకు తొందరగా చేరుకునేందుకు విమాన ప్రయాణం సులువైన మార్గంగా మారింది. ఫలితంగా దేశవ్యాప్తంగా విమాన ప్రయాణికుల సంఖ్య పెరుగుతోంది. కోస్తాంధ్రకు విమానాయన కేంద్రంగా ఉన్న గన్నవరం ఎయిర్‌పోర్టు మాత్రం ప్రయాణికుల పరంగా గణనీయమైన వృద్ధిని నమోదుచేస్తోంది. పెరిగిన ప్రయాణికుల ఆదరణ దృష్ట్యా ఇక్కడికి విమాన సర్వీసులు నడిపేందుకు కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థ ఎయిరిండియాతో పాటు పలు ప్రైవేట్ ఎయిర్‌లైన్స్ సంస్థలు ఆసక్తి చూపిస్తున్నాయి. ప్రయాణికులను ఆకట్టుకునేందుకు విమాన సంస్థలు ఆఫర్లు కూడా ప్రకటిస్తున్నాయి.

నా
నాల

గన్నవరం విమ
కలు సాగించే ప్రయా
నాలుగు రెట్లు పెరిగి
పశ్చిమ గోదావరి, ప్ర
వగా విమాన ప్రయా
న్నారు. ఫలితంగా గ
300 వరకూ ప్రయాణ
విమానాశ్రయంలో ప్ర
2,500 మంది ప్రయా
ర్‌గా ప్రయాణించేవా
మిగిలిన 40 శాతం
ణికులే. న్యూఢిల్లీ, హై
చెన్నై, తిరుపతి, వార
రూ.5వేల నుంచి రూ
ధరలు ప్రస్తుతం (నె
చేసుకుంటే) రూ.1,2
అందుబాటులోకి వచ
2003లో ఒక్క హైదర
విమాన సర్వీసుల స
చేరింది. దీనికితోడు
తీయ విమానాశ్రయ
ఆరు నెలల్లో ఇంటర్నే
కూడా ప్రారంభంకా





ఆ అంటే.. ఆఫర్లు

ప్రయాణికుల ఆక్యుపెన్సీ రేషియో పెంచుకునేందుకు, కొత్త ప్రయాణికులను ఆకట్టుకునేందుకు ఇటీవల విమాన సంస్థలు బంపర్ ఆఫర్లు, డిస్కౌంట్లు ప్రకటిస్తున్నాయి. ఇటీవల ఎయిరిండియా ఇచ్చిన మాన్‌సూన్ ఆఫర్ కింద హైదరాబాద్‌కు రూ.1,200 టికెట్ ధర ప్రకటించడంతో ప్రయాణికుల నుంచి విశేష స్పందన లభించింది.

- చౌకధరల విమాన సంస్థ స్పైస్‌జెట్ తరచూ ఆఫర్లు ప్రకటిస్తూ ప్రయాణికులకు మరింత చేరువవుతోంది. హైదరాబాద్, చెన్నై, హైదరాబాద్ రూట్లలో ప్రయాణించే వారికి మెగా మాన్‌సూన్ ఆఫర్ కింద రూ.1,200 నుంచి రూ.1,600కు విమాన ప్రయాణ సదుపాయం కల్పిస్తోంది. అంతేకాకుండా విమాన ప్రయాణికులకు హోటల్స్ బుకింగ్‌పై 50 శాతం వరకు అదనపు డిస్కౌంట్లు కూడా ఇస్తున్నారు. ప్రస్తుతం ఈ ఆఫర్ ముగిసినా దేశీయంగా నడిపే సర్వీసుల టికెట్లపై 35 శాతం వరకూ డిస్కౌంట్ ప్రకటించింది.
- ప్రాంతీయ విమాన సంస్థ ట్రూజెట్ భారీ ఆఫర్లు ప్రకటిస్తూ ప్రయాణికుల సంఖ్యను పెంచుకునే ప్రయత్నాలు చేస్తోంది.
- ఆన్‌లైన్ ట్రావెల్స్ బుకింగ్ సంస్థలు కూడా విమాన టికెట్లపై పది నుంచి 50 శాతం వరకు క్యాష్‌బ్యాక్ ఆఫర్లు ప్రకటిస్తున్నాయి.

...లుగేళ్లలో ...ుగు రెట్లు

...నాశ్రయం నుంచి రాకపో
...ణికుల సంఖ్య నాలుగేళ్లలో
...ంది. కృష్ణా, గుంటూరు,
...కాశం జిల్లాల ప్రజలు ఎక్కు
...ణంవైపు మొగ్గు చూపుతు
...తంలో రోజుకు 200 నుంచి
...ికులు రాకపోకలు సాగించే
...స్తుతం రెండువేల నుంచి
...ణిస్తున్నారు. వీరిలో రెగ్యుల
...రు 60 శాతం మంది ఉంటే,
...ంది కొత్త విమాన ప్రయా
...దరాబాద్, బెంగళూరు,
...ణాసి, వైజాగ్‌కు గతంలో
...15వేల పైబడి ఉండే టికెట్
...లరోజుల ముందుగా బుక్
...00 నుంచి రూ.5వేలకే
...్చాయి. దీనికి తగ్గట్టుగా
...రాబాద్‌తో ప్రారంభమైన
...ంఖ్య ప్రస్తుతం 36కు
...ఈ ఎయిర్‌పోర్టును అంతర్జా
...ంగా ప్రకటించడంతో మరో
...షనల్ విమాన సర్వీసులు
...నున్నాయి.



కల నెరవేరింది

సాధారణ మధ్య తరగతి కుటుంబాలకు చెందిన మాకు ఎప్పటి నుంచో విమాన ప్రయాణం చేయాలని కోరిక. ఇటీవల ఎయిరిండియా సంస్థ ప్రకటించిన విమాన ప్రయాణ ఆఫర్ కారణంగా మా కల నెరవేరింది. ఒక్కో టికెట్ ధర కేవలం రూ. 1,300లే కావడంతో మా కుటుంబంతో పాటు మరో 10 మంది బంధువులం కలిసి హైదరాబాద్ వెళ్లాం. కేవలం 45 నిమిషాలకే హైదరాబాద్‌ను చేరుకోవడంతో పాటు విమాన ప్రయాణం కొత్త అనుభూతిని కలిగించింది. – ఆకునూరి ధనలక్ష్మి, బంధువర్గం, దావాజీగూడెం



ఖర్చు తక్కువ.. సమయం ఆదా

మధ్యతరగతి వర్గానికి చెందిన నేను విమానంలో ప్రయాణించాలని ఎప్పటి నుంచో అనుకునేవాడిని. మా స్నేహితుల సహకారంతో ప్రయాణానికి రెండు నెలల ముందే అన్ని వెబ్‌సైట్‌లు పరీక్షించి హైదరాబాద్ నుంచి గోవాకు ఒక్కో టికెట్‌ను రూ.2వేలకు కొనుగోలు చేశాను. గోవా వెళ్లడానికి ఏసీ రైలైనా అంతే ఖర్చవుతుంది. దాంతో పాటు అతి తక్కువ సమయంలోనే గోవా చేరుకుని సరదాగా ఎంజాయ్ చేశాం.

- అంగిరేకుల రాంబాబు, విజయవాడ

– మధురానగర్ (విజయవాడ సెంట్రల్)

- నగరంలో హీరోయిన్ పూజాహెగ్డే సందడి
- ఏలూరురోడ్డులో అతిపెద్ద తొమ్మిదో లాట్ మొబైల్ షోరూమ్ ప్రారంభం



అభిమానం

అభిమానులతో కలిసి సెల్ఫీ దిగుతున్న హీరోయిన్ పూజాహెగ్డే

పూజయామి

పూల కళ్ల పూజాహెగ్డే శనివారం విజయవాడలో సందడి చేసింది. సూర్యారావుపేట ఏలూరురోడ్డులో ఏర్పాటు చేసిన దేశంలోనే ప్రముఖ స్మార్ట్ మొబైల్స్ రిటైల్ దిగ్గజం లాట్ మొబైల్ 127వ షోరూమ్ ప్రారంభోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసింది. షోరూమ్ ప్రారంభోత్సవం ఈ సందర్భంగా పూజాహెగ్డే మాట్లాడుతూ ఐదో వార్షికోత్సవానికి విజయవాడలో అతిపెద్ద తొమ్మిదో లాట్ షోరూమ్‌ను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. వార్షికోత్సవ ఆఫర్లు వినియోగదారులకు అందుబాటు ధరల్లో ఆకర్షణీయంగా ఉన్నాయని, లక్కీ డ్రాలో రూ.5కోట్ల విలువైన బహుమతులు గెలుచుకోవచ్చన్నారు. సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ దక్షిణ భారతదేశపు మొబైల్ రిటైల్ వ్యాపార సామ్రాజ్యంలోనే తమ లాట్ మొబైల్ సంచలనం సృష్టించిందని, షోరూమ్‌లన్నింటినీ అత్యాధునిక సదుపాయాలతో ఏర్పాటుచేశామన్నారు. నూతనంగా ప్రారంభించిన ఈ షోరూమ్‌ను ఆధునిక సదుపాయాలతో తీర్చిదిద్ది అన్ని బ్రాండెడ్ మొబైల్స్, లైవ్ డెమోలు, లేటెస్ట్ యాక్ససరీస్‌ను వినియోగదారులకు అందుబాటులో ఉంచామని వివరించారు. షోరూమ్ ప్రారంభోత్సవం సందర్భంగా ప్రతి కస్టమర్‌కు మొబైల్ కొనుగోలుపై డిస్కౌంట్‌తో పాటు కచ్చితమైన బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ మేనేజర్లు, పాల్గొన్నారు. – సూర్యారావుపేట (విజయవాడ సెంట్రల్)



గిఫ్ట్ ఆఫర్స్‌ను వివరిస్తున్న పూజ. చిత్రంలో సంస్థ ప్రతినిధులు

photo of the day

వెడలెను కోదండపాణి



రావణ సంహారానంతరం లంక నుంచి అయోధ్యకు పయనమైన సీతారామలక్ష్మణులను సముద్రం దాటించేందుకు హనుమ సిద్ధమవుతున్నట్టుగా ఉంది కదూ ఈ చిత్రం. ముద్దూరు ఇసుక ర్యాంప్ వద్ద కృష్ణానదిలో నీరు తగ్గడంతో ఎప్పుడో శ్రీరామనవమికి నిమజ్జనం చేసిన విగ్రహాలు ఇదిగో ఇలా బయటపడ్డాయి. ఫొటో : విజయకృష్ణ, విజయవాడ



VEHICLE FOR SALE

■Nissan Micra Petrol, Silver Colour, 18500 KM 2013 model కారు అమ్మకమునకు కలదు. ✆ 94401 59704 [B-1271]

DRIVING SCHOOL

■మీ సొంత కారు మీద మీ కుటుంబ సభ్యుల పర్యవేక్షణలో 10 రోజులలో పూర్తి ఫండమెంటల్స్‌తో పూర్తి డ్రైవింగ్ నేర్పబడును. B.R. పండిట్ R.R. డ్రైవింగ్ స్కూల్, సంప్ర. ✆ 94412 46637 [B-443]

■న్యూవేవ్ డ్రైవింగ్ స్కూల్‌లో అందరికీ అందుబాటు ఫీజులో లేడీస్‌కి 2&4 వీలర్ డ్రైవింగ్ లేడీస్‌తో నేర్పబడును. PWD గ్రౌండ్ & జింఖానా గ్రౌండ్స్ ✆ 96760 12204, 88854 35666 [B-1687]



■ BACKLOGS? DETAINTED? B.Tech, Diploma, Any Degree, P.G., Inter, 10th, D/B Pharmacy, Ph.D In 6months, Tutions : B.Tech, Diploma, Inter. ✆ 9014122266 [B-581145]

FOR SALE
PHARMACY
COLLEGE
EQUIPMENT
FOR SALE
8790654937
9703760504

■అతి తక్కువ ఫీజులతో APOS & NIOS ద్వారా డైరెక్ట్ 10th ఒకే సం॥లో ఇంటర్, డిగ్రీ, శ్రీ కృష్ణ దేవరాయ, రాయలసీమ, గీతమ్, అలీఘర్, ముస్లిం యూనివర్శిటీల ద్వారా BA, B.Com, B.Sc, MA, M.Com, M.Sc, MBA, MCA, B.Li.Sc, M.Li.Sc., ఆధరైజ్డ్ స్టడీ & ఎగ్జామినేషన్ సెంటర్, VJR డిగ్రీ కాలేజ్, NTR సర్కిల్, విజయవాడ. 92480 10203, 98498 48988 [G-597369]

■Kids Special Education : మీ పిల్లలకు చదవటం, వ్రాయటం, లెక్కలు గుర్తుపెట్టు కోవడం, వారికి ఏకాగ్రతను నేర్పబడును. డోర్నకల్ రోడ్, VJA-2 ✆ 95333 36419 [B-884471]

COMPUTERS



COACHING

■KR's Academy : Inter, Maths, Phy, Che (I.P.E. & OBT) Mogalraj puram & 6th - 10th, Tuitions in Currency Nagar ✆ 98485 58159, 81431 96636 [B-1278]

HOME TUTIONS

■ప్రత్యూష హోమ్ ట్యూషన్స్: LKG to PG B.Tech, EAMCET, NEET, JEE, IIT, CA, CPT, GRE E&H కంప్యూటర్స్ ఆల్ హోమ్ ట్యూటర్స్‌కు ✆ 0866-6535749, 92900 05677 [B-599192]

■Navabharath Maths Home Tuitions IX, X (State & CBSE) +1, +2 (CBSE) Jr & Sr. Inter, Eamcet, JEE, IIT, B.Tech, CA-CPT ✆ 9866814416. [B-599189]



PACKERS & MOVERS

■సాయితేజ ప్యాకర్స్ & మూవర్స్ మీరు ఇల్లు మారాలంటే సాయితేజ ప్యాకర్స్ & మూవర్స్ ప్యాకింగ్ /లోడింగ్/అన్ లోడింగ్ ట్రాన్స్‌పోర్టేషన్ ఏ ప్రాంతానికైనా సరే ✆ 8977113376. [B-884230]



■కంచికచర్ల, జి.కొండూరు, NH-9కి, ORRకి దగ్గరగా తారురోడ్డు ఫేసింగ్, నివాసాల మధ్య తక్కువ ధర, చ॥గ॥ 3,500/-& 4,500లకే ప్లాట్లు కలవు. నో బ్రోకర్స్. ✆ 78932 07732. [B-24]

■బిల్డింగ్‌లకు సంబంధించిన తాపీ, వడ్రంగి, ఎలక్ట్రికల్స్, మార్బుల్స్, గ్లాస్ పార్టీషన్స్ మొ॥ పనులు చేయబడును. బిల్డింగ్స్, స్థలములు కొనాలన్నా, అమ్మాలన్నా ✆ 9154967707, 9491551179. [B-884476]

■VJA క్రొత్త, పాత ఆటోనగర్లలో & చుట్టుప్రక్క ప్రాంతాలలో ప్లాట్లు, గోడౌన్లు అద్దెకు కావా లన్నా, ఇవ్వాలన్నా, అమ్మాలన్నా, కొనాలన్నా, లోన్ కావాలన్నా షణ్ముఖ కన్సల్టెన్సీ ✆ 99123 24207 [B-599184]

■రాజధాని విజయవాడ, న్యూ R.R. పేట ఉడా అప్రూవ్ 216 చ॥గ॥ స్థలం W/F క్లియర్ టైటిల్‌తో అమ్మకం. శని, ఆది వారాలలో సంప్ర॥ ✆ 9347082151, 88011 69493. [B-601290]

■వెన్నూరి కన్సల్టెంట్స్ గుంటూరు, గోరంట్ల, రెడ్డిపాలెం, అగతవరప్పాడు, లాం, రాజధానిలో ప్లాట్లు, పొలం అ॥కొ॥ సం॥ 98850 68298, 99630 15243 [G-609546]

■గుంటూరునిటీ,గోరంట్లలోని,అంబలి, కల్చతరువు, లాం,చలపతిభాష్యంస్కూల్,సొసైటి,అగతవరప్పాడు,రెడ్డిపాలెం,వెనిగండ్ల,కొత్తబైపాస్,ప్రైవేట్‌వెంచర్స్&జనచైతన్యప్లాట్లుఅ/కొనంప్ర॥ 9492770739 [G-618133]

■ పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం దగ్గరలో కె.యన్.రోడ్ పక్కన 2600 చ॥గ స్థలం అమ్మకమునకు కలదు సంప్ర॥ 99085 27427, 79895 46672. [P- 856154]

■గుంటూరు,కాకాని, నంబూరు, కొప్పురావూరు, గోరంట్ల,నల్లపాడు వెంగళాయపాలెం, తెనాలి, Hydలో అన్ని వెంచర్లలోని ప్లాట్స్, పొలాలు, ప్లాట్‌రిజిస్ట్రేషన్‌తోకొనబడును.A1రియల్‌ఎస్టేట్, Regd188/05. 88858 85544, 98487 33955 [G-597455]

FLAT FOR SALE

■భవానీపురం, స్వాతి సెంటర్ ఎదురు, మసీదు రోడ్డులో వాహిద్ టవర్స్, 4th ఫ్లోర్, తూర్పు ఫేస్, 2B/R Flat లిఫ్ట్, కారుపార్కింగ్ సౌకర్యాలతో అమ్మకమునకు కలదు. ✆ 9985874777, [B-599237]

■SFT 3,300/లకే VJA బందర్‌రోడ్డు దగ్గరలో తాడిగడపలో స్విమ్మింగ్‌పూల్, క్లబ్ హౌస్, జిమ్, హోం థియేటర్, RO వాటర్, సోలార్ వాటర్ తదితర సౌకర్యాలతో 2 & 3 BHK లగ్జరీ అపార్ట్‌మెంట్లు గృహప్రవేశానికి సిద్ధం గా కలవు. ✆ 73372 43565, 94401 20033 [B-1105]

■పటమట గురునానక్ కాలనీ రోడ్డు లోని డాన్‌బాస్కో స్కూలు ప్రక్కన మాస్టర్ ప్లాన్ 100 అ॥ రోడ్డు ఫేసింగ్, స్టిల్ట్, G+4 బిల్డింగ్ అమ్మకము. 201 చ॥గ॥, 6000 Sft., 2x2 BHK, 1x1 BHK, 1x3 BHK డ్యూప్లెక్స్ విడివిడిగా గాని, మొత్తంగా గాని అమ్మకము. ✆ 77309 30187, 988 533 6333 [B-91]

■2 BHK ఫ్లాట్, మెట్రో ప్రక్కన అపార్ట్‌మెంట్ నందు తూర్పు ఫేసింగ్, 4వ ఫ్లోర్, 66 చ॥గ॥లు అమ్మకమునకు కలదు. ✆ 89777 05353, 98854 09926 [B-439]

■కేవలం 25 లక్షలకే నున్నలో నూజివీడు హైవేకి ఆనుకొని CRDA అప్రూవ్ 2 BHK Flat కబోర్డ్స్ POP సీలింగ్‌తో బ్యాంక్ లోన్ సౌకర్యం. ✆ 92923 01631, 83095 81361 [B-1121]

■కానూరు, నారాయణ స్కూల్ (కెనడి) దగ్గర 2BHK అపార్ట్‌మెంట్ ఫ్లాట్ కబోర్డ్స్, కారు పార్కింగ్, లిఫ్ట్, జనరేటర్ సౌకర్యాలతో గృహ ప్రవేశానికి సిద్దంగా కలవు. ✆ 9440935309. [B-609414]

■బందరు రోడ్డు, అశోక్‌నగర్, టైమ్ హాస్పిటల్ ఎదురు యార్లగడ్డ అప్పారావు వీధిలో 2 BHK ఫ్లాట్స్ లిఫ్ట్, కారుపార్కింగ్‌తో గృహప్రవేశానికి సిద్ధంగా కలవు. సంప్ర॥ ✆ 81214 07585. [B-884164]

■35 లక్షలే 2B/R ఫ్లాట్, సింగ్‌నగర్, తోటవారి వీధిలో సూర్యపావని ఎన్‌క్లేవ్ నందు 1190 Sft కబోర్డ్స్, విట్రిఫైడ్ టైల్స్, కారు పార్కింగ్, Pop సీలింగ్‌తో గృహప్రవే॥ కలవు. ✆ 98482 63430. [B-599055]

■MACHILIPATNAM 2 BHK, 3 BHK Ready to Move in Flats at Affordable Prices Near Koneru Centre, Kojjilipet. ✆ 95534 75716. [B-609385]

■Penamaluru - CRDA approved ready to occupy 1266 Sft. E/F 2 BHK Flat at Srihari Gardens @ Rs. 2,700/- Sft. Cont: ✆ 70329 00579 [B-995]

■గుంటూరు-విజయవాడ హైవేలో కాజ దగ్గర వృద్ధి డెవలపర్స్‌వారి అమృత టవర్స్ నందు సెమి /ఫుల్ ఫినిష్డ్ ఫ్లాట్స్ కొన్ని స్పెషల్ ఆఫర్ రేట్‌తో అమ్మకమునకు కలవు. ✆9959243663 [G-309]

■తాడి గడప: STBL గేటెడ్ కమ్యూనిటీలో గ్రూప్ హౌస్ నందు 2BHK& 3BHK ఫ్లాట్స్ అన్ని సౌకర్యాలతో గృహప్రవేశానికి సిద్ధంగా కలవు. సంప్ర: 9849377033 [C-617215]

■VJA, సింగ్‌నగర్, ఫ్లైవర్ ప్రక్కన పెట్రోలు బంకు వెనుక వైపు 2 & 3 B/R ఫ్లాట్స్ POP సీలిం గ్, ఉడ్‌వర్క్, లిఫ్ట్, జనరేటర్, లోను సౌకర్యంతో అమ్మకం ✆ 77027 03975, 90143 53734 [B-456]

■ 2BHK, 4TH ఫ్లోర్ 1200+100 SFT పార్కింగ్, 20 Sq yards, land N/E SBI కాలనీ, సిద్ధార్థ నగర్, పర్నిష్డ్ Rs:45L CON: 7732099988, 8465961448 [C-617238]

■VIJ : నిడమానూరు మెయిన్ రోడ్డు అతి దగ్గర లో 2B/R ఫ్లాట్ అమ్మకానికి గలదు. స్కూటర్ పార్కింగ్ మాత్రమే. బ్యాంకు లోన్ సౌకర్యం గల దు. రేటు: 26 Laks సంప్ర: 9701483087 [C-617237]

■Prasadampadu 2BHK Deluxe Flats at Ballemvari Veedhi and 3BHK Deluxe Flats N Pent House at SER Centre Ready for Occupation. Contact : 8121195005, 9848051466 [HA-23]

■Gannavaram, Vijayawada, Sai Constructions, 2 BHK DLX Flats, Ready to Occupy, CRDA Approval 100% Vaastu, Gated Comm. Cly. Ph: 9866721519, 8341975487. [HA-9432]

HOUSE FOR SALE

■గురునానక్ కాలనీ, 302, 145 G+1 ఇల్లు 2, 3 Bed గృహప్రవేశానికి సిద్ధంగా అమ్మకానికి కలవు. నో బ్రోకర్స్ ✆ 96405 86729 [B-514]

■విజయవాడ, బస్టాండ్‌కి 10 కి.మీ. దూరంలో 2 BHK ఇండిపెండెంట్ హౌస్ 34లక్ష*** 18 కి.మీ.లో 2 BHK ఇండిపెండెంట్ హౌస్ 25ల॥ CRDA అప్రూవ్ ✆ 97053 53666 [B-599183]

■గన్నవరం Govt. Hospital ఎదురుగా ఉన్న అన్నం వారి బొమ్మరిల్లు W/F G+3 Building అమ్మకమునకు కలదు. Contact ✆ 99857 92369 నో బ్రోకర్స్ [B-884413]

■35 లక్షలకే బందరు రోడ్డుకు 1/2 కి.మీ. పరిధిలో ఈడుపుగల్లు దగ్గర వణుకూరులో అంజనేయస్వామి గుడి దగ్గర 150 చ॥గ॥ ఇండివిడ్యువల్ హౌస్ అమ్మకం. ✆ 79939 72093 [B-1744]

■గుణదల ESI హాస్పిటల్ వెనుక, అఫ్సర్ గ్యాస్ కంపెనీ రోడ్‌లో 149 చ॥గ॥ Duplex House అమ్మకమునకు కలదు. నార్త్‌ఫేస్, 1.5 (నెగోషబుల్) నో బ్రోకర్స్. ✆ 99486 20502, 70931 66525 [B-1202]

■కంకిపాడు బస్టాండ్‌కి 2 కి.మీ. దూరంలో గొడవర్రు గ్రామంలో గేటెడ్ కమ్యూనిటీలో 115గ॥, 135గ॥ W/F, 120 గ॥ E/F, 2 BED ఇండివిడ్యువల్ ఇళ్ళు అమ్మకం. సంప్ర॥ ✆ 9246478125. [B-884458]

■విజయవాడ, పాత రాజరాజేశ్వరిపేట, మెయిన్ రోడ్డులో తూర్పు ఫేసింగ్ 224 చ॥గ॥లలో ఇల్లు అమ్మబడును. సంప్ర॥ ✆ 9291516411. [B-609297]

■యనమలకుదురు శివపార్వతినగర్ 3వ రోడ్డులో 800 Sft. లో గ్రూప్ హౌసులు అమ్మకానికి కలవు. ✆ 98856 74494, 8143 555 360 [B-01]

■విజయవాడ, పాయకాపురం, సుందరయ్యనగర్‌లో 10 అడుగుల రోడ్డు, దక్షిణం ఫేస్, ప్లానింగ్‌తో 72 గజాలలో ఉన్న 2 అంతస్తుల బిల్డింగ్ అమ్మకం. 28 లక్షలు (స్పాట్ క్యాష్) ✆ 9154976487. [B-599204]

■కానూరు మహదేవపురం కాలనీ దగ్గర్లో 140 Sq Yds W/F స్థలంలో న్యూ జి+1 ఇండివిడ్యువల్ బిల్డింగ్ అమ్మబడును. సంప్ర॥ ✆ 9491001333. [B-609429]

■యనమలకుదురు, డొంకరోడ్డులో 140 చ.గ. లలో తూర్పు ఫేసింగ్‌తో, గ్రౌండ్, ఫస్ట్ ఫ్లోర్స్ గల డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అమ్మకం. సంప్ర: ✆ 97016 96418, 8074843326. [B-601296]

LAND FOR SALE

■కర్నూలు జిల్లా, ఓర్వకల్లు (మం.) శకునాల గ్రామంలో సోలార్ పవర్ ప్లాంట్‌కు ఆనుకొని వున్న 7 ఎకరాల 4 సెంట్ల అగ్రికల్చర్ ల్యాండ్ (నల్లరేగడి), సోలార్‌పవర్ ప్లాంట్‌కు, ఎయిర్‌పోర్ట్‌కు మధ్యలో 7 ఎకరాల అగ్రికల్చర్ ల్యాండ్ (నల్లరేగడి) అమ్మబడును. 77991 70419. [L-598116]

PLOT FOR SALE

■పోరంకి (పెనమలూరు సాలిపేట) చైతన్య కాలేజి రోడ్‌లో రాఘవ ఎస్టేట్స్‌కి ఎదురుగా గృహ నిర్మాణానికి సిద్దంగా ఉన్న 252 చ॥గ॥ తూర్పు ఫేసింగ్ స్థలం అమ్మకం. ✆ 8074 644 774. [B-884478]

■CRDA లే అవుట్ ప్లాట్లు NH-9కు ఆనుకొని 20 నెలల వాయిదాల పద్ధతి & మార్కెటింగ్ చేయుటకు విజయవాడ, జగ్గయ్యపేట ప్రాంతాల వారికి అవకాశం. ✆ 9618282731. [B-599191]

■కంచికచర్ల ఊరులో ఇళ్ళ ప్రక్కన చ॥గ॥ 5,500/- మాత్రమే మరియు మైలవరం హైవే ప్రక్కన ఇళ్ళ మధ్యలో చ॥గ॥ 2,500/- సంప్ర ✆ 89197 42927 [B-454]

■విజయవాడ, రామవరప్పాడు రింగ్‌రోడ్ కి 8 1/2 కిలోమీటర్ల దూరంలో సెంటు 1,95,000/- 2, 3, 5 సెంట్లు బిట్లు కలవు. ✆ 78933 89194 [B-599186]

■సత్యనారాయణపురం ఆచార్యవీధి నందు 148 చ॥గ॥ (23x58) కొలతలు గల E/F గల స్థలము అమ్మకము. ✆ 94401 57379, 98496 73951 [B-441]

■నమ్మలేని నిజం. రిజిస్ట్రేషన్ ఫ్రీ. రాజధానికి దగ్గరలో తక్కువ ధరకు ప్లాట్స్ చ॥గ॥ 3999/- లకే CRDA ప్లాట్లు 50% బ్యాంక్ లోన్‌నాన్ లే వుట్ ప్లాట్స్ 4,3.5,3,2.5లక్షలకే.✆ 9533131178 [B-502]

■హనుమాన్‌జంక్షన్, విజయవాడ రోడ్డులో 60, 100 చ॥గ॥ల స్థలము అమ్మబడును. సెల్ ✆ 74166 61444 [B-876687]

■సూర్యతేజ రియల్ ఎస్టేట్స్, విజయవాడ పరిసర ప్రాంతాలలో ఇళ్ళు, ఇళ్ళ స్థలములు, పొలములు, అపార్ట్‌మెంట్స్ కొనదలచిన, అమ్మదలచిన సంప్ర॥ P.Suureddy. ✆ 97033 26239. [B-599052]

■విజయవాడ బెంజ్ సర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్‌రోడ్ దగ్గర ప్లాట్లు. చ॥గ॥ రూ. 4900/-, 8200/- మీ సొంతం. ✆ 93906 65999 [B-356]

■ఇబ్రహీంపట్నం రింగ్ నుండి HYD హైవే ఫేస్ కేతనకొండ ఇళ్ళ మధ్యలో Ready to Construction 187 చ॥గ॥ (39x48) తూర్పు ఫేస్ ప్లాట్ అమ్మబడును. సంప్ర: ✆ 94403 47806. [B-609463]

■VJA పరిసర ప్రాంతాల్లో 15 లేఅవుట్, 10 నాన్ లేఅవుట్ కలిగిన ఏకైక సంస్థ శ్రీ నాగసాయి గ్రూప్స్ రియల్‌ఎస్టేట్ గ్రూప్స్, రియల్‌ఎస్టేట్ నందు హనుమాన్ జంక్షన్, గన్నవరం, అమరావతి, మంగళగిరి, కంచికచర్ల మరియు వైజాగ్, బెంగుళూరు ప్రాంతాల్లో ఓపెన్ ప్లాట్స్ కొరకు సంప్ర॥ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ నెలాఖరు వరకు మా సంస్థ నందు ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి 10% ప్రత్యేక డిస్కౌంట్ కలదు. visit in : www.srinagasaigroups.com, సెల్ : 8790766789 [B-581144]

■విజయవాడ, పూర్ణానందంపేట, బాప్టిస్ట్ పాలెం, కత్తి రామయ్య వీధిలో 44 గజాల స్థలం అమ్మకమునకు కలదు. (రీజనబుల్ రేటు) ✆ 98495 78475, 7075832376. [B-599063]

■నందిగామ, రైతుపేట, సాయినగర్‌లో ఇళ్ళకు మధ్యన N/F కార్నర్‌గా గల 5 సెంట్లు (240 చ॥గ॥లు) స్థలము అమ్మకం, సెంటు 4 లక్షల 50 వేలు ✆ 96762 20009 [B-1750]

■గన్నవరం నుండి ఉంగుటూరు మెయిన్‌రోడ్ (60Ft) ఆనుకొని 500 చ॥ నుండి 1000 చ॥గ॥ ప్లాట్లు మరియు అమరావతిలో CRDA ప్లాట్స్ కలవు. లోన్ సౌకర్యంతో. ✆ 99081 66858 [B-1225]

■అమరావతి రాజధానికి 5 కి.మీ. దగ్గరలో 500 గజాలు అమ్మబడును. అమరావతి టు గుంటూరు హైవే ప్రక్కన తుళ్ళూరు, తాటికొండ దగ్గర గృహ నిర్మాణానికి అనువైన ప్లాట్లు. ✆ 94915 86009 [B-599164]

■కృష్ణాజిల్లా అమరావతికి దగ్గర కంచికచర్ల సమీపంలో చ॥గ॥ రూ. 2000 నుండి పూర్తి డెవలప్‌మెంట్‌తో ప్లాట్లు అమ్మకము. స్పాట్ రిజిస్ట్రేషన్. సంప్ర: ✆ 8143113399. [B-884180]

■శ్రావణ మాసం ఆఫర్! 10గ్రా॥ గోల్డ్ + రిజి॥ ఫ్రీ. బందరు రోడ్డు-మంటాడ దగ్గర, బస్ రోడ్డు ఫేస్‌తో ఇంటి నిర్మాణ ప్లాట్లు & ఉరుటూరులో లోకాస్ట్ ఇంటి నిర్మాణ ప్లాట్లు. ✆ 8801803689. [B-599168]

■గొల్లపూడి, 183 చ॥గ॥ 20 లక్షలు, 190 చ॥గ॥ 28 లక్షలు, 209 చ॥గ॥ 31 లక్షలు, 200 చ॥గ॥ 45 లక్షలు. సంప్ర: ✆ 8367001111. [B-599208]

■కేవలం 1,00,000/-కే ప్లాట్ స్వంతం చేసుకోండి మిగిలినది సులభ వాయిదాలలో నెలకు 6,000/-లు (24 నెలలు) మైలవరం (చంద్రాల) నూజివీడు చ॥గ॥ 2,999/- ఈ ఆఫర్ కొద్ది రోజులు మాత్రమే. ✆ 99898 66935 [B-437]

■APరాజధానిలో,SRM, VIT యూనివర్శిటీలకు చేరువలో CRDA అప్రూవల్ 114 ఎకరాల గేటెడ్ కమ్యూనిటి శ్రీ సిటి లే-అవుట్‌లో లోన్ సౌకర్యంతో విల్లాస్ & ఓపెన్ ప్లాట్స్‌పై 09490450177 [G-316]

■శ్రావణమాసం ఆఫర్ : 10 గ్రా॥ గోల్డ్+ రిజి.ఫ్రీ. నున్నకి 5 కి.మీ. దూరంలో హైవేకి (150 మీటర్లు) దగ్గర్లో ప్లాట్స్. గజం 7200 విలువ చేసేది. కేవలం 4,300/-మాత్రమే✆ 9703767152,7416774365 [B-457]

■విజయవాడ దేవినగర్ DRWA No-24, 84 Sqyds N/S Road, అన్నిడెవలప్‌మెంట్స్ తో PLOT అమ్మకమునకు కలదు సంప్ర: 9493244931 [H-595592]

■Amaravathi Outer Ring Road near CRDA Approval Venture Open Plots Ready for Sale @ 12.00 Lakhs. Registration Free. ✆9121526537, 9505116073 [G-971]

■గన్నవరం, సాయిదుర్గ బృందావనం LP 16/2011 130చ॥గ॥, E-2, W-2, N / W-1 మరియు 200 చ॥గ॥ West అమ్మకము. వెండర్ ఎంట్రాన్స్ లోనివి ప్రక్కన కన్‌స్ట్రక్షన్ జరుగుచున్నవి. 9030115905 [G-617257]

TO-LET

■గవర్నర్‌పేట, విజయాటాకీస్ దగ్గర, చెరుకుపల్లి వారి వీధిలో డోర్ నెం. 29-5-39 నందు ఫస్ట్ ఫ్లోర్ 1500Sft, 2nd Floor 1500 Sft అద్దెకు కమర్షియల్ / హాస్టల్‌గా ఇవ్వబడును. సంప్ర:✆ 98480 27233. [B-884203]

■Deepthi Rental నగరంలో ఇళ్ళు, అపార్ట్‌మెంట్, ఆఫీసులు, గోడౌన్స్, బ్యాచిలర్ రూమ్స్ అద్దెకు కావాలన్నా, ఇవ్వాలన్నా సంప్ర. ✆ 99088 27518 [B-1670]

■ INDEPENDENT 1600 sft 2 BHK With A/C GF,Car Parking good for office near Siddartha College, Jornalist colony.Con:9966745945 [C-884991]

TO-LET COMMERCIAL

■80చ॥గ॥(16'x44') ఖాళీస్థలం చెరుకుపల్లివారి స్ట్రీట్, కోటక్ మహీంద్రా బ్యాంకు వెనుక గవర్నరుపేట, విజయవాడ-2 నందు గోడౌన్‌కు అద్దెకు కలదు. ✆ 98489 88309, 95022 40934 [B-1272]

■2,500 చ॥అ॥ల గ్రౌండ్ ఫ్లోర్ కబోర్డ్స్ సౌకర్యంతో ఆఫీసులకు/హాస్పిటల్స్‌కు అద్దెకుకలదు. అడ్రస్: మొగల్‌రాజపురం, జమ్మిచెట్టు సెంటర్ లోని బోయపాటి మాధవరావు వీధి ✆ 98487 97111 [B-176]

■ఎనికేపాడు, B.V. రావు కళ్యాణమండపం ప్రక్కన, NH5 2వ బిల్డింగ్ గ్రౌండ్ ఫ్లోర్‌లో 850 Sft. కమర్షియల్ స్పేస్ ఆఫీసులకు, గోడౌన్‌లకు అద్దెకు ✆ 99661 64112 [B-599074]

మిగతా 13వ పేజీలో

TO-LET COMMERCIAL

■Autonagar : 100 Feet రోడ్డు & పంట కాలువ రోడ్డు Junctionకు దగ్గరగా, ముందు వెనుక రోడ్డు కల్గిన G+2 బిల్డింగ్ నందు 4,500 SFT Lease / Rent ✆ 98494 41646 [B-1722]

ఆర్కిటెక్ / ఇంజినీర్స్

■అన్ని రకముల అపార్ట్‌మెంట్స్, ఇళ్ళు, ఆఫీసులు, షోరూమ్‌లకు మోడ్రన్ ఇంటీరియర్ డిజైనింగ్, ఎలివేషన్ డిజైనింగ్, ప్లాన్లు వర్కులు చేయబడును. రవికుమార్ డిజైన్ ఇంజినీర్. ✆ 7680958922. [B-599155]

ENGINEERS & ARCHITECH

■AP CRDA & VMCలో ఇండివిడ్యువల్, గ్రూప్ హౌస్, అపార్ట్‌మెంట్స్ & అన్ని రకాల ప్లాన్స్ ఆన్‌లైన్‌లో అప్రూవల్ చేయుట కొరకు. రామారావు శ్రీనివాసరావు, APCRDA & VMC లైసెన్స్‌డ్ సివిల్ ఇంజినీర్. ✆ 8125112244. [B-884301]

BUILDING & CONSTRUCTIONS

■మీ ఆలోచనా విధానమునకు అనుగుణంగా బిల్డింగ్ కాంట్రాక్ట్ వర్క్స్ చేయబడును. Sft 1300/- ప్లాన్స్ & ఎస్టిమేషన్స్ వేయబడును. శ్రీ హర్ష ప్లానర్స్, VJA. ✆ 9346 225 863. [B-884175]

■Swathi Water Proofing for Terrors, Outside Walls, Crack Fillings, Bathrooms, Cellor, Tiles Fittings solved any water leakage. ✆ 96767 76695, 91006 36722 [B-395]

■కాంట్రాక్ట్ పద్ధతిలో ఇల్లు & ఇతర అన్ని రకముల భవన నిర్మాణములు అత్యంత క్వాలిటీ మెటీరియల్‌తో అత్యంత ఆధునికము గా GF 1500/-, 1st F : 1300/-, 2nd F : 1400/- లకే చేయబడును. ✆ 89789 74468 [B-448]

DECORS

■అతితక్కువధరలో బిల్డింగ్ ఎలివేషన్, కాంపోజిట్ ప్యానల్ ధర్మాకోల్ POP సీలింగ్, పార్టీషన్, అల్యూమినియం పార్టీషన్స్, మస్కిటో డోర్స్ & విండోస్ PVC బాత్ రూమ్ డోర్స్, కబోర్డ్స్ మొ॥ ✆ 92927 01120 [B-417]

HOUSE (OR) SITE WANTED

■గుడివాడనందు 150 చ॥గ॥ల నుండి 200 చ॥గ॥లలో ఉన్న ఇండివిడ్యూవల్ హౌస్ కొనడానికి కావలెను మరియు పెదపారుపూడిలో 5 లేక 6 సెంట్లలో నిర్మించిన ఇల్లు లేదా స్థలము కావలెను. సంప్రః ✆ 76740 45459 [B-884133]

R/E WATNED

■WANTED 10 to 100 Acres of Lands Contact: Phone 07708215904 / 08667645151. [IA-6651]



■IT రిటర్న్ లేని వారికి, అన్ని ఆదాయ వర్గముల వారికి హోమ్ లోన్స్, కార్‌లోన్స్, ఇంటి స్థలము మార్ట్‌గేజ్, బిజినెస్ లోన్స్ ఇప్పించబడును. షరతులు వర్తిస్తాయి. రమా అసోసియేట్స్. ✆ 93966 37779. [B-884166]

■LED, LCD, ఫ్రిజ్‌లు, ACలు అన్ని కంపెనీలు, సీనియర్ టెక్నీషియన్లతో మీ ఇంటి వద్దనే సర్వీస్ చేయబడును. స్పెషలిస్ట్ : LED, LCDలు, సోనీ ఎలక్ట్రానిక్స్ ✆ 74163 46036 [B-453]

ACCOUNTING SERVICES

■For your company's / Ind GST Returns - 6000/- GSTR - 1, 2, 3 Uploads-600/-, GSTR-3B Uploads - 200/- ✆ 70979 17525 [B-1279]

BUSINESS OFFER



■RBLబ్యాంకువారి UDIO VISA CARD 99/- మనీ ట్రాన్స్‌ఫర్, రీఛార్జ్, బిల్లు పేమెంట్స్ మరియు PAYTM E-KYC చేయుట ద్వారా ఆదాయం సంపాదించుకునే అవకాశం. ✆ : 9397043755 [B-581147]

■కేంద్రప్రభుత్వంచే నడుపబడుచున్న సంస్థ (LIC) నందు నెలకు తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం పొందండి. కేవలం 10 రోజులు మాత్రమే. షరతులు వర్తిస్తాయి. ✆ 70957 91736 [B-561]

■శ్రీ వాసవి కుటీర పరిశ్రమ: తక్కువ పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే మిషన్లు కలవు. ముడిసరుకు ఇస్తాం. తయారైన సరుకు మేమే కొంటాం. హైడ్రాలిక్ మిషన్స్ కలవు. కోతి బొమ్మ సెంటర్, గుడివాడ. ✆ 98491 23008 [B-1682]

■నచ్చిన బ్రాండ్ నిత్యావసర వస్తువులు 5-30% డిస్కౌంట్ రికమెండ్ ద్వారా అధిక ఆదాయం స్టాకిస్టులు కావలెను. ✆ 85000 93298 [B-1747]

■కార్తికేయ ఏజెన్సీస్ ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే హ్యాండ్ మౌల్డింగ్ & హైడ్రాలిక్ మిషన్లు కలవు. ముడిసరుకు ఇస్తాం. తయారైనవి మేమే కొంటాం. రాజమహేంద్రవరం. Cell: 93942 36236. [R-721]

■గణేష్ నాగకుటీర పరిశ్రమ తక్కువ పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారు చేయుమిషన్లు కలవు. ముడిసరుకు మేమేఇస్తాం,తయారు అయినవి మేమే కొంటాం. నల్లచెరువు, 7వలైను, గుంటూరు. ✆95056 88898 [G-597340]

■https://www.sundaykart.com/Franchise start Franchisee in your area with zero fee & minimum investment. Ph: 8885690333, 8885769333 [G-609583]

■తక్కువ పెట్టుబడితో ట్యూబ్ లైట్ చోక్ తయారు చేస్తూ అధిక ఆదాయం పొందండి. రా మెటీరియల్ మేమే ఇస్తాము. తయారీ సరుకు మేమే కొంటాము. 8978517836, 040-40021822. [H-618886]

■Learn & Earn in Commodity, Stocks, Forex Trading with low brokerage charges. Free Online technical analysis training. Ph: 97038 88872. www.mydemat.com [V- 360]

■మైనము అమ్ము, క్రొవ్వత్తుల తయారీకై డై మరియు కలర్‌దారం మావద్ద అతి తక్కువ ధరకు లభించును. సంప్రదించండి ✆ 95145 10574 [V- 596899]

GOLD FINANCE



■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 79933 17340 [B-6190]

■Gold Netic- బంగారం బ్యాంకులో, ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి కొనబడును. మరియు మిపాత బంగారం కొనబడును. సంప్ర॥ ✆ 9642796420, 9642796421 [O-595421]



ASTROLOGY



■వాస్తు, జ్యోతిష్యము, హస్త, యంత్ర, ప్రశ్న, వివాహ, కుజదోష, ప్రేమ, రత్న,కోర్టు,శ్రీచక్ర, సర్పదోష, లగ్నాదులకు జ్యోతిష్య చక్రవర్తి, మల్లికార్జునశర్మ ✆ 0866-2478043, 6630153, 92464 91055 [B-452]

■శ్రీ లక్ష్మీ గణపతి జ్యోతిష్యాలయము. డి.నెం: 5-21-71/2. 2/12, బ్రాడీపేట, గుంటూరు. 93943 09638, 93900 25758 [G-618081]

జ్యోతిష్యాలయం

■శ్రీ సాయి జ్యోతిష్యాలయము. జ్యోతిష్యం అంటే కంప్యూటర్, పుస్తకాలు చూసి చెప్పేది కాదు. పుట్టుకతో వచ్చిన హస్త, నుదుటిరేఖలు (తలరాతలు) బట్టి చెప్పేది. జ్యోతిష్యం స్త్రీ, పురుష. ✆ 94416 59274 [B-447]

VASTHU

■RK వాస్తు విద్వాన్. వాస్తులో మంచి అనుభవం. మీ గృహ, స్థల, వ్యాపార, ఆఫీసులు, ఫ్యాక్టరీ, వాణిజ్య సంస్థల వాస్తులోపం వలన కలిగే కష్టనష్టములు వాటి పరిష్కారం కొరకు ✆ 87905 74488 [B-442]

COMPUTERS



■న్యూ కంప్యూటర్ @ 8,999/- యూజ్డ్ కంప్యూటర్ @ 4,999/- సర్వీస్ & రెంటల్ at ur Door Step. A.S. Computers. ✆ 0866-667007, 9642333786 [B-884459]

యాత్రలు



■2/9 & 24/10 రామేశ్వరం, 17/8 & 28/11 పంచద్వారకలు, 5/9 & 22/9 చారధాం, 17/10 & 31/10 కాశీ, 11/9 నుండి 22/9 వరకు బ్లైట్ కావేరీ పుష్కర యాత్ర. 22/9 శ్రీలంక, నేపాల్, కేరళ ట్రిప్స్. సాయిచరణ్ : 93983 36779 [P-872906]

PEST CONTROL



■చెదల నివారణ సంస్థ Dr. Sarup's Pest Control Pvt Ltd., 50 సం॥లు పూర్తి అనుభవం కల్గిన సంస్థ, ఏలూరు రోడ్డు, విజయవాడ. ✆ 2435120, 99480 93509, 92917 01348 [B-599165]

■మీఇంటి గృహోపకరణాలను చెదలు,బొద్దింకలు మరియు ఎలుకల బారినుండి రక్షించుకొనుటకు MS Pest Control వారిని సంప్ర : IPCA, ISO చే గుర్తింపు పొందిన సంస్థ. 99666 66190. [NA-9686]

MOSQUITO NET

■Image మస్కిటోనెట్స్ డోర్స్ విండోస్, మాడ్యులర్ కిచెన్, చిమ్నీ + Hobs @ పాలిక్లినిక్ రోడ్, బెంజిసర్కిల్ దగ్గర VJA ✆ 98661 56677, 98494 23555 [B-599166]

BANQUET HALL



■Hotel Kosala: వివాహాది మరియు ఇతర శుభకార్యములకు 5 Function / Conference Halls. 20-600 మంది వరకు కలవు. South India Shopping Mall ప్రక్కన, ఏలూరు రోడ్డు, విజయవాడ. ✆ 88855 32844, 88855 32877 [B-599170]

MEDITATION

■మనిషి మోక్షము కొరకు జీవించవలెనని భగవంతుని ఆదేశం. ఎన్ని శక్తియుక్తులు ఉన్నప్పటికీ, మరణమును, మరణాంతరం భగవంతుని తీర్పును తప్పించుకోలేము. మోక్షముకొరకు దివ్యధ్యానము చేయండి.8897366364 [H-618588]

ఆధ్యాత్మికం

■శ్రీ వాగ్దేవి ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం. 5 నెం. బస్ రూట్, అమ్మ కళ్యాణ మండపం ఎదురు రోడ్డు, శ్రీ శివగిరి క్షేత్రం. ఫేస్ బుక్ నందు sivagirivijayawada Like or Follow చేయగలరు. [B-599061]

MARRIAGE SERVICES



వధువులు కావలెను

■కాపు, 30, కెనరా బ్యాంక్ జాబ్, 50వేలు/ IDBI బ్యాంక్‌లో జాబ్ 50వేలు/ బ్రాదర్‌లో జాబ్ 35వేలు రజక SBIలో 25వేలు/సేల్స్ ట్యాక్స్‌లో 25వేలు, GMCలో 31వేలు. Ph: 81256 01892 [G-597379]

వరులు కావలెను

■యాదవ,M.Tech,లెక్చరర్/ముస్లింGovtటీచర్స్, 30వేలు/కాపు B.Tech, SBI బ్యాంక్ 35వేలు/కాపు B.Tech, సాఫ్ట్‌వేర్ 45వేలు/ ముస్లిం డైవర్సీ, ప్రొఫెసర్ జాబ్. Ph: 81256 01892 [G-597380]

REPAIRS



■కేశవ ఎలక్ట్రానిక్స్ Samsung, Sony, LG, LED, LCD అన్ని కంపెనీల TVలను మీ ఇంటి వద్దనే రిపేరు చేయబడును మరియు అమ్మబడును / కొనబడును. ✆ 93932 63555. [B-599070]



■ఓంసాయి బ్లైజ్ కలర్ ల్యాబొరేటరీస్ ముత్యాలంపాడు & ఏలూరు రోడ్డు బ్రాంచీలలో లేడీ రిసెప్షనిస్టు, బాయిస్ (20 సం॥) కావలెను. ఫోటోషాప్ నేర్పించి జాబ్ ఇవ్వబడును. ✆ 98481 23499. [B-884475]

■ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు మంచి వాక్చాతుర్యం గల యువతీ / యువకులు కావలెను. సంప్ర: ✆ 9154967707, 9491551179. [B-884477]

■ కృష్ణాజిల్లా, నూజివీడు పట్టణములో 72 సం॥ల వృద్ధునికి ఇంటి, వంట పని చేయుటకు మహిళ కావలెను. ఉచిత భోజన వసతి కలదు. సంప్ర: ✆ 8096821100. [B-609467]

■38 సం॥ చరిత్ర ఉన్న MNC లో పార్ట్/ఫుల్ టైం పనిచేయుటకు 18 సం॥ నిండిన M/F రిటైర్డ్, స్టూడెంట్స్, హౌస్‌వైఫ్స్, నిరుద్యోగులకు మంచి రాయల్టీ ఆదాయం. సంప్ర: ✆ 7013458773. [B-884176]

■Wanted Billing Executive / Accountant, Duty Doctors, GNM Staff Nurse, Ward Boy for City Cancer Center ✆ 87903 66868. [B-884228]

■స్వగృహ ఫుడ్స్‌లో పనిచేయుటకు సేల్స్‌బాయ్స్ & గర్ల్స్ కావలెను. వయస్సు : 30 సం॥లోపు , Q : 10th ఫ్లాస్ ✆ 99498 45000 [B-1104]

■Tally తెలిసిన అకౌంటెంట్ కావలెను. వాసవి లత స్టీల్ సిండికేట్, సిరీస్ కంపెనీ ప్రక్కన, పాత చెక్‌పోస్ట్ సెంటర్,VJA ✆ 99495 55598 [B-4664]

■M/F having knowledge in Income Tax Accountancy work (Part Time) in Income Tax Auditors Office, VJA ✆ 0866-2431451 (9 am to 12 noon) [B-1267]

■ప్రముఖ బ్యాంకుకు సంబంధించిన కంపెనీ నందు పనిచేయుటకు స్త్రీ/పు అభ్యర్థులు కావలెను. Q : 10th - డిగ్రీ, Age : 25 yrs - 55 yrs. మంచి జీతం. ✆ 90009 70908, 91777 79994 [B-1280]

■విజయవాడలోని ఆఫీస్‌లో పనిచేయు టకు అనుభవం గల సెక్యూరిటీ ఆఫీసర్, సెక్యూరిటీ గార్డ్స్ మరియు టాయ్‌లెట్ క్లీనర్స్ కావలెను. సంప్ర : ✆ 98853 27462 [B-983]

■కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. స్త్రీలు, క్రొత్త వారికి ప్రాధాన్యత. ఉచిత శిక్షణ ఇచ్చి ఉద్యోగం ఇవ్వబడును. Q: ఇంటర్ / డిగ్రీ / డిప్లొమా పాస్/ఫెయిల్. ✆ 9848189218, 73866 08708 [B-599182]

■సంజీవని మెడికల్స్ పటమట నందు పని చేయుటకు అనుభవం గల సేల్స్‌బాయ్స్ కావలెను. అపోలో, మెడ్‌ప్లస్ చేసిన వారికి ప్రాధాన్యత. ✆ 98488 93663, 77298 33078 [B-523]

■ఫార్మాసిస్ట్(1), అకౌంటెంట్, నర్సులు (3), ఆయాలు (3), సెక్యూరిటీ గార్డ్(3) కావలెను. మక్కెనహాస్పిటల్స్ # 29-5-47, నక్కలరోడ్, సూర్యారావుపేట,VJA ✆ 0866-2431010, 91823 95009 [B-1110]

■MNC లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలో సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఫ్రెషర్స్ / ఎక్స్‌పీరియన్స్ Good Salary + Incentive బైక్‌మస్ట్. Age : 25 to 35, ✆ 81797 59323, 79971 01111 [B-482]

■LKG-7th క్లాస్ బోధించుటకు టీచర్లు కావలెను. (With Fluence English) అడ్మినిస్ట్రేషన్ By N. Manikyam ✆ 9295010020, E-నారాయణ E.M. స్కూల్ [B-611150]

■ప్రముఖ Idea టెలికాం సంస్థనందు పని చేయుటకు లేడీ టెలికాలర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M) కావలెను. ఫిక్స్‌డ్ శాలరీ + Inc. ✆ 98484 48039, 96405 86814 [B-472]

■ముస్లిం & క్రిస్టియన్ మైనార్టీలలో గల నిరుద్యోగ యువతీ/యువకులకు క్రింది విభాగాలలో ఉచిత శిక్షణ, ఉద్యోగావకాశాలు కల్పించబడును. శిక్షణ కాలమందు నెలకు 1500 స్టైఫండ్ ఇవ్వబడును. వ: 18-35 సం॥ లోపు. ఎలక్ట్రీషియన్స్ & హోమ్ అప్లయెన్సెస్ రిపేరు: మిక్సీ, గ్రైండర్, వాషింగ్ మిషన్, A/c & ఫ్రిజ్. అ: 5th ఆపైన. కంప్యూటర్ హార్డ్‌వేర్ & నెట్‌వర్కింగ్: అ: 10th Pass. కుట్టుమిషన్ ఆపరేటర్: కోర్సు పూర్తి చేసిన వారికి కుట్టుమిషన్ ఉచితం. కోర్సు వ్యవధి: 2-3 నెలలు, సీట్లు పరిమితం. రిజిస్ట్రేషన్ కొరకు: ధనేకుల కన్సల్టింగ్ సర్వీసెస్ ప్రై॥లి॥, NTR హెల్త్ యూనివర్సిటీ ఎదురుగా, విజయవాడ-8. ✆ 9032447666, 9032147666. [B-884468]

■లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్స్‌గా (స్త్రీ/పు॥లు) కావలెను. ఆకర్షణీయమైన కమీషన్, ఇన్సెంటివ్స్, ప్రమోషన్స్. వ. 25+ Q. ఇంటర్. ✆ 91823 76653 [B-1218]

■సిటీ ఫర్నిచర్ షాపులో పనిచేయుటకు సేల్స్ బాయ్స్ / సేల్స్ గర్ల్స్ కావలెను. హోటల్ ఐలాపురం దగ్గర, గాంధీనగర్, విజయవాడ-3. ✆ 99661 09136. [B-884171]

■ప్రముఖ A/c షోరూమ్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన ఏసి టెక్నీషియన్స్ మరియు హెల్పర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ✆ 9030891162, 9676513516. [B-609400]

■మార్కెటింగ్ రంగంలో ఒక ప్రముఖ సంస్థలో మీరు ఖాళీ సమయాన్ని కెరీర్‌గా మార్చుకోవాలను కుంటున్నారా! అయితే మార్కెటింగ్ ఏజంట్స్ టీమ్‌లీడర్స్ (M/F) టెలికాలర్స్ కావలెను. ✆ 98667 71268 [B-481]

■క్రాంప్టన్ సర్వీస్ సెంటర్ నందు ఫ్యాన్స్, గీజర్స్ మరియు ఎలక్ట్రికల్ అప్లయన్స్ రిపేరు చేయుటకు అనుభవం గల ఎలక్ట్రీషియన్స్ కావలెను. శాలరీ లేదా కాల్ బేసిస్. 2 వీలర్ మస్ట్ ✆ 94400 14414 [B-1253]

■నిరుద్యోగులైన యువతీ, యువకులకు, మహిళలకు మీ ఇంటి వద్దనే తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందే మిషనరీ కలదు. మీరు తయారుచేసిన సరుకు మేమే కొంటాం. అగ్రిమెంట్ కలదు. ✆ 78996 45868, విజయవాడ [B-609288]

■ప్రముఖ మొబైల్ షోరూమ్‌లో పనిచేయుటకు అనుభవం ఉన్న సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ M/F, P/F టైం కావలెను. మంచి జీతం. mobiles.com # 39, AMC Complex, GVPT. ✆ 70329 40982. [B-599068]

■మార్కెటింగ్ మిత్రులకు / నిరుద్యోగులకు / రిటైర్డ్ / చిరుద్యోగులకు F/M ఫుల్ టైం / పార్ట్‌టైం కమిట్‌మెంట్ శాలరీ / మంచి కమీషన్ + బోనాంజా ✆ 93930 17799 [B-1247]

■విజయవాడ టైం హాస్పిటల్ దగ్గర్లో గల ఆఫీస్ నందు 8 గం॥ డ్యూటీ చేయుటకు అనుభవం గల సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 95333 48491. [B-599180]

■కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలలో మార్కెటింగ్ చేయుటకు లేడీ సేల్స్ మేనేజర్స్ కావలెను. Age : 18-35 yrs, (P/F Time) మంచి జీతం, వాహన సదుపాయం కలదు. Espionage Technologies ✆ 0866-6624959, 92462 92679 [B-451]

■ప్రముఖ సంస్థ నందు మార్కెటింగ్ చేయుటకు ఎగ్జిక్యూటివ్స్, టెలికాలర్స్ (M/F) Q: MBA, Degree, Age: 25 to 40Y. మంచి జీతం + ఇన్సెంటివ్స్. నో టార్గెట్స్. ✆ 91103 41480, 8367596843. [B-884219]

■మంచి జీతం వున్న జాబ్ కోసం ఎదురు చూస్తున్నారా! Grow సంస్థ ద్వారా శిక్షణ మరియు ఉద్యోగ అవకాశాలు కల్పించబడును. సంప్ర॥ ✆ 91777 63176, 90007 14836 [B-1748]

■అమరావతి హాస్పిటల్‌లో పనిచేయుటకు ఒక ఫిమేల్ ల్యాబ్ టెక్నీషియన్ కావలెను. యనమలకుదురు లాకులు రోడ్డు, VJA. ✆ 93466 77816, 70132 66727. [B-599169]

■ఇంటి వద్దనే ఉండి చేసుకొనుటకు Part Time / Full Time Wroks కలవు. Age Limit 18-30yrs. Contact: 90526 48657, 7799529013. [B-599175]

■TMPL Solutions Require process Associates with typing speed 40 wpm & Sales Associate for jio postpaid division min 1 yr exp. in Telecom post-paid product sale ✆ 70137 38882 [B-1239]



మిగతా 18వ పేజీలో

లోక్‌సభకు ఎన్నికైన తొలి భారతీయ సినీ నటుడు?



ఎం. వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.

మాదిరి ప్రశ్నలు

1. ఋగ్వేద కాలంలో ఆర్థిక ప్రామాణిక సంపదగా పరిగణించిన జంతువు ఏది?
   1) గుర్రం 2) ఆవు
   3) ఏనుగు 4) మేక
2. ఆర్య సంస్కృతిలో ఉండి, దాని నుంచి వెళ్లిపోయిన వారిని ఏమంటారు?
   1) విప్రవినోదులు
   2) అదండ్యులు 3) మ్లేచ్ఛులు
   4) రత్నిన్‌లు
3. బుగ్గరామలింగేశ్వరాలయం ఎక్కడ ఉంది?
   1) తాడిపత్రి (అనంతపురం)
   2) ఒంటిమిట్ట (కడప)
   3) గూడూరు (నెల్లూరు)
   4) పానగల్లు (నల్లగొండ)
4. 'ఎద్దులతో భూమిని దున్నడాన్ని' దేనిలో వివరించారు?
   1) శతపథ బ్రాహ్మణం
   2) ఐతరేయ బ్రాహ్మణం
   3) ఛాందోగ్య ఉపనిషత్తు
   4) జైమినీయ ఉపనిషత్తు
5. విజయనగర సామ్రాజ్య స్థాపనకు కారకుడైన విద్యారణ్య స్వామి ముఖచిత్రం ఉన్న దేవాలయం ఏది?
   1) ఛాయాసోమేశ్వరాలయం(పానగల్లు)
   2) అలుమేలుమంగ ఆలయం (తిరుచానూరు)
   3) విరూపాక్షాలయం (హంపి)
   4) వీరభద్రాలయం (లేపాక్షి)
6. కింది వాటిలో 'వేదాంతాలు' అని వేటిని అంటారు?
   1) అరణ్యకాలు 2) షట్‌దర్శనాలు
   3) ఉపవేదాలు 4) ఉపనిషత్తులు
7. 'మీనాబజార్'ను ఏర్పాటు చేసిందెవరు?
   1) బాబర్ 2) హుమాయూన్
   3) అక్బర్ 4) జహంగీర్
8. 'హవ్యవాహనుడు' అని ఏ దేవుడిని పిలుస్తారు?
   1) అగ్ని 2) ఇంద్రుడు
   3) వరుణుడు 4) బ్రహ్మ
9. ఉర్దూ ఆది కవి ఎవరు?
   1) ఫిరదౌసి 2) అమీర్ ఖుస్రూ
   3) జియావుద్దీన్ బదౌనీ
   4) ఖాఫీఖాన్
10. గజల్ అనే పదానికి ఆధారమైన 'గజాల్' అంటే టర్కీ భాషలో ఏమని అర్థం?
    1) కోకిల 2) జింక
    3) గుర్రం 4) నెమలి
11. అరబ్బుల రాక ఫలితంగా భారత్‌లోకి ప్రవేశించిన వైద్య విధానం ఏది?
    1) ఆక్యుపంక్చర్
    2) అల్లోపతి 3) హోమియోపతి
    4) యునాని
12. కింది వాటిలో సరైన జత ఏది?
    1) సంగీత రత్నాకరం – శార్ఞదేవుడు
    2) మాన్‌సింగ్ – మనకుతుబల
    3) మానస కవి – రాగతరంగిణి
    4) పైవన్నీ సరైనవే
13. కింది వారిలో సంగీతకారులైన దంపతులు ఎవరు?
    1) జహంగీర్, మెహరున్నీసా
    2) హుమాయూన్, హమీదాబేగం
    3) ఇబ్రహీం కులీకుతుబ్‌షా, భగీరథీదేవి
    4) బాజ్ బహదూర్, రూపమతి
14. 'మాహిష్మతి' రాజధాని ఏ జనపదానిది?
    1) అవంతి 2) అంగ
    3) కాశీ 4) కాంభోజ
15. అమీర్ ఖుస్రూ ప్రారంభించిన నూతన సంగీత ప్రక్రియ ఏది?
    1) ఠుమ్రీ 2) యక్షగానం
    3) కవాలీ 4) జావళీ
16. భారతదేశ సంస్కృతికి రాజధాని ఏది?
    1) మధుర 2) వారణాసి
    3) తిరుపతి 4) ఉజ్జయిని
17. 'హ్యూమన్ కంప్యూటర్' అని ఎవరిని పిలుస్తారు?
    1) కార్నేలియా సోరాబ్జీ
    2) లీలా శాంసన్ 3) శకుంతలాదేవి
    4) సుధారఘునాథన్
18. రొట్టెల పండుగను ఎక్కడ నిర్వహిస్తారు?
    1) నెల్లూరు
    2) అనకాపల్లి 3) తాడేపల్లిగూడెం
    4) దురాజ్‌పల్లి
19. 'ఇండియన్ మాఖియవెల్లి' అని ఎవరిని పిలుస్తారు?
    1) సముద్రగుప్తుడు
    2) కౌటిల్యుడు 3) కాళిదాసు
    4) విశాఖదత్తుడు
20. కింది వాటిలో సరైన జత ఏది?
    1) మల్లిమస్తాన్ బాబు – పర్వతారోహకుడు
    2) దూబగుంట రోశమ్మ – సారా వ్యతిరేక ఉద్యమం
    3) కె. విశ్వనాథ్ – చలనచిత్ర రంగం
    4) పైవన్నీ సరైనవే
21. 'అయోధ్య' ఏ నదీ తీరంలో ఉంది?
    1) నర్మద 2) గోమతి
    3) సరయు 4) తపతి
22. 'కురుక్షేత్రం' ఏ రాష్ట్రంలో ఉంది?
    1) హరియాణా
    2) రాజస్థాన్ 3) బిహార్
    4) గుజరాత్
23. పత్తిని చూసి 'భారతదేశ చెట్లపై ఉన్ని పెరుగుతుంది' అని పేర్కొన్న గ్రీక్ వాసి ఎవరు?
    1) అలెగ్జాండర్
    2) నియార్కస్ 3) ఏరియన్
    4) సెల్యూకస్ నికేటర్
24. పిల్లలమర్రి(మర్రిచెట్టు) పర్యాటక కేంద్రం ఎక్కడ ఉంది?
    1) చౌటుప్పల్ 2) మహబూబ్‌నగర్
    3) కాళేశ్వరం 4) ఆలేరు
25. జైనమత ఐదో తీర్థంకరుడు సుమతినాథ చిహ్నం ఏది?
    1) బైరి పక్షి 2) క్రౌంచ పక్షి
    3) కోతి 4) మేక
26. ఖురాన్‌ను తన సింహాసనంపై ఉంచి రాజ్య పాలన చేసిన వారెవరు?
    1) మొదటి బుక్కరాయలు
    2) శ్రీకృష్ణ దేవరాయలు
    3) రెండో దేవరాయలు
    4) సాళువ నరసింహరాయలు





27. భారత జాతీయ పతాకాల తయారీకి ప్రభుత్వ అనుమతి పొంది, వాటిని ఎక్కడ తయారు చేస్తున్నారు?
    1) జైపూర్ (రాజస్థాన్)
    2) పోచంపల్లి (తెలంగాణ)
    3) పొందూరు (ఆంధ్రప్రదేశ్)
    4) హుబ్లీ (కర్ణాటక)
28. శ్రీ వైష్ణవ మత స్థాపకుడు ఎవరు?
    1) పుండరీకాక్షుడు
    2) యమునాచార్యులు
    3) రామమిశ్రుడు 4) నాథముని
29. కింది వాటిలో సరైన జత ఏది?
    1) మొదటి నరసింహదేవుడు – కోణార్క్ సూర్య దేవాలయం
    2) షేక్ చినమౌలానా – నాదస్వరం
    3) సారంగదేవుడు – సంగీత రత్నాకరం
    4) పైవన్నీ సరైనవే
30. 'హైకూ' అనే ఆధునిక తెలుగు కవిత్వ ప్రక్రియ ఏ భాష నుంచి దిగుమతి అయింది?
    1) ఫ్రెంచ్ 2) రష్యన్
    3) జపనీస్ 4) జర్మన్
31. 'కనకపు నగరం' అని దేన్ని పిలుస్తారు?
    1) కూర్గ్ 2) ముల్తాన్
    3) రామేశ్వరం 4) శ్రీనగర్
32. 'పాటలీపుత్రం' నగర నిర్మాత ఎవరు?
    1) బింబిసారుడు
    2) బిందుసారుడు 3) అజాత శత్రువు
    4) ఉదయనుడు
33. 'మధుర భక్తి' అని ఎవరి భక్తి మార్గానికి పేరు?
    1) వల్లభాచార్యుడు 2) చైతన్యుడు
    3) రామానందుడు 4) నింబార్కుడు
34. 'ఒంటెల సంత' జరిగే ప్రాంతం ఏది?
    1) పుష్కర్ 2) జైపూర్
    3) జోధ్‌పూర్ 4) ఉదయ్‌పూర్
35. కన్నడంలో రామాయణం రాసిందెవరు?
    1) చామరసు
    2) శ్రీధరదేవుడు 3) భట్టలంకదేవుడు
    4) కుమార వ్యాసుడు
36. గజనీ మహమ్మద్‌తో పాటు భారతదేశానికి వచ్చిన వ్యక్తి ఎవరు?
    1) ఫెరిస్తా 2) ఇబన్ బతూతా
    3) అల్‌బెరూనీ 4) అమీర్ ఖుస్రూ
37. కింది వాటిలో సరైన జత ఏది?
    1) తిగావా – విష్ణు దేవాలయం
    2) శ్రావణ బెళగొళ – బాహుబలి విగ్రహం
    3) మహాబలిపురం – పంచ పాండవ రథాలు
    4) పైవన్నీ సరైనవే
38. పండిట్ జస్రాజ్ ఏ రంగానికి చెందినవారు?
    1) వైద్యం 2) సంగీతం
    3) సాంకేతికం 4) నృత్యం
39. 'న్యూమిస్ మాటిక్స్' అంటే..?
    1) సుందరంగా రాయడం
    2) శాసనాల అధ్యయనం
    3) ప్రాచీన లిపి అధ్యయనం
    4) నాణేల అధ్యయనం
40. 'పట్టు నగరం' అని దేన్ని పిలుస్తారు?
    1) సూరత్ (గుజరాత్)
    2) భాగల్పూర్ (బిహార్)
    3) తంజావూరు (తమిళనాడు)
    4) భువనేశ్వర్ (ఒడిశా)
41. 'నలంద' అంటే..?
    1) అమృతాన్నిచ్చేది
    2) జ్ఞానాన్ని ఇచ్చేది 3) ఆదుకునేది
    4) అజ్ఞానాన్ని అణిచివేసేది
42. కాశీని కట్నంగా పొందిన రాజెవరు?
    1) బింబిసారుడు
    2) మహా పద్మనందుడు
    3) చంద్రగుప్త మౌర్యుడు
    4) పురుషోత్తముడు
43. ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ ఏ వాయిద్యంలో నిపుణుడు?
    1) సంతూర్
    2) వయోలిన్ 3) షెహనాయ్
    4) తబలా
44. లోక్‌సభకు ఎన్నికైన తొలి భారతీయ సినీ నటుడు?
    1) కైకాల సత్యనారాయణ
    2) అమితాబ్ బచ్చన్
    3) రేలంగి వెంకట్రామయ్య
    4) కొంగర జగ్గయ్య
45. సరైన జత ఏది?
    1) బైశాఖి – పంజాబ్
    2) ఓనం – కేరళ
    3) దాండియారాస్ – గుజరాత్
    4) పైవన్నీ సరైనవే
46. సీతాకోక చిలుకల పార్కు ఎక్కడ ఉంది?
    1) శ్రీనగర్ 2) బెంగళూరు
    3) కటక్ 4) లక్నో
47. 'సాంఖ్య దర్శనాన్ని' సూత్రబద్ధం చేసిందెవరు?
    1) కపిలుడు 2) బాదరాయణుడు
    3) జైమిని 4) గౌతముడు
48. 'ఎయిర్ ఇండియా' నినాదం ఏది?
    1) సత్యం, శివం, సుందరం
    2) మీ జీవితం ఆనంద భరితం
    3) మీ సౌధం, ఆకాశంలో
    4) మీరే మా ప్రపంచం
49. 'భారతరత్న పతకం' ఏ ఆకు రూపంతో ఉంటుంది?
    1) గులాబీ ఆకు
    2) వేప ఆకు 3) మామిడి ఆకు
    4) రావి ఆకు
50. అశ్వమేధ యాగానికి సిద్ధం చేసిన అశ్వాన్ని ఏమంటారు?
    1) గోమట్ 2) చరమ
    3) దద్రిక 4) అధివన
51. దోనా గంగూలీ ఏ నృత్యంలో ప్రసిద్ధి?
    1) భరతనాట్యం
    2) కూచిపూడి 3) కథక్
    4) ఒడిస్సీ
52. వేదకాలంలో గోదాన వ్రతం ఏ దేవతా ప్రార్థనతో ప్రారంభమయ్యేది?
    1) పూష 2) ఇంద్ర
    3) వరుణ 4) సోముడు
53. జ్ఞానీ జైల్‌సింగ్ స్మారక స్థలం పేరు?
    1) ఏక్తాస్థల్ 2) సమతాస్థల్
    3) శక్తిస్థల్ 4) విజయ్‌ఘాట్
54. భారతదేశంలో క్రైస్తవ మత ప్రచారానికి వచ్చిన తొలి వ్యక్తి ఎవరు?
    1) ఫ్రాన్సిస్ జేవియర్
    2) సెయింట్ థామస్
    3) ఇగ్నీషియస్ లయోలా
    4) మార్టిన్ లూథర్
55. 'మానవ మాత్రులచే నిర్మించినది కాదేమో..' అని ఫాహియాన్ దేన్ని చూసి అన్నాడు?
    1) సారానాథ్ స్తూపం
    2) దశావతార దేవాలయం
    3) పాటలీపుత్రం
    4) నలంద విశ్వవిద్యాలయం
56. పురాణాల ప్రకారం 'అనసూయ' ఎవరి భార్య?
    1) వశిష్ఠుడు 2) భరద్వాజ
    3) వామదేవుడు 4) అత్రి
57. ఎన్టీఈఆర్‌టీ చిహ్నంలో ఉన్న పక్షి ఏది?
    1) నెమలి 2) చిలుక
    3) పావురం 4) హంస
58. అంజాద్ అలీఖాన్ ఏ వాయిద్యంలో నిపుణుడు?
    1) వీణ 2) సరోద్
    3) నాదస్వరం 4) తబలా
59. కింది వాటిలో సరైన జత ఏది?
    1) గోల్‌గుంబజ్ – బీజాపూర్
    2) ఈడెన్ గార్డెన్స్ స్టేడియం – కోల్‌కతా
    3) పొగాకు పరిశోధన కేంద్రం – రాజమండ్రి
    4) పైవన్నీ సరైనవే
60. ఢిల్లీలో ఉన్న 'అందమైన క్రీడా మైదానం' ఏది?
    1) చిదంబర స్టేడియం
    2) చిన్నస్వామి స్టేడియం
    3) వాంఖెడే స్టేడియం
    4) ఫిరోజ్‌షా కోట్ల స్టేడియం

సమాధానాలు

1) 2	2) 3	3) 1	4) 1	5) 3
6) 4	7) 2	8) 1	9) 2	10) 2
11) 4	12) 4	13) 4	14) 1	15) 3
16) 2	17) 3	18) 1	19) 2	20) 4
21) 3	22) 1	23) 4	24) 2	25) 2
26) 3	27) 4	28) 4	29) 4	30) 3
31) 2	32) 3	33) 2	34) 1	35) 4
36) 3	37) 4	38) 2	39) 4	40) 2
41) 2	42) 1	43) 3	44) 4	45) 4
46) 2	47) 1	48) 3	49) 4	50) 3
51) 4	52) 1	53) 1	54) 2	55) 3
56) 4	57) 4	58) 2	59) 4	60) 4

At what time will they meet?



N. Vinaykumar Reddy
Director, IACE,
Hyderabad.





Model Questions

Directions (Q.No. 1-5): What approximate value should come in place of question mark (?) in the following questions?

1. $(\sqrt{8} \times \sqrt{8})^{(½)} + (9)^{(½)} = (?)^3 + \sqrt{8} - 340$
a) 7 b) 19 c) 18
d) 9 e) 22

2. (19.97% of 781) + ? + (30% of 87) = 252
a) 40 b) 50 c) 25
d) 70 e) 80

3. $(17.85)^2 \times 6.05 + (43.02)^2 \times 7.49 = ?$
a) 15810 b) 18728
c) 16728 d) 14728
e) 12728

4. $(15 \times 0.40)^4 \div (1080 \div 30)^4 \times (27 \times 8)^4 = (3 \times 2)^{?+5}$
a) 8 b) 3 c) 12
d) 16 e) None of these

5. (789.689 ÷ 25)% of 2160 = ? + 180.892
a) 548 b) 505 c) 620
d) 590 e) 420

Directions (Q.No. 6 - 10): Study the following table and answer the questions given below it.

Production of kid's garments by six major Companies (in tonnes)

Month/ Companies	A	B	C	D	E	F
Jan	169	140	120	310	180	137
Feb	177	140	122	318	179	162
Mar	188	135	130	320	160	173
April	187	146	130	326	167	180
May	185	145	128	327	150	178

6. In which month the unit E has a contribution of approximately 15% in the total kid's garments production?
a) May b) March
c) April d) January
e) None of these


7. Which of the following units shows continuous increase in production of kid's garments over months?
a) A b) E c) D
d) F e) None of these

8. In the case of Unit B, in which of the following pairs of months the production of kid's garments was equal?
a) January, March
b) March, April
c) April, May
d) January, February
e) None of these

9. In the month of March, how many companies have a share of more than 25% of the total production of kid's garments?
a) One b) Three
c) Two d) Four
e) None

10. What was approximate percentage decrease in garments production of unit E in March as compared to January?
a) 8 % b) 10%
c) 15% d) 18%
e) None of these

Directions (Q.No.11-15): Study the following graph carefully to answer the questions that follow.



11. In which year was the difference between the students enrolled in B.Ed. and B. Tech. third highest?
a) 2005 b) 2006
c) 2008 d) 2009
e) 2010

12. What was the percentage increase in number of students enrolled in B. Tech. in the year 2008 as compared to previous year?
a) 150% b) 250%
c) 450% d) 350%
e) None of these

13. Number of students enrolled in B.Ed. in the years 2005 and 2009 together was approximately, what percentage of the total number of students enrolled in Medical over all the years together?
a) 32% b) 37%
c) 42% d) 46%
e) 29%

14. What was the average number of the students enrolled in B. Tech. over all the years together?
a) 400 b) 1600
c) 1800 d) 900
e) None of these

15. What was the respective ratio between the number of students enrolled in Medical in the year 2010 and the number of students enrolled in B.Ed. in the year 2007?
a) 7 : 8 b) 8 : 5
c) 5 : 8 d) 7 : 9
e) None of these

Directions (Q.No. 16-20): Study the following information carefully and answer the given questions.

There are certain number of students studying in a school. In a survey it is found that 45.6% of total number of students like tea. 12.8% of total number of students like cold drink. 84.4% of total number of students like milk. 7% of students do not like any drink. 3.6% students like tea and cold drink. 10.2% of total students like cold drink and milk. 38.6% of total students like tea and milk. 2.6% students like all three drinks. Number of students who do not like any drinks is 35.

16. What is the number of students who like only milk?
a) 204 b) 180 c) 193
d) 191 e) 229

17. What is the number of students who like both tea and cold drink but don't like milk?
a) 5 b) 8 c) 13
d) 12 e) 18

18. What is the number of students who like exactly two drinks out of the given three options?
a) 221 b) 223 c) 227
d) 229 e) 231

19. What is the number of students who like at least one drink?
a) 455 b) 465
c) 475 d) 485
e) 500

20. What is the number of students who like at least two drinks?
a) 232 b) 234
c) 236 d) 238
e) 240

21. Two stations P & Q are 110 km apart on a straight line. One train starts from P at 8 a.m. and travels towards Q at 40 kmph. Another train starts from Q at 10 a.m. and travels towards P at 50 kmph. At what time will they meet?
a) 8.30 a.m. b) 8.30 p.m.
c) 10.20 a.m. d) 10.20 p.m.
e) None of these

Key & Solutions

1. $8^{½} + 9^{½} = ?^3 + \sqrt{8} - 340$
$3 + 340 = ?^3$
$343 = ?^3$
$? = 7$ ***Ans: a***

2. $\frac{20}{100} \times 781 + ? + \frac{30}{100} \times 87 = 252$
156 + ? + 26 = 252
? = 70 ***Ans: d***

3. $18^2 \times 6 + 43^2 \times 7.5 = ?$
$324 \times 6 + 1849 \times 7.5 = ?$
$? = 15811 \cong 15810$ ***Ans: a***

4. $\frac{6^4}{36^4} \times (3^3 \times 2^3)^4 = 6^{?+5}$
$\frac{6^4}{6^8} \times 6^{12} = 6^{?+5} \Rightarrow 6^8 = 6^{?+5}$
$\therefore ? = 8 - 5 \Rightarrow 3$ ***Ans: b***

5. $\frac{800}{25} \times \frac{1}{100} \times 2160 = ? + 181$
8 × 86 = ? + 181
688 = 181 + ?
$? = 507 \cong 505$ ***Ans: b***

6. In April:
$= \frac{167}{187 + 146 + 130 + 326 + 167 + 180} \times 100$
$= \frac{167}{1136} \times 100 \cong 15\%$ ***Ans: c***

7. For Only 'D' continuous increment available. ***Ans: c***

8. In January & February, kid's garments production is equal. ***Ans: d***

9. Total production in March = 188 + 135 + 130 + 320 + 160 + 173
= 1106
25% ⇒ ¼ × 1106 = 277
Only company 'D' has more than 277 ***Ans: a***

10. $\text{Required } \% = \frac{180 - 160}{180} \times 100\%$
= 11.11% ***Ans: e***

11. In 2005,
Difference = 250 – 200 = 50
In 2006,
Difference = 250 – 150 = 100
In 2007,
Difference = 400 – 100 = 300
In 2008,
Difference = 350 – 200 = 150
In 2009,
Difference = 400 – 300 = 100
In 2010,
Difference = 500 – 250 = 250 ***Ans: c***


12. $\text{Req.}\% = \frac{350 - 100}{100} \times 100 = 250\%$ ***Ans: b***

13. $\text{Req.}\% = \frac{250 + 300}{150 + 300 + 250 + 200 + 450 + 350} \times 100$
$\cong 32\%$ ***Ans: a***

14. Required average
$= \frac{200 + 250 + 100 + 350 + 400 + 500}{6}$
$= \frac{1800}{6} = 300$ ***Ans: e***

15. Medical (2010) : B. Ed (2007) = 350 : 400
7 : 8 ***Ans: a***

16. Number of students who do not like any drink = 7% ⇒ 35
Total students ⇒ 100%
$\Rightarrow 35 \times \frac{100}{7} = 500$



No. of students who only like milk = 191 ***Ans: d***


17. Students who only like tea and cold drink = 5 ***Ans: a***

18. Students, exactly like two drinks = 180 + 38 + 5 = 223 ***Ans: b***

19. Students, who like at least one drink = 30 + 5 + 13 + 8 + 38 + 180 + 191 = 465 ***Ans: b***

20. Students who like at least two drink = 5 + 38 + 13 + 180 = 236 ***Ans: c***

21.



Up to 10 a.m. train from Q did not start, train from 'P' already travels 2 × 40 = 80 km
∴ Remaining distance = 30 km
$\text{time} = \frac{30}{40 + 50} = \frac{30}{90} = \frac{1}{3} \text{ hours}$
= 20 min
∴ They meet at 10:20 a.m. ***Ans: c***

నేడు కృష్ణా, గుంటూరు సైకాలజిస్ట్‌ల సమావేశం

నాదెండ్ల (చిలకలూరిపేట) : గుంటూరు, కృష్ణా జిల్లాల సైకాలజిస్ట్‌ల సమావేశం ఆదివారం ఉదయం 9.30 గంటలకు గుంటూరులో నిర్వహించనున్నట్లు ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ కార్యదర్శి, ఎంఎల్ గ్రూప్ ఆఫ్ కంపెనీ హెచ్ఆర్ మేనేజర్ బాబూరావు చెప్పారు. సాయంత్రం 5 గంటల వరకూ జిల్లా కామన్ ఎగ్జామినేషన్ బోర్డు హాలులో హిప్నాటిజం, న్యూరో లింగిస్టిక్ ప్రోగ్రామింగ్ అనే అంశంపై సమావేశం జరుగుతుందన్నారు. వ్యక్తిత్వ వికాసం, సైకో థెరపీ, గైడెన్స్ అండ్ కౌన్సిలింగ్ అనే అంశాలపై కూడా చర్చ జరుగుతుందన్నారు. కార్యక్రమానికి జాతీయ అధ్యక్షులు డాక్టర్ హిప్నో కమలాకర్ వస్తున్నారని చెప్పారు. సభ్యులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

మత్స్యకారులకు వేట నిషేధ భృతి అందించాలి

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శంకరరావు డిమాండ్



నిజాంపట్నం (రేపల్లె) : మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో అందించే భృతి ఇప్పటి వరకూ ఇవ్వకపోవడం దారుణమని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని కూచినపూడిలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వేట నిషేధ సమయంలో ప్రతి మత్స్యకార కుటుంబానికి రూ.4 వేల భృతిని ప్రభుత్వం అందించాల్సి ఉందని తెలిపారు. అయితే ఇప్పటివరకూ కొందరికి మాత్రమే భృతి ఇచ్చారన్నారు. ఇంకా జిల్లాలో 1,100 కుటుంబాలకు పైగా వేట నిషేధ భృతి అందాల్సి ఉందని చెప్పారు. అలాగే, బోట్లకు ప్రభుత్వం అందించే డీజిల్ సబ్సిడీని సకాలంలో ఇవ్వకపోవడం వల్ల మత్స్యకారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న డీజిల్ సబ్సిడీని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పలువురు బీసీ సంఘ నాయకులు పాల్గొన్నారు.

సేవా భారత్ పురస్కారం అందుకున్న రావూరి



ఫిరంగిపురం (తాడికొండ) : సేవాభారత్–శాంతి భారత్ పురస్కారాన్ని ఫిరంగిపురానికి చెందిన తెలుగు రాష్ట్రాల అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం రీజినల్ డైరెక్టర్ రావూరి బాలరాజు ఢిల్లీలో శుక్రవారం జరిగిన ఓ కార్యక్రమంలో అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన శనివారం ఫోన్‌లో మాట్లాడుతూ స్వాతంత్ర్య దిన వేడుకలను పురస్కరించుకుని ఢిల్లీలోని ఢిల్లీ–కర్ణాటక సంఘ భవన్‌లో మహాదయ కమిషన్ సభ్యులు జస్టిస్ నారాయణ చేతుల మీదగా తాను పురస్కారం అందుకోవడం ఎన్నటికీ మరువలేనని తెలిపారు. పురస్కారం అందుకోవడం మరింత బాధ్యతను పెంచినట్లయిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో తనతోపాటు శిఖరం థియేటర్ వ్యవస్థాపక అధ్యక్షుడు కృష్ణ, లక్ష్మణరేఖ ఫేమ్ దర్శకుడు వి.గోపాలకృష్ణ, సత్యనారాయణ, మధుబాబు పాల్గొన్నారని వివరించారు.

ఆంధ్రా అగ్రికల్చరల్ జర్నల్ ఎడిటర్‌గా డాక్టర్ శ్రీనివాసరావు



బాపట్ల : ది ఆంధ్రా అగ్రికల్చరల్ జర్నల్ ఎడిటర్‌గా, విశ్వవిద్యాలయ సాంఖ్యక శాస్త్ర అధిపతిగా బాపట్ల వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ వి.శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన ఆరేళ్లుగా జర్నల్‌కు కార్యదర్శిగా వ్యవహరిస్తూ ఎడిటర్‌గా నియమితులయ్యారు. ఈ నేపథ్యంలో జర్నల్ నూతన సొసైటీకి వ్యవసాయ కళాశాల డీన్ డాక్టర్ పీఆర్కే ప్రసాద్ శనివారం అభినందనలు తెలిపారు. ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని బాపట్ల వ్యవసాయ కళాశాలలో 1954 నుంచి వ్యవసాయ ప్రచురణల్లో వివిధ వ్యవసాయ, అనుబంధ పరిశోధన పత్రాలను ప్రచురిస్తున్నారు. ది ఆంధ్రా అగ్రికల్చరల్ జర్నల్‌కు 2017–19కి గాను కొత్త కార్యనిర్వాహక వర్గాన్ని ఎన్నుకున్నారు. జర్నల్‌కు కార్యదర్శిగా ఉన్న వి.శ్రీనివాసరావు ఎన్ఏఏఎస్ రేటింగ్ సాధనలో కీలకపాత్ర పోషించారు. ఏఏజే 63వ సంపుటిని పూర్తి చేసుకుని 64వ సంపుటిని ముద్రిస్తోంది. ప్రస్తుత కార్యవర్గంలో ఉపాధ్యక్షుడిగా డాక్టర్ వీఏకే మూర్తి, కార్యదర్శిగా డాక్టర్ ప్రసన్నకుమారి, కోశాధికారిగా డాక్టర్ కె.ఉమాదేవి, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా డాక్టర్ సీహెచ్ చిరంజీవి, డాక్టర్ మార్టిన్ లూథర్, పి.అనిల్‌కుమార్, అడిషనల్ సభ్యులుగా డాక్టర్ బి.విమల, ఎం.రవిబాబు, ముకుందరావు, సుజన్‌రావు, ఏడుకొండలు ఎన్నికయ్యారు.

రెస్ట్ కాదు అరెస్ట్..!

రోడ్డు ప్రమాదాల నివారణకు ఏటా ఆర్టీసీ భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తుంది. బస్సు నడిపే డ్రైవర్లకు ప్రత్యేక శిక్షణలు ఇప్పిస్తుంది. ప్రయాణీకుల భద్రత పేరుతో నిధులు ఖర్చు పెడుతుంటుంది. ఇంత హడావిడి చేసే ఆర్టీసీ అధికారులు విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్ (పీఎన్‌బీఎస్) లో దూర ప్రాంత సర్వీసుల డ్రైవర్లకు విశ్రాంతి తీసుకునే భాగ్యం మాత్రం కల్పించలేకపోతున్నారు. డ్రైవర్ల కోసం ప్రత్యేక గది ఉన్నా బస్టాండ్ అధికారుల నిర్లక్ష్యం వల్ల వారు సేద తీరే అవకాశం లేక నిద్రకు దూరమవుతూ ఆందోళనకు గురవుతున్నారు.



ఆర్టీసీలో డ్రైవర్ల కోసం ఏర్పాటు చేసిన విశ్రాంతి గది

సాక్షి, అమరావతి బ్యూరో :

విజయవాడ బస్టాండ్‌లో అధికారుల నిర్లక్ష్యం కార్మిక వర్గాలకు ఇబ్బందిగా మారింది. రాజధాని ప్రాంతం కావడంతో రాష్ట్రం నలుమూలల నుంచి ఆర్టీసీ సర్వీసులు ప్రయాణీకులతో విజయవాడకు చేరుకుంటున్నాయి. దూర ప్రాంతాల నుంచి బస్సు సర్వీసులను నడిపే డ్రైవర్లకు బస్టాండ్ లోవిశ్రాంతి తీసుకునే అవకాశం లేక కంటి మీద కునుకు దూరమవుతోంది. డ్రైవర్లు విశ్రాంతి తీసుకొనేందుకు బస్టాండ్‌లో ప్రత్యేకంగా 120 బెడ్‌ల తోకూడిన ప్రత్యేక గది ఏర్పాటు చేశారు. అందులోపది ఏసీలు బిగించారు. ఆ గదిలో ప్రస్తుతంఏసీలన్నీ పని చేస్తున్నట్లు కన్పిస్తున్నా చల్లదనం రాక ఉక్కపోతతో ఉడికిపోతోంది. ఉక్కపోతతో డ్రైవర్లు నిద్రపోలేక ఆరుబయటే కూర్చొంటున్నారు. గదిలో ఫ్యాన్లు లేకపోవడం తోపాటు ఏసీల నుంచి కారే నీటితో గదిలో దుర్వాసన వస్తోంది.

- ఆర్టీసీ డ్రైవర్ల విశ్రాంతి గదిలో ఉక్కపోత
- ఏసీలు పని చేస్తున్నా చల్లదనం లేని వైనం
- దూర ప్రాంత డిపోల డ్రైవర్లకు కంటి మీద కునుకు కరువు
- నిద్ర లేమితో ప్రమాదాలు జరుగుతాయేమోనని ఆందోళన

నిద్రకు దూరమై..

దూర ప్రాంతాల నుంచి రాత్రంతా ఏకాగ్రతతో సర్వీసును తీసుకొచ్చిన డ్రైవర్లు పగటి సమయంలో విశ్రాంతి తీసుకొని తిరిగి సాయంత్రం తిరుగు ప్రయాణం అవుతుంటారు. రాష్ట్రంలోని అన్ని డిపోల నుంచి సుమారు వందకు పైగా సర్వీసులు విజయవాడకు చేరుకుంటాయి. రోజుకు కనీసం ఆరు గంటలపాటు డ్రైవర్లకు నిద్ర అవసరం. నిద్రకు దూరమైతే అలసటతో పాటు ఏకాగ్రత కోల్పోయే పరిస్థితి ఉంటుంది. అలా ఏకాగ్రత లేకుంటే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. రెండు రోజుల క్రితం సూర్యాపేటలో నిలిపి ఉన్న ట్యాంకర్‌ను ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ప్రయాణీకులు సురక్షితంగానే ఉన్నా డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. డ్రైవర్ అలసటకు గురై ఏకాగ్రత కోల్పోవడంతోనే ఈ ప్రమాదం జరిగిందని తెలుస్తోంది.

అధికారుల నిర్లక్ష్యం..

విజయవాడ పీఎన్ బస్టాండ్‌లో అధికారుల నిర్లక్ష్యం అడుగడుగునా కన్పిస్తుంది. డ్రైవర్ల విశ్రాంతి గదిలో ఏసీలు సక్రమంగా పనిచేయకపోయినా వారు పట్టించుకోరు. పలుమార్లు డ్రైవర్లు ఫిర్యాదులు చేసినా స్పందన ఉండదు. గదిలో పది రోజుల కొకసారి కూడా బెడ్ షీట్లు మార్చడం లేదు. దీంతో బెడ్‌షీట్లు దుర్వాసన వస్తున్నాయి. వివిధ రుగ్మతలతో బాధపడే డ్రైవర్లు ఉంటారు. వారు వాడిన బెడ్ షీట్‌నే మరొకరు వాడితే ఇబ్బందిగా ఉంటుంది. ఏసీల నుంచి నీరు కారుతుండడంతో గది అపరిశుభ్రంగా మారింది.

ఉక్కపోతతో నిద్ర పట్టడం లేదు..



గదిలో నిద్రపోదామంటే ఉక్కపోత. ఏసీలు పని చేస్తూనే ఉంటాయి కానీ కూలింగ్ రాదు. బెడ్‌పై పడుకుంటే నిద్ర పట్టక ఆరుబయటే తిరుగుతున్నాం. ఏసీలు పని చేయటం లేదని చాలా సార్లు చెప్పినా ఎవరూ పట్టించుకోరు. రాత్రంతా బస్సును నడిపి అలసిపోయి ఉన్నా విశ్రాంతి లేక ఇబ్బంది పడుతున్నాం.

– ఎన్‌వీ కుమార్, డ్రైవర్, కడప జిల్లా

ఆరు బయటే ఉంటున్నాం..



గదిలోకి వస్తే నిద్ర రాదు. బెడ్ షీట్లు పది రోజులకి ఒకసారి కూడా మార్చడం లేదు. అవి దుమ్ము పట్టిపోయాయి. ఏసీలు పని చేస్తున్నట్లు అన్పిస్తుందే కానీ కూలింగ్ రావటం లేదు. ఎన్నోసార్లు అధికారులకు చెప్పినా పట్టించుకోవటం లేదు.

– ఎస్ కె మున్నా, డ్రైవర్, కడప జిల్లా

26న ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడుకు సత్కారం

శంకుస్థాపన ప్రదేశం, సచివాలయ ప్రాంగణం పరిశీలించిన రూరల్ ఎస్పీ

తాడికొండ రూరల్ (తుళ్ళూరు) : ఈనెల 26న రాజధానిలో ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడుకు సత్కారం చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా సభా వేదిక ఏర్పాట్లను శనివారం రూరల్ ఎస్పీ వెంకటప్పల నాయుడు, సీఆర్‌డీఏ కమిషనర్ చెరుకూరి శ్రీధర్, పలువురు అధికారులు పరిశీలించారు. రాజధాని శంకుస్థాపన ప్రదేశంతో పాటు సచివాలయ ప్రాంగణంలో సభావేదిక ఏర్పాటు చేసే యోచనతో స్థలాన్వేషణ చేశారు. వారి వెంట ఏఎస్పీ విక్రాంత్ పాటిల్, పలువురు అధికారులు ఉన్నారు.

29న విజయవాడకు అమిత్ షా రాక

తెనాలి టౌన్ : బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా ఈ నెల 29, 30 తేదీల్లో విజయవాడలో పర్యటిస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యడ్లపాటి రఘునాథబాబు తెలిపారు. స్థానిక కొత్తపేటలో ఉన్న బీజేపీ కార్యాలయంలో శనివారం పార్టీ పట్టణ అధ్యక్షుడు కాట్రగడ్డ విజయ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి జాతీయ అధ్యక్షుడు పర్యటిస్తున్నారని చెప్పారు. పార్టీ నాయకులు, బూత్ కమిటీ సభ్యులు, పదాధికారులతో విడివిడిగా సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలపై సమీక్ష చేస్తారన్నారు. పార్టీ నాయకులు, బూత్ కమిటీ సభ్యులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ నేతలు పాల్గొన్నారు.

ఆచార్య ఎన్జీ రంగా వర్సిటీలో కొనసాగుతున్న కౌన్సెలింగ్

గుంటూరు రూరల్ : ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ యూనివర్సిటీ, డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన వర్సిటీ, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యూజీ కోర్సుల కౌన్సెలింగ్ ప్రక్రియ మూడవ రోజు శనివారం కొనసాగింది. నగర శివారుల్లోని లాంఫాం వ్యవసాయ పరిశోధనా స్థానంలో ఉన్న సమావేశ మందిరంలో జరుగుతున్న కౌన్సెలింగ్‌లో బీఎస్సీ ఆనర్స్ వ్యవసాయం, బీఎస్సీ హార్టీకల్చర్, బీటెక్ ఫుడ్ టెక్నాలజీ, బీవీఎస్సీ కోర్సులకు నిర్వహిస్తున్న కౌన్సెలింగ్ ఓపెన్ కాంపిటీషన్‌లో ఆంధ్రా యూనివర్శిటీ పరిధిలో 3,402 నుంచి 5,009 వరకూ, ఎస్వీయూలో 3,403 నుంచి 4,006 వరకూ, అన్ రిజర్వ్‌డ్‌లో 3,505 నుంచి 3,986 ర్యాంకుల వరకూ విద్యార్థుల సర్టిఫికెట్లను పరిశీలించి సీట్లను కేటాయించినట్లు వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ టీవీ సత్యనారాయణ తెలిపారు.

దారి చూపండి



ఇక్కడ వస్తున్న వ్యక్తి జపనీస్ కరెన్సీ సింబల్ 'యెన్' నుండి బయటికి రావాలి. దారి చూపండి.


నాన్నా చెప్పవా?

సముద్ర జలాల్లో లవణాలు ఎంతమొత్తంలో ఉంటాయి?



భూగోళం మీది సముద్ర జలాల్లో సోడియంక్లోరైడ్‌తో సహా వివిధ లవణాలు రమారమి 50 క్వాడ్రిలియన్ టన్నులు (50 మిలియన్ బిలియన్ టన్నులు) ఉన్నట్లుగా అంచనావేశారు. సముద్ర జలాల్లోని ఉప్పునంతటినీ తీసి నేల మీద పరిచినట్లయితే అది 500 అడుగుల ఎత్తు మందం పొరగా పొందుతుంది. దీనిని బట్టి సముద్ర జలాల్లో లవణాలు ఎంతమొత్తంలో ఉన్నాయో ఊహించుకోవచ్చు. సముద్ర జలాల్లోనే గాక మంచి నీటి వనరుల్లో కూడా లవణాలు ఎంతో కొంత మొత్తంలో ఉంటాయి. ఉదాహరణకు ఒకఘనపు అడుగు సముద్ర జలంలో సుమారు ఒక కిలో ఉప్పు ఉంటే, అంతే పరిమాణంలో తీసుకునే ఒక మంచినీటి సరస్సు తాలూకూ నీటిలో కేవలం 5 గ్రాముల ఉప్పు మాత్రమే ఉంటుంది. ఆ విధంగా ఒక మంచినీటి సరస్సులోని నీటికన్నా సముద్ర జలంలో లవణాలు 220 రెట్ల కన్నా ఎక్కువగా ఉంటాయి. అన్నట్లు భూమి ఉపరితలంలో 70 శాతం భాగాన్ని సముద్ర జలాలు ఆక్రమిస్తున్నాయి. భూగోళం మీద ఉన్న మొత్తం నీటిలో 98 శాతం దాకా నీరు సముద్రాలలోనే ఉంది. సౌర మండలంలో ఇంకే ఇతర గ్రహం మీద సముద్రాల వంటి జలరాశులు' లేవని శాస్త్రజ్ఞులు అంటున్నారు. భూమిపై తొలిసారిగా ప్రాణులు ఆవిర్భవించినది కూడా సముద్రాలలోనే కావడం విశేషం.

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి



వింత



పెంగ్విన్లు నీటిలో ఉన్న ఉప్పును వేరుచేసి తాగుతాయి

రొయ్యలు వెనక్కి ఈదుతాయి



కనుక్కోండి

పక్కన పజిల్‌లో కింద ఉన్న బొమ్మల పేర్లు ఇంగ్లీషులో ఎక్కడ ఉన్నాయో కనుక్కోండి.

E	T	I	C	H	D	A	B
A	L	S	A	T	O	R	I
B	E	E	T	I	G	E	R
H	S	A	P	T	L	M	A
D	O	L	I	H	O	C	B
U	F	R	G	U	A	R	B
C	L	O	S	M	S	N	I
K	U	E	N	E	P	I	T



మీకు తెలుసా?

ప్రపంచంలో ఎక్కువ తీరప్రాంతం ఉన్నదేశం కెనడా



అట్లాంటిక్ సముద్రం పసిఫిక్ సముద్రంకన్నా ఉప్పగా ఉంటుంది




గుర్తించండి



పజిల్‌లో నాలుగు భాగాలు మిస్ అయ్యాయి. పక్కన ఇచ్చిన ఆ నాలుగు భాగాలు పజిల్‌లో ఎక్కడెక్కడ ఉండాలో గుర్తించండి

అంకెలు కలపండి.. రంగులు వేయండి



పెర్‌గోల ముగిసింది

అనాలోచిత నిర్ణయాలు, వివాదాస్పద కట్టడాలు, పడితరశాలలో వందమందికి భోజనాల తయారీ, యాగశాల నిర్మాణంపై నానాయాగీ.. ఇలా ఒకటా రెండా ఇటీవల దుర్గమ్మ సన్నిధిలో అన్నీ హాట్ హాట్ టాపిక్‌లే. ఐఏఎస్ అధికారిణి పాలనలో అభివృద్ధిమాట ఎలా ఉన్నా.. నిత్యం ఏదోఒక వివాదం చుట్టుముడుతోంది. ఆలయంలోజరిగే ప్రత్యేక కార్యక్రమాలకు తమకు ఆహ్వానించడం లేదని, అభివృద్ధి పనుల వివరాలు కూడా చెప్పడం ఇప్పటికే పాలకమండలి సభ్యులు అధికారుల తీరుపై గుర్రుగా ఉన్నారు. తాజాగా పురావస్తు శాఖ అధికారుల ఫిర్యాదుతో లక్షలాది రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న పర్గోలాపై దేవస్థానం వెనక్కితగ్గింది.

- పురావస్తు శాఖ ఫిర్యాదుతో గుహల ముందు పెర్గోలా తొలగింపు
- దసరా నాటికి నిర్మాణం పూర్తయ్యేనా?
- కేసులపై కేసులు
- పోలీసు స్టేషన్ చుట్టూ తిరుగుతున్న అధికారులు



అక్కన్న మాదన్న గుహల వద్ద తొలగించిన పెర్గోలా పిల్లర్లు

సాక్షి, విజయవాడ : దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం భక్తుల సౌకర్యార్థం నిర్మిస్తున్న పెర్గోలా విషయమై వెనక్కు తగ్గింది. ఈ నిర్మాణం ప్రారంభం నుంచే వివాదంగా మారింది. పురావస్తు శాఖకు చెందిన అక్కన మాదన్న గుహాలయాలకు చెందిన స్థలంలో దీనిని నిర్మిస్తున్నారంటూ ఆ శాఖకు చెందిన అధికారులు పోలీసులకు సైతం ఫిర్యాదు చేశారు. దీంతో దేవస్థానం అధికారులు గుహలకు ఎదురుగా నిర్మించిన రాతి స్తంభాలను తొలగించారు.

భక్తులు నడిచేందుకు వీలుగా పెర్గోలా

భక్తులు నడిచేందుకు రోడ్డుకు పక్కనే ఫుట్‌పాత్ నిర్మించి దానిపై పెర్గోలా(సబ్‌వే) నిర్మించాలని దేవస్థానం అధికారులు నిర్ణయించారు. వర్షాకాలంలో వేసవిలోనూ పెర్గోలాలో నడిస్తే భక్తులకు ఏవిధమైన ఇబ్బంది ఉండదు. రాతితో నిర్మించి ఆకర్షనీయంగా లతలు, పచ్చని తీగలు ఈ స్తంభాలపై పాకిస్తారు. దీంతో ఆలయానికి నూతన శోభ రావడంతోపాటు పచ్చదనం ఉట్టిపడుతుందని అధికారులు భావించి వీటి నిర్మాణ పనులు చేపట్టారు. అర్జున వీధి ప్రారంభంలో ఉన్న దర్గా నుంచి మల్లికార్జున మహామండపం వరకు సుమారు 120 మీటర్ల పొడువుతో నిర్మిస్తున్నారు. అయితే మధ్యలో పురావస్తుశాఖకు చెందిన అక్కన్న, మాదన్న గుహలు ఉన్నాయి. ప్రస్తుత నిర్మాణం వల్ల ఇవి భక్తులకు కనపడకుండాపోయే అవకాశం ఉండటంతో పాటు పురావస్తుశాఖకు చెందిన కొంత స్థలం పోతోంది. ఇదే విషయాన్ని ఆ శాఖ అధికారులు దేవస్థాన అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అయితే వారి విజ్ఞప్తిని పట్టించుకోని దేవస్థానం ఇంజినీరింగ్ అధికారులు నిర్మాణ పనులు ఆపలేదు. దీంతో రెండురోజుల క్రితం విజయవాడ డివిజన్ జూనియర్ ఆర్కియాలజీ ఆఫీసర్ వెంకటేశ్వరరావు దుర్గగుడి అధికారులు తమ స్థలంలో అక్రమ నిర్మాణ చేపట్టారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ వివాదం చిలికిచిలికి గాలివానగా మారడంతో గుహల వద్ద పర్గోలా నిర్మాణాన్ని నిలిపివేయాలని దేవస్థానం అధికారులు నిర్ణయించారు. ఈనేపథయంలో ఇప్పటికే నిర్మించిన రాతి స్తంభాలను తొలగించారు. ముందస్తు ఆలోచన లేకుండా లక్షలాది రూపాయల వ్యయంతో నిర్మాణం చేపట్టడం తర్వాత అది వివాదాస్పదంగా మారడంతో దానిని తొలగించడం వల్ల అమ్మ సొమ్ము దుర్వినియోగమవుతుందని భక్తులు ఆందోళన చెందుతున్నారు.

దసరా నాటికి పూర్తయ్యేనా!?

పెర్గోలాను దసరా ఉత్సవాల నాటికి పూర్తి చేయాలని దేవస్థానం అధికారులు భావిస్తున్నారు. అయితే ఇప్పుడు నిర్మించిన దానిలో కొంత భాగాన్ని తొలగించారు. ఇంకా 75 మీటర్లు పైన నిర్మించాల్సి ఉండడంతో పనులు అప్పటికి పూర్తవుతాయా లేదోనని భక్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

పోలీసుల చుట్టూ అధికారుల ప్రదక్షిణలు

ఇటీవల దేవస్థానం అధికారులు పలుమార్లు పోలీస్‌స్టేషన్ల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తోంది. నిత్యం ఏదో ఒక వివాదం జరగడంతో ఆ ఘటనలకు సంబంధించి విచారణల కోసం అధికారులు స్టేషన్ మెట్లు ఎక్కాల్సి వస్తోంది. దేవస్థానంలో పర్మినెంట్ ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ నిరుద్యోగులను మోసగించిన కేసులో ఇప్పటికే దేవస్థానానికి చెందిన ముగ్గురు సిబ్బంది, ఒక ఉద్యోగి కుమారుడు అరెస్టు అయ్యారు. ఇంకా నలుగురిపై విచారణ జరుగుతోంది. ఇప్పుడు పురావస్తు శాఖాధికారులు దేవస్థానంపై ఫిర్యాదు చేశారు. దీనివల్ల ఆలయ ప్రతిష్ట దెబ్బతింటుందన్న విమర్శలు భక్తుల నుంచి వస్తున్నాయి.

పరిశ్రమల స్థాపనకు దరఖాస్తుల ఆహ్వానం

ఆటోనగర్ (రామవరప్పాడు) : ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్, ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు వారి ద్వారా 2017–18 సంవత్సరానికిగానూ పీఎంఈజీపీ ద్వారా వస్తువుల తయారీ పరిశ్రమలు, సర్వీసింగ్ పరిశ్రమలు స్థాపించే ఔత్సాహికుల నుంచి ఈనెలాఖరు లోపు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఎ. సుధాకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం ద్వారా వస్తువుల తయారు పరిశ్రమలకు రూ.25 లక్షల వరకు, సర్వీసింగ్ పరిశ్రమలకు రూ.10 లక్షల వరకూ రుణం పొందే అవకాశముందని తెలిపారు. అర్హులు, అర్హతగల వారు తమ లోన్ అప్లికేషన్స్‌ను ఆన్‌లైన్ www.kviconline.gov.in ద్వారా విద్య, అర్హత, ఫొటో, ఆధార్, కుల ధ్రువీకరణ పత్రం, ప్రాజెక్టు రిపోర్టుతో పాటు గ్రామ పరిధిలో ఉన్నవారు జనాభా ధ్రువీకరణ, లోను పొందుగోరు బ్యాంక్ వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరచాలని సూచించారు. పట్టణ, గ్రామ పరిధిలో ఉన్నవారు జిల్లా పరిశ్రమల కేంద్రం వారికి, గ్రామ పరిధిలో ఉన్నవారు ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్, ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డుకు దరఖాస్తు చేసుకోవచ్చునని వివరించారు. వివరాలకు 9849712900, 9440814620, 8885094095 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

డీఎంహెచ్‌వో కార్యాలయంలో డెప్యూటేషన్ల రద్దు

సాక్షి ఎఫెక్ట్..

మచిలీపట్నం : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో డెప్యూటేషన్లను రద్దు చేస్తూ డీఎంహెచ్‌వో పీవీఎస్ఎన్ శాస్త్రి శనివారం నిర్ణయం తీసుకున్నారు. జూలై 7న 'సాక్షి' దినపత్రికలో 'డెప్యుటేషన్ల కిరికిరి' శీర్షికతో డీఎంహెచ్‌వో కార్యాలయంలో జరుగుతున్న వ్యవహారంపై ప్రత్యేక కథనాన్ని ప్రచురించింది. ఈ కథనంపై వివరాలు సేకరించిన ప్రభుత్వం డీఎంహెచ్‌వో కార్యాలయంలో అక్రమ డెప్యూటేషన్లు అన్నింటిని రద్దు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు కలెక్టర్ బి.లక్ష్మీకాంతం, డీఎంహెచ్‌వోతో చర్చించి పది మంది సిబ్బందికి సంబంధించిన డెప్యూటేషన్లను రద్దు చేస్తూ ఆదేశాలు జారీ చేసినట్లు డీఎంహెచ్‌వో శాస్త్రి తెలిపారు. డీఎంహెచ్‌వో కార్యాలయంలో అవసరం ఉన్న చోట మాత్రమే డెప్యూటేషన్లపై ఉద్యోగులను వినియోగించుకోవాలని నిర్ణయం తీసుకున్నట్లు ఆయన చెప్పారు.

పటమట హైస్కూల్‌లో 'ఆనంద ఆదివారం'

విజయవాడ సెంట్రల్ : నగరవాసులకు ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని అందించాలనే ఉద్దేశంతో రూపొందించిన హ్యాపీసండే కార్యక్రమాన్ని ఈసారి పటమట పంటకాల్వ రోడ్డులోని హైస్కూల్లో నిర్వహిస్తున్నట్లు కమిషనర్ జె.నివాస్ తెలిపారు. డీప్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలను జరుగుతాయని తెలిపారు. పరిసర ప్రాంత ప్రజలు, విద్యార్థులు క్రీడాకారులు, నగరవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు.

ఫ్యాన్సీ నంబర్లతో రవాణాశాఖకు ఆదాయం

విజయవాడ : ఫ్యాన్సీ నంబర్లతో రవాణా శాఖకు భారీ ఆదాయం లభించిందని డీటీసీ ఈ.మీరాప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. శనివారం నిర్వహించిన వేలంలో రూ.18,24, 198ల ఆదాయం లభించిందన్నారు. ఏపీ16 డీఆర్ 3456ను వేలం ద్వారా రూ. 3,27,500లకు పున్నమతోటకు చెందిన చాగర్లమూడి నిరుపమ చౌదరి తన ఆడీకార్‌కు దక్కించుకున్నారని తెలిపారు. ఏపీ16డీఆర్ 6666 నంబర్‌ను రూ. 5.10లక్షలకు విజయవాడకు చెందిన వరిశెట్టి ఎడ్యుకేషన్ సొసైటీ వారు తమ సంస్థకు చెందిన ఆడీ కారుకు దక్కించుకున్నారు. ఏపీ 16 డీఆర్ 7777 నంబర్‌ను రూ. 3,10,999లకు విజయవాడకు చెందిన చలసాని భార్గవ్ తన బెంజికారుకు దక్కించుకున్నారు. ఏపీ 16 డీఆర్ 9999 నంబర్‌ను రూ. 1.90లక్షలుకు విజయవాడకు చెందిన వీరపనేని రవికుమార్ తన కారుకు దక్కించుకున్నారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

23 నుంచి రుణ లబ్ధిదారుల ఎంపిక

విజయవాడ సెంట్రల్ : నగరపాలక సంస్థ పరిధిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ల ద్వారా రుణాల మంజూరుకు సంబంధించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ఈనెల 23న ప్రారంభం కానున్నట్లు అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ పీఓ ఎంవీవీ సత్యనారాయణ తెలిపారు. సర్కిళ్ల వారీగా లబ్ధిదారుల ఎంపిక జరుగుతోందన్నారు. ఈనెల 23న వన్‌టౌన్ గాంధీజీ మునిసిపల్ హైస్కూల్లో ,24న ఘంటశాల సంగీత కళాశాలలో, 28న ఐజీఎంఎస్‌స్టేడియంలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 2015–16, 2016–17 సంవత్సరాల్లో రుణాల కోసం దరఖాస్తు చేసుకొని రుణాలు మంజూరు కాని వారు 2017–18 ఆర్థిక సంవత్సరానికి దరఖాస్తు చేసుకున్నవారు ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో ఎంపిక కార్యక్రమానికి హాజరు కావాలని సూచించారు.


గొడుగు నీడన..


ప్లాస్టిక్ బ్యాగు.. ఐడియా బాగు


గొడుగు.. ఒకరి వెంట ఒకరు అడుగు

‘జల్లు’మనె..

అల్పపీడనం ప్రభావానికి విజయవాడ నగరం తడిసిముద్దయింది. నిన్నమొన్నటి వరకు ఎండలతో సతమతమైన నగరవాసులు చల్లటి వాతావరణాన్ని ఎంజాయ్ చేస్తున్నారు. అయితే, శనివారం ఉదయం నుంచి కురిసిన వర్షానికి జనజీవనం స్తంభించింది. ఉదయం ఆఫీసులకు, స్కూళ్లకు వెళ్లేవారు ఇబ్బందులు పడ్డారు. సాయంత్రం వరకూ చిరుజల్లులు కురుస్తూనే ఉన్నాయి. రోడ్లపై బురదనీరు నిలిచిపోవడంతో అవస్థలు పడ్డారు.

- సాక్షి, విజయవాడ


రక్షణగా రెయిన్ కోటు


చిన్నారి.. తడవకూడదు మరి..


ఈదురు గాలి.. నెమ్మదిగా వెళ్లాలి

విజయవాడ డివిజన్ అథ్లెట్లకు స్వర్ణపతకం


స్వర్ణపతకం సాధించిన సౌమ్య, కార్తీక, అఖిలతో కోచ్ రామిరెడ్డి

విజయవాడ స్పోర్ట్స్ : తమిళనాడులోని తిరుచ్చిలో ఈనెల 17 నుంచి 19వ తేదీ వరకూ జరిగిన ఆల్ ఇండియా రైల్వే అథ్లెటిక్ చాంపియన్‌షిప్స్ 4‘‘100 మీటర్ల రిలే పరుగులో విజయవాడ డివిజన్ అథ్లెట్లు అఖిల, సౌమ్య, కార్తీక ప్రాతినిధ్యం వహించిన దక్షిణ మధ్య రైల్వే జట్టు స్వర్ణపతకం సాధించింది. అదేవిధంగా హెప్టాథ్లాన్, 100 మీటర్ల హర్డిల్స్‌లో సౌమ్య కాంస్య పతకాలు పొందింది. దక్షిణ మధ్య రైల్వే జట్టుకు ఎన్.రామిరెడ్డి కోచ్‌గా వ్యవహరించారు. వీరిని డీఆర్‌ఎం ఆర్.ధనుంజనేయులు, ఏడీఆర్‌ఎం కె.వేణుగోపాలరావు, స్పోర్ట్స్ ఆఫీసర్ ఎస్‌ఆర్ గాంధీ, స్పోర్ట్స్ వెల్ఫేర్ ఇన్‌స్పెక్టర్ ఎన్.అర్జునరావు అభినందించారు.

మెలోడీకి ప్రేక్షకులు ఫిదా



‘సాక్షి’తో సినీ గీత రచయిత వనమాలి

‘అరరే...అరరే... మనసే జారే...’ అంటూ యువత మది దోచి... ‘కరిగే లోగా ఈ క్షణం... గడిపేయాలి జీవితం..’ అంటూ ప్రేక్షకులకు చేరువయ్యారు. ‘నేను నువ్వంటూ.. వేరై ఉన్నా..’ అంటూ అందరి తెలుగు సినీ మెలోడి పాటల పూదోటలో తనకంటూ ఓ స్థానం సంపాదించుకున్నారు ప్రముఖ సినీగీత రచయిత వనమాలి. తెలుగులో పీహెచ్‌డీ చేసిన ఆయన అతి తక్కువ కాలంలోనే మంచి పాటలు రాశారు. ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు పెడన వచ్చిన వనమాలి కొద్దిసేపు ‘సాక్షి’తో ప్రత్యేకంగా మాట్లాడారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే...

- పెడన

అసలు పేరు

నేను పుట్టిపెరిగింది చెన్నైలోనే. తెలుగుపై ఆసక్తితో ఆంధ్రప్రదేశ్ వచ్చాను. నా అసలు పేరు ఎ.గోపాల్ మణి. తర్వాత మణిగోపాల్‌గా మార్చుకున్నాను. అయితే నా కలం పేరు వనమాలి. ఆ పేరుతోనే పాటలు రాశాను. పేరు ప్రఖ్యాతులు గడించాను. తెలుగు సాహిత్యంలో ఎంఏ, పీహెచ్‌డీ పూర్తిచేశాను. ప్రైవేట్ ఉద్యోగం చేస్తూనే 2001లో సినీ పాటలను రాశాను. ‘టైమ్’ సినిమాకు తొలిసారిగా పాటలు రాశాను. నాటి నుంచి నేటి ‘ఫిదా’ వరకూ రాస్తూనే ఉన్నాను.

650 పాటలు రాశా..

నేను ఇప్పటివరకు 650 పాటలు రాశాను. హ్యాపీడేస్, కబాలి, కడలి, ఓయ్, లైఫ్ ఈజ్ బ్యూటీఫుల్, రంగం, ఆర్య–2, ఆరెంజ్, సుబ్రహ్మణ్యం ఫర్ సేల్, మనం, ప్రేమమ్, ఫిదా వంటి హిట్ సినిమాలకు పాటలు రాశాను. ఆరెంజ్‌లో ‘నేను నువ్వంటూ... వేరై ఉన్నా..’ పాట నాకు బాగా ఇష్టం.

మూడు గంటల్లో ఒక పాట

ఒక పాట మూడు గంటల్లో రాశాను. మరో పాటకు మూడు నెలలు కూడా సమయం తీసుకున్నాను. ఆ రెండు పాటలు కూడా సూపర్‌హిట్ అయ్యాయి. శేఖర్ కమ్ముల దర్శకత్వం వహించిన హ్యాపీడేస్‌లోని పాట ‘అరరే.. అరరే.. మనసే జారే...’ పాటను మూడు గంటల్లోనే రాశాను. ఆర్య–2లోని ‘కరిగే లోగా ఈ క్షణం.. గడిపేయాలి జీవితం.. శిలగా మిగిలే నా హృదయం సాక్షిగా’ అనే పాటలను రాసేందుకు మూడు నెలలు పట్టింది.

వేటూరి పాటలంటే ఇష్టం

నాకు వేటూరి పాటలంటే చాలా ఇష్టం. నేను హ్యాప్‌డేస్ సినిమాతో 2007లో ప్రైవేటు ఉద్యోగానికి రాజీనామా చేసి పూర్తిస్థాయి సినీపాటల రచయితగా స్థిరపడ్డాను. ‘ఓయ్’ సినిమా దర్శకుడు ఆనంద్ కొత్తగా తీస్తున్న సినిమాతోపాటు హీరో కల్యాణ్‌రామ్ సినిమాలకు పాటలు రాస్తున్నాను. మెలోడి పాటలంటే వనమాలి గుర్తుండేలా, సినీ ప్రేక్షకులు నా పాటలకు ఫిదా అయ్యేలా ముందుగు సాగడమే నా లక్ష్యం.

దుర్గమ్మను దర్శించుకున్న ప్రవీణ్‌ప్రకాష్



ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమ) : సీనియర్ ఐఏఎస్, ఢిల్లీలోని ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్ ప్రవీణ్‌ప్రకాష్ శనివారం ఇంద్రకీలాద్రిపై ఉన్న దుర్గమ్మను దర్శించుకున్నారు. దర్శనానికి వచ్చిన ఆయనకు దేవస్థాన అధికారులు సాదరంగా స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించుకున్న అనంతరం వేద పండితులు ఆశీర్వచనం అందజేశారు. ఈవో సూర్యకుమారి అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు ఇచ్చారు. దేవస్థానంలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి ఈవో సూర్యకుమారి ప్రవీణ్‌ప్రకాష్‌కు వివరించగా, విజయవాడ మున్సిపల్ కమిషనర్‌గా తాను బాధ్యతలు నిర్వహించిన సమయంలో నగరంతో ఉన్న అనుబంధాన్ని ఆయన గుర్తుచేసుకున్నారు.



కాసులపేరుతో చేస్తున్న బ్లౌజ్ ఇదే..



బ్లౌజ్ డిజైనింగ్


■ అతివల బ్లౌజ్ డిజైనింగ్‌లో సరికొత్తదనం ■ కాసులపేరుతోనూ అలంకరణ

తెనాలి : అతివల అభిరుచికి ఆకాశమే హద్దు అనిపిస్తోంది. డ్రెస్‌ల డిజైనింగ్‌లోనే కాదు.. బ్లౌజ్, చీరలు, క్రాప్ టాప్స్, లంగా ఓణీ సెట్స్‌లో ఆధునికతతో అందం ఉట్టిపడేందుకు మొగ్గు చూపుతున్నారు. మగ్గం వర్క్, కంప్యూటర్ వర్క్, మిషన్ వర్క్‌తో ఆడవాళ్ల మనసుదోచేలా డిజైన్లు తయారుచేయించుకుంటున్నారు. ఇంతకుముందు బ్లౌజుల్లో స్టోన్‌వర్క్ అధికంగా ఉండేది. ప్రస్తుతం జర్దోజి, త్రెడ్ వర్క్, మిర్రర్ వర్క్ చేయిస్తున్నారు. హైనెక్, బోట్‌నెక్‌తో సహా బ్లౌజుల్లో చాలా మోడల్స్‌ను రూపొందిస్తున్నారు. జింకలు, పులులు, ఏనుగులు వంటి జంతువుల బొమ్మలు, చిలుక, సీతాకోకచిలుకలు, దేవతల బొమ్మలు, కొండపల్లి బొమ్మలతోనూ బ్లౌజ్‌లను సింగారించుకుంటున్నారు. ఈ పోకడల్లో భాగంగా తెనాలిలో తొలిసారిగా కాసులపేరుతో బ్లౌజ్‌ను ముస్తాబు చేశారు. ఇందుకు వన్‌గ్రామ్ గోల్డ్‌ను వినియోగించినట్టు స్థానిక శ్రీనాగం మగ్గం వర్క్స్ బొటిక్స్ యజమాని నాగవాణి చెప్పారు.

రోజుకో ట్రెండ్

భార్యాభర్తలు ఒకే తరహా డిజైన్ దుస్తులను తయారుచేయించుకుని వేడుకల్లో పాల్గొనడం తాజా ట్రెండ్. ఒక్కోసారి పిల్లలతో సహా కుటుంబం మొత్తం ఒకే డిజైన్ దుస్తులతో తయారై వెళ్తూ అందరి దృష్టినీ తమవైపు తిప్పుకొంటున్నారు. అంతే కాదండోయ్ స్కూల్ ఫంక్షన్‌లలోనూ తమ పిల్లలకు ప్రత్యేక డిజైన్లతో దుస్తులు రూపొందించి, బడికి పంపుతున్నారు. నచ్చిన డిజైన్‌తో దుస్తుల తయారీ కోసం డబ్బు గురించి ఆలోచించట్లేదు. బొటిక్స్ యజమానులు కూడా ఎప్పటికప్పుడు కొత్త డిజైన్లను ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేస్తూ, ఇతర నగరాలు, విదేశాల నుంచి ఆర్డర్లు రాబడుతున్నారంటే అతిశయోక్తి కాదు.

ఎప్పటికప్పుడు కొత్తగా..



ఒకసారి వేసిన డిజైన్ మళ్లీ వేయడానికి మహిళలు ఇష్టపడటం లేదు. బ్లౌజ్ డిజైన్ దుస్తులు తమ అందాన్ని రెట్టింపు చేసేలా ఉండాలి. ఈ అభిరుచి ఏదైనా ఒక వర్గానికే పరిమితమై లేదు సుమా! కాస్త స్తోమత కలిగిన మహిళలు, తమ అందాన్ని మెరుగుపరుచుకోవడానికే చూస్తున్నారు. వారి ఇష్టాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు కొత్త డిజైన్లను రూపొందిస్తున్నాం.

– నాగవాణి, శ్రీనాగం మగ్గం వర్క్స్, తెనాలి



వినువీధిలో విహారిద్దాం..



ఆ అంటే.. ఆఫర్లు

ఆశలకు రెక్కలొస్తే.. కలలు నిజమైతే.. ఊహా ప్రపంచం ఒళ్లో వచ్చి వాలితే.. అబ్బో ఆ ఆనందమే వేరు. ఇప్పుడు మధ్య తరగతి ప్రజలు ఆ అనుభూతినే ఆశ్వాదిస్తున్నారు. గన్నవరం విమానాశ్రయం నుంచి విమాన సర్వీసులు పెరగడం, అతి తక్కువ ధరకే ఆఫర్ టికెట్లు లభిస్తుండటంతో ఇప్పుడు మధ్య తరగతి ప్రజలకు విమానయానం చేరువైంది. చౌకధరకే దేశమంతా తిరిగొస్తున్నారు.

విమానాశ్రయం (గన్నవరం) : ఒకప్పుడు ధనిక వర్గాలకే పరిమితమైన విమాన ప్రయాణం ప్రస్తుతం సామాన్య, మధ్య తరగతి ప్రజలకు కూడా అందుబాటులోకి వచ్చింది. ఎయిర్‌లైన్స్ సంస్థల మధ్య నెలకొన్న పోటీ కారణంగా విమాన టికెట్ల ధరలు కిందకు దిగి వస్తున్నాయి. దీనికితోడు పెరిగిన ఆదాయ వనరులు, గమ్యస్థానాలకు తొందరగా చేరుకునేందుకు విమాన ప్రయాణం సులువైన మార్గంగా మారింది. ఫలితంగా దేశవ్యాప్తంగా విమాన ప్రయాణికుల సంఖ్య పెరుగుతోంది. కోస్తాంధ్రకు విమానాయన కేంద్రంగా ఉన్న గన్నవరం ఎయిర్‌పోర్టు మాత్రం ప్రయాణికుల పరంగా గణనీయమైన వృద్ధిని నమోదుచేస్తోంది. పెరిగిన ప్రయాణికుల ఆదరణ దృష్ట్యా ఇక్కడికి విమాన సర్వీసులు నడిపేందుకు కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థ ఎయిరిండియాతో పాటు పలు ప్రైవేట్ ఎయిర్‌లైన్స్ సంస్థలు ఆసక్తి చూపిస్తున్నాయి. ప్రయాణికులను ఆకట్టుకునేందుకు విమాన సంస్థలు ఆఫర్లు కూడా ప్రకటిస్తున్నాయి.

నాలుగేళ్లలో నాలుగు రెట్లు

గన్నవరం విమానాశ్రయం నుంచి రాకపోకలు సాగించే ప్రయాణికుల సంఖ్య నాలుగేళ్లలో నాలుగు రెట్లు పెరిగింది. కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి, ప్రకాశం జిల్లాల ప్రజలు ఎక్కువగా విమాన ప్రయాణంవైపు మొగ్గు చూపుతున్నారు. ఫలితంగా గతంలో రోజుకు 200 నుంచి 300 వరకూ ప్రయాణికులు రాకపోకలు సాగించే విమానాశ్రయంలో ప్రస్తుతం రెండువేల నుంచి 2,500 మంది ప్రయాణిస్తున్నారు. వీరిలో రెగ్యులర్‌గా ప్రయాణించేవారు 60 శాతం మంది ఉంటే, మిగిలిన 40 శాతం మంది కొత్త విమాన ప్రయాణికులే. న్యూఢిల్లీ, హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, తిరుపతి, వారణాసి, వైజాగ్‌కు గతంలో రూ.5వేల నుంచి రూ.15వేల పైబడి ఉండే టికెట్ ధరలు ప్రస్తుతం (నెలరోజుల ముందుగా బుక్ చేసుకుంటే) రూ.1,200 నుంచి రూ.5వేలకే అందుబాటులోకి వచ్చాయి. దీనికి తగ్గట్టుగా 2003లో ఒక్క హైదరాబాద్‌తో ప్రారంభమైన విమాన సర్వీసుల సంఖ్య ప్రస్తుతం 36కు చేరింది. దీనికితోడు ఈ ఎయిర్‌పోర్టును అంతర్జాతీయ విమానాశ్రయంగా ప్రకటించడంతో మరో ఆరు నెలల్లో ఇంటర్నేషనల్ విమాన సర్వీసులు కూడా ప్రారంభంకానున్నాయి.


ప్రయాణికుల ఆక్యుపెన్సీ రేషియో పెంచుకునేందుకు, కొత్త ప్రయాణికులను ఆకట్టుకునేందుకు ఇటీవల విమాన సంస్థలు బంపర్ ఆఫర్లు, డిస్కౌంట్లు ప్రకటిస్తున్నాయి. ఇటీవల ఎయిరిండియా ఇచ్చిన మాన్‌సూన్ ఆఫర్ కింద హైదరాబాద్‌కు రూ.1,200 టికెట్ ధర ప్రకటించడంతో ప్రయాణికుల నుంచి విశేష స్పందన లభించింది.

- చౌకధరల విమాన సంస్థ స్పైస్‌జెట్ తరచూ ఆఫర్లు ప్రకటిస్తూ ప్రయాణికులకు మరింత చేరువవుతోంది. హైదరాబాద్, చెన్నై, హైదరాబాద్ రూట్లలో ప్రయాణించే వారికి మెగా మాన్‌సూన్ ఆఫర్ కింద రూ.1,200 నుంచి రూ.1,600కు విమాన ప్రయాణ సదుపాయం కల్పిస్తోంది. అంతేకాకుండా విమాన ప్రయాణికులకు హోటల్స్ బుకింగ్‌పై 50 శాతం వరకు అదనపు డిస్కౌంట్లు కూడా ఇస్తున్నారు. ప్రస్తుతం ఈ ఆఫర్ ముగిసినా దేశీయంగా నడిపే సర్వీసుల టికెట్లపై 35 శాతం వరకూ డిస్కౌంట్ ప్రకటించింది.
- ప్రాంతీయ విమాన సంస్థ ట్రూజెట్ భారీ ఆఫర్లు ప్రకటిస్తూ ప్రయాణికుల సంఖ్యను పెంచుకునే ప్రయత్నాలు చేస్తోంది.
- ఆన్‌లైన్ ట్రావెల్స్ బుకింగ్ సంస్థలు కూడా విమాన టికెట్లపై పది నుంచి 50 శాతం వరకు క్యాష్‌బ్యాక్ ఆఫర్లు ప్రకటిస్తున్నాయి.



కల నెరవేరింది

సాధారణ మధ్య తరగతి కుటుంబాలకు చెందిన మాకు ఎప్పటి నుంచో విమాన ప్రయాణం చేయాలని కోరిక. ఇటీవల ఎయిరిండియా సంస్థ ప్రకటించిన విమాన ప్రయాణ ఆఫర్ కారణంగా మా కల నెరవేరింది. ఒక్కో టికెట్ ధర కేవలం రూ. 1,300లే కావడంతో మా కుటుంబంతో పాటు మరో 10 మంది బంధువులం కలిసి హైదరాబాద్ వెళ్లాం. కేవలం 45 నిమిషాలకే హైదరాబాద్‌ను చేరుకోవడంతో పాటు విమాన ప్రయాణం కొత్త అనుభూతిని కలిగించింది. – ఆకునూరి ధనలక్ష్మి, బంధువర్గం, దావాజీగూడెం



ఖర్చు తక్కువ.. సమయం ఆదా

మధ్యతరగతి వర్గానికి చెందిన నేను విమానంలో ప్రయాణించాలని ఎప్పటి నుంచో అనుకునేవాడిని. మా స్నేహితుల సహకారంతో ప్రయాణానికి రెండు నెలల ముందే అన్ని వెబ్‌సైట్‌లు పరీక్షించి హైదరాబాద్ నుంచి గోవాకు ఒక్కో టికెట్‌ను రూ.2వేలకు కొనుగోలు చేశాను. గోవా వెళ్లడానికి ఏసీ రైలైనా అంతే ఖర్చవుతుంది. దాంతో పాటు అతి తక్కువ సమయంలోనే గోవా చేరుకుని సరదాగా ఎంజాయ్ చేశాం.

– అంగిరేకుల రాంబాబు, విజయవాడ

– మధురానగర్ (విజయవాడ సెంట్రల్)

■ నగరంలో హీరోయిన్ పూజాహెగ్డే సందడి
■ ఏలూరురోడ్డులో అతిపెద్ద తొమ్మిదో లాట్ మొబైల్ షోరూమ్ ప్రారంభం



అభిమానులతో కలిసి సెల్ఫీ దిగుతున్న హీరోయిన్ పూజాహెగ్డే

అభిమానం

పూజయామి

పూల కళ్ల పూజాహెగ్డే శనివారం విజయవాడలో సందడి చేసింది. సూర్యారావుపేట ఏలూరురోడ్డులో ఏర్పాటు చేసిన దేశంలోనే ప్రముఖ స్మార్ట్ మొబైల్స్ రిటైల్ దిగ్గజం లాట్ మొబైల్ 127వ షోరూమ్ ప్రారంభోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసింది. షోరూమ్ ప్రారంభోత్సవం ఈ సందర్భంగా పూజాహెగ్డే మాట్లాడుతూ ఐదో వార్షికోత్సవానికి విజయవాడలో అతిపెద్ద తొమ్మిదో లాట్ షోరూమ్‌ను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. వార్షికోత్సవ ఆఫర్లు వినియోగదారులకు అందుబాటు ధరల్లో ఆకర్షణీయంగా ఉన్నాయని, లక్కీ డ్రాలో రూ.5కోట్ల విలువైన బహుమతులు గెలుచుకోవచ్చన్నారు. సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ దక్షిణ భారతదేశపు మొబైల్ రిటైల్ వ్యాపార సామ్రాజ్యంలోనే తమ లాట్ మొబైల్ సంచలనం సృష్టించిందని, షోరూమ్‌లన్నింటినీ అత్యాధునిక సదుపాయాలతో ఏర్పాటుచేశామన్నారు. నూతనంగా ప్రారంభించిన ఈ షోరూమ్‌ను ఆధునిక సదుపాయాలతో తీర్చిదిద్ది అన్ని బ్రాండెడ్ మొబైల్స్, లైవ్ డెమోలు, లేటెస్ట్ యాక్ససరీస్‌ను వినియోగదారులకు అందుబాటులో ఉంచామని వివరించారు. షోరూమ్ ప్రారంభోత్సవం సందర్భంగా ప్రతి కస్టమర్‌కు మొబైల్ కొనుగోలుపై డిస్కౌంట్‌తో పాటు కచ్చితమైన బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ మేనేజర్లు, పాల్గొన్నారు. – సూర్యారావుపేట (విజయవాడ సెంట్రల్)



గిఫ్ట్ ఆఫర్స్‌ను వివరిస్తున్న పూజ. చిత్రంలో సంస్థ ప్రతినిధులు

photo of the day

వెడలెను కోదండపాణి



రావణ సంహారానంతరం లంక నుంచి అయోధ్యకు పయనమైన సీతారామలక్ష్మణులను సముద్రం దాటించేందుకు హనుమ సిద్ధమవుతున్నట్టుగా ఉంది కదూ ఈ చిత్రం. ముద్దూరు ఇసుక ర్యాంప్ వద్ద కృష్ణానదిలో నీరు తగ్గడంతో ఎప్పుడో శ్రీరామనవమికి నిమజ్జనం చేసిన విగ్రహాలు ఇదిగో ఇలా బయటపడ్డాయి.

ఫొటో : విజయకృష్ణ, విజయవాడ

చివరికి చింతేనా ?

అదును.. పదును.. తప్పితే ప్రయోజనం ఉండదు. సకాలంలో నీరందకపోతే ఆశించిన దిగుబడులు రావని ఖరీఫ్ రైతులు లబోదిబోమంటున్నారు. ఆకాశం వైపు, కాలువల వైపు కళ్లు కాయలు కాచేలా చూస్తున్నారు. నాట్లు సంగతి పక్కన పెడితే నారుమళ్లు కాపాడుకోలేమోనన్న భయం చివరి ప్రాంత రైతులను పట్టిపీడిస్తోంది. వర్షాలు పడుతున్నప్పుడు అధికార పార్టీ నేతలు సాగు నీరు విడుదలపై చిలక పలుకులు పలుకుతున్నారని రైతులు అంటున్నారు. పది రోజులుగా వర్షాలు, కాలువలు రాకపోవడంతో ఖరీఫ్ సమయం మించిపోతోందని ఆందోళన చెందుతున్నారు. తక్షణమే చివరి ప్రాంత రైతులకు నీరు విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు.


తగ్గిన కృష్ణానది నీటిమట్టం


కొద్దిపాటి నీటిని మోటార్ల సాయంతో పంటలకు పెడుతున్న రైతులు

- ప్రకాశం బ్యారేజీ ఆయకట్టు చివరి భూములకు అందని నీళ్లు
- ఎండిపోతున్న నారుమళ్లు
- ఆందోళన వ్యక్తం చేస్తున్న రైతులు

తాడేపల్లి రూరల్:

ఈ ఏడాది కూడా ఖరీఫ్ సీజన్ రైతుల పాలిట శాపంగానే మారనుందా అనే అనుమానం వస్తోంది. జూన్‌లో అడపాదడపా కురిసిన వర్షాలకు నారుమళ్లు పోసుకున్న రైతులు నాట్లు వేయడానికి సిద్ధపడుతున్నారు. ప్రకాశం బ్యారేజ్ ఆయకట్టు కింద 14 వేల ఎకరాలు ఉండగా ఇప్పటికే కృష్ణా, గుంటూరు జిల్లాలో 4 లక్షల హెక్టార్లలో వరి సాగు జరగాలి. కాని ఇప్పటి వరకు 45శాతం మాత్రమే నాట్లు పడినట్లుగా అధికారులు పేర్కొంటున్నారు. అయితే వాస్తవంగా చూస్తే 30 శాతానికి మించి నాట్లు పడే అవకాశం లేదని రైతులు చెబుతున్నారు. నెల రోజుల క్రితం బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో నాలుగైదు రోజులు ఓ మోస్తరు వర్షాలు కురిశాయి. అప్పుడే పట్టిసీమ నీరు కూడా విడుదల చేశారు. అనంతరం వర్షాలు ఆగిపోవడంతో పట్టిసీమ నీరు కూడా నిలిపివేశారు. అయితే ముందస్తుగా నాట్లు వేసుకోండంటూ ఇరిగేషన్ శాఖ మంత్రి దేవినేని ఉమా ప్రకాశం బ్యారేజీ కుడి, ఎడమ కాల్వలకు నీటిని విడుదల చేశారు. అయితే ఈ నీరు పూర్తి స్థాయిలో వదలకపోవడం వల్ల ఎగువ, తీర ప్రాంతాల్లో రైతులకు నీరు అందక ఇబ్బందులు పడుతున్నట్లు ఇరిగేషన్ శాఖ అధికారులే చెబుతున్నారు.

ఇదీ పరిస్థితి..

గుంటూరు జిల్లాలోని బాపట్ల, పొన్నూరు, దుగ్గిరాల మండలం హైలెవల్ ఛానల్ కింద 20 వేల ఎకరాలలో, బాపట్ల డివిజన్ కింద లక్ష ఎకరాల పైన సాగు చేయాల్సి ఉంది. చివరి భూములకు సరిగా నీళ్ల వెళ్లక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. తెనాలి మండలంలో కొల్లూరు, కొమ్మూరు కాలువ కింద 2 లక్షల ఎకరాలు ఉంది. వీరికి సైతం సాగు నీరు అందడం లేదు. రేపల్లె డివిజన్‌లో మాత్రం కొంత మేర సాగు నీరు వస్తున్నట్లు అక్కడి రైతులు చెబుతున్నారు. ఇక ప్రకాశం జిల్లాలోనైతే బకింగ్‌హామ్ కెనాల్ నుంచి నేటికీ సాగు నీరు చేరలేదు. కృష్ణా జిల్లాలో గుడ్లవల్లేరు, పుల్లేరుపైనే ప్రధానంగా సాగు జరుగుతోంది. అయితే ప్రకాశం బ్యారేజ్ కుడి కాలువ నుంచి విడుదలయ్యే సాగు నీరు ప్రధాన కాలువలకు అరకొరగా వదులుతూ ఉన్నారు. రామరాజుపాలెం ఛానల్‌లో రెండడుగులకు మించి నీటి ప్రవాహం లేదు. దీంతో రైతులు కాలువల పక్కన ఉన్న వారు ఆయిల్ ఇంజన్లు పెట్టి నానా తంటాలు పడుతున్నారు. బ్రాంచ్ కాలువల్లోకి చుక్క నీరు రాకపోవడంతో నారుమళ్లు, వెదజల్లిన పొలాలు ఎండిపోతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. నిడుమోలు లాకుల వద్ద ఎగువ రైతులు తమ అవసరాలకు నీటిని నిల్వ చేసుకుని అతి తక్కువ సామర్థ్యంతో రామరాజుపాలెం ఛానల్‌కు నీటిని పంపిస్తున్నారు. ఆకుమర్రు లాకుల వద్ద నుండి గూడూరు, పెడన నుండి పెదపట్నం వరకు కాలువ ఇరువైపులా ఉన్న పంట పొలాలకు సాగునీరు చేరడం లేదు. అలాగే బందరు మండలంలోని పంట పొలాలకు కూడా నీరు అందడం లేదని, తాళ్ళపాలెం, పెదపట్నం, కానూరు, గోకవరం తదితర ప్రాంతాల రైతులు తెలుపుతున్నారు. గూడూరు మండలంలోని గూడూరు, శారదాయిపేట, ఆకులమన్నాడు, కప్పలదొడ్డి, పెడనపాలెంకు నీరు చేరడం లేదు. ఇక పెడన మండలంలో రామరాజు పాలెం పరిధిలోని బల్లిపర్రు, మడక, తోటమూల, నందమూరు ప్రాంతాల రైతులకు సాగునీరు రామరాజుపాలెం ఛానల్‌నుండి వెళ్ళాల్సి ఉందని, ఇక్కడ కూడా బ్రాంచి కాలువలకు నీరు చేరడం లేదని రైతులు గగ్గోలు పెడుతున్నారు.

నారుమళ్లకు పెట్టుబడులు

ఇప్పటికే నారుమళ్లకు ఎకరానికి రూ.3 వేలు నుంచి రూ. 4 వేలు, జల్లిన పొలాలకు ఎకరానికి రూ. 6 వేలు నుంచి రూ. 7 వేల వరకు ఖర్చు చేశామని రైతులు చెబుతున్నారు. నెల లోపు వయసు ఉన్న నారుమడిని తీసినట్లు వేసినప్పుడు అత్యధికంగా పిలకలు తొడిగి ఆశాజనకంగా దిగుబడులు ఉంటాయని వ్యవసాయశాఖ అధికారులు పేర్కొంటున్నారు. అయితే నేడు 40 నుండి 50 రోజుల వయసుకు నారుమళ్ళు చేరుకున్నాయి. అంటే పిలకలు తొడిగే సమయం మించిపోతుందని రైతులు తెలుపుతున్నారు. తక్షణమే తీరప్రాంత నియోజకవర్గాలైన అవనిగడ్డ, బందరు, పెడన పరిధిలోని గ్రామాలకు సాగు నీటిని పూర్తిస్థాయిలో విడుదల చేయాలని రైతులు కోరుతున్నారు.

ఆయేషా కేసు పునర్విచారణ అనుమతి మాకు లేదు

నాలుగో అదనపు చీఫ్ మెట్రో పాలిటన్ మెజిస్ట్రేట్ ఇందిరా ప్రియదర్శిని

విజయవాడ లీగల్ : రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన బీ ఫార్మసీ విద్యార్థిని ఆయేషా మీరా హత్య కేసులో పునర్విచారణకు అనుమతినిచ్చే అధికారం ఈ కోర్టుకు లేదంటూ విజయవాడలోని నాలుగో అదనపు చీఫ్ మెట్రో పాలిటన్ మెజిస్ట్రేట్ యు.ఇందిరా ప్రియదర్శిని శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయేషా హత్య కేసు పునర్విచారణకు అనుమతి కోరుతూ ప్రత్యేక విచారణ దళం (సిట్) కోర్టులో గురువారం పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై వాదనలు పూర్తయిన అనంతరం పునర్విచారణకు అనుమతిచ్చే అధికారం ఈ కోర్టుకు లేదంటూ న్యాయమూర్తి తిరస్కరించారు. సిట్ తరఫున ప్రభుత్వ ముఖ్య న్యాయ సలహాదారు నాగరమ తన వాదనలు వినిపిస్తున్నప్పుడే న్యాయమూర్తి కల్పించుకుని ఈ కోర్టుకు పునర్విచారణకు అనుమతి ఇచ్చే పరిధి ఉందా అని ప్రశ్నించారు. అంతే కాకుండా హైకోర్టు డైరెక్షన్ కూడా లేదు కదా అని ప్రశ్నించారు.

ఏఎస్ఐ కృష్ణచైతన్యకు ఘనస్వాగతం


కృష్ణచైతన్యకు స్వాగతం పలుకుతున్న డీసీపీ, డీఎస్పీ, ఏసీపీలు

గన్నవరం: అంతర్జాతీయ పోలీస్ క్రీడ పోటీల్లో అత్యధిక పతకాలు సాధించిన ఏఎస్ఐ కృష్ణచైతన్యకు శనివారం గన్నవరం విమానాశ్రయంలో ఘనస్వాగతం లభించింది. న్యూఢిల్లీ నుంచి ఎయిరిండియా విమానంలో ఉదయం 8.30 గంటలకు ఆయన ఇక్కడికి చేరుకున్నారు. ఇటీవల అమెరికాలోని లాస్ ఏంజిల్స్‌లో జరిగిన ఈత పోటీల్లో కృష్ణచైతన్య మొత్తం ఎనిమిది పతకాలను సాధించాడు. వీటిలో మూడు స్వర్ణ, నాలుగు రజత, ఒక కాంస్య పతకాలున్నాయి. విజయవాడ కమిషనరేట్‌లో పని చేస్తున్న కృష్ణచైతన్యకు ఎయిర్‌పోర్టులో డీసీపీ బ్రహ్మారెడ్డి, స్పోర్ట్స్ డీఎస్పీ అరుణ, ఎయిర్ పోర్టు ఏసీపీలు రాజీవ్‌కుమార్, రాయపాటి శ్రీనివాస్ తదితరులు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు.

ఏపీ మాదిగ సంఘాల జేఏసీ ఆవిర్భావం

చైర్మన్‌గా కృపాకర్

విజయవాడ(గాంధీనగర్): ఆంధ్రప్రదేశ్ మాదిగ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆవిర్భవించింది. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మాదిగ, మాదిగ ఉపకుల సంఘాల సమావేశం శనివారం జరిగింది. సమావేశంలో జేఏసీ ఏర్పాటు చేశారు. అనంతరం జేఏసీ చైర్మన్‌గా పొనుగోటి కృపాకర్, చీఫ్ కన్వీనర్ తాతపూడి రవీంద్రనాథ్ ఠాగూర్, చీఫ్ ఎడ్వైజర్‌గా డా. తెన్నేటి జయరాజ్ నియమితులయ్యారు. జేఏసీ కన్వీనర్‌గా పేరుపోగు వెంకటేశ్వరరావు (ఏపీ ఎమ్మార్పీఎస్), వనం నాగేశ్వరరావు (బేడబుడ్గ జంగం), మట్టా ప్రభాత్‌కుమార్ (మాదిగ మహాసభ)లతోపాటు మరో 17 మందిని కన్వీనర్లుగా నియమించారు.

నకిలీ పచ్చళ్ల గుట్టురట్టు

పెదకాకాని : గుంటూరు ఆటోనగర్‌ను అడ్డాగా చేసుకుని పెద్ద ఎత్తున నకిలీ పచ్చళ్లు తయారు చేస్తున్న ముఠా గుట్టు రట్టయింది. ముందస్తు సమాచారం మేరకు విజిలెన్స్ ఎస్పీ శోభా మంజరి ఆధ్వర్యంలో గుంటూరు ఆటోనగర్‌లో నకిలీ పచ్చళ్ల తయారీ కేంద్రంపై శుక్రవారం రాత్రి దాడులు చేశారు. పెద్ద ఎత్తున నకిలీ పచ్చళ్లు, రసాయనాలు ఉన్నట్లు గుర్తించారు. అధికారుల పరిశీలనలో పచ్చళ్లు బూజు పట్టి, పాడై పోయి ఉన్నట్లుగా తేలింది. నిర్వాహకుల వద్ద తయారీకి సంబంధించి ఎటువంటి అనుమతులూ లేవు. గతంలోనూ ఇదే


పచ్చళ్లను తనిఖీ చేస్తున్న ఎస్పీ శోభామంజరి

గోడౌన్‌లో కేదర్స్ జ్యూస్ పేరుతో నకిలీ జ్యూస్ తయారు చేయడంతో అర్బన్ ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి ఆదేశాల మేరకు నిర్వాహకులపై చర్యలు తీసుకున్నారు. ఎస్పీ ఇక్కడి నుంచి బదిలీపై వెళ్లడంతో నిర్వాహకులు మళ్లీ పచ్చళ్ల తయారీ కోసం భారీ ఎత్తున రంగం సిద్ధం చేసుకున్నారు.

రూ.1.80 కోట్ల పచ్చళ్లు సీజ్

దాడుల్లో గోడౌన్‌లోని రూ.1.80 కోట్ల విలువైన పచ్చళ్లను సీజ్ చేశారు. నిర్వాహకుడు లక్ష్మయ్యగా గుర్తించినప్పటికీ ఇంత భారీ మొత్తంలో పచ్చళ్ల తయారీ వెనుక పెద్దల హస్తం ఉందేమోనని విజిలెన్స్ అధికారులు దర్యాప్తు చేపట్టారు.

దీనిపై విజిలెన్స్ ఎస్పీ శోభామంజరి మాట్లాడుతూ గోడౌన్‌లో పచ్చళ్లు, రసాయనాలు శాంపిల్స్ సేకరించి టెస్టింగ్ కోసం ల్యాబ్‌కు పంపామని, రిపోర్ట్ ఆధారంగా నిర్వాహకులపై కేసు నమోదు చేస్తామని తెలిపారు.

కుళ్లిన పచ్చళ్ల కంపెనీ పిడుగురాళ్ల వాసిదే..

యజమానిని తప్పించాలని చూస్తున్న టీడీపీ నేత

పిడుగురాళ్ల టౌన్: నోరూరించే ఇంటి రుచుల పేరుతో గుంటూరులో పచ్చళ్ల తయారీ కంపెనీ పెట్టి కుళ్లిన పచ్చళ్లను రీస్టిక్కరింగ్ చేస్తూ విజిలెన్స్ అధికారులకు పట్టుబడిన కేదార్ ప్రొడక్ట్స్ కంపెనీ యజమానిది పిడుగురాళ్లే. శుక్రవారం కుళ్లిన పచ్చళ్లను రీస్టిక్కరింగ్ చేస్తూ విజిలెన్స్ అధికారులకు పట్టుబడిన విషయం పాఠకులకు తెలిసిందే. అయితే ఈ కుళ్లిన పచ్చళ్లను విక్రయిస్తున్నది పిడుగురాళ్లకు చెందిన కె. రాము అని తెలియడంతో పట్టణంలో చర్చాంశనీయమైంది. కేదార్ ప్రొడక్ట్స్ యజమాని కె. రాము గతంలో సున్నం వ్యాపారం చేస్తూ గుంటూరులో ఓ కంపెనీ స్థాపించి పికిల్స్, కూల్‌డ్రింక్స్ తయారు చేసి విక్రయించాడు. ఇప్పుడు కుళ్లిన పచ్చళ్ల కేసు నుంచి ఎలాగైనా బయట పడేయాలని పిడుగురాళ్లకు చెందిన అధికార పార్టీ నాయకుడు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం.